హాస్యం
గత వారం నెలలోని ఎడిటోరియల్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 127, పేజీలు : 12 వెల : 6.50

సచిన్ పైలట్ కొత్తపార్టీకి సిద్ధం?
5లో
ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ స్థావరాలపై ఎన్ఐఏ దాడులు


సురినామ్ అధ్యక్షుడు చంద్రికా పెర్సాద్ నుంచి అవార్డు అందుకుంటున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# రాష్ట్రపతి ముర్ముకు సురినామ్ పురస్కారం

## అత్యున్నత 'గ్రాండ్ ఆర్డర్ ఆఫ్ ది చైన్ ఆఫ్‌ది ఎల్లోస్టార్'ను ప్రదానం చేసిన ఆ దేశ అధ్యక్షుడు చంద్రికా పెర్సాద్

**పరామరిబో,జూన్ 6:** మూడురోజులపర్యటనకుగాను సూరినేమ్ దేశంలో ఉన్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆదేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించారు. ఆదేశ అత్యుతన్న పురస్కారం 'గ్రాండ్ ఆర్డర్ ఆఫ్‌ది చెయిన్ ఆఫ్‌ది ఎల్లో స్టార్' పురస్కారం ప్రకటించారు. రాష్ట్రపతి ముర్ము ఈ అవార్డు తనకు లభించడం తనకు లభించిన గొప్ప గౌరవమని, సురినామ్ ప్రజలకు తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం కేవలం నాకు మాత్రమే కాదని భారత్‌లోని 140 కోట్ల ప్రజలకు లభించిన గౌరవమని ఆమె అన్నారు.భారతీయ సునినామీలకు ఈ అవార్డును అంకితంచేస్తున్నట్లు తెలిపారు. రెండుదేశాలమధ్య ఉన్నతస్థాయి సంబంధాలు నెలకొల్పేందుకు ఈ వర్గం పౌరులు విశేష కృషి ≫2

# డిసెంబర్‌లోగా 'డయాఫ్రం వాల్'


మంగళవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సిఎం జగన్. చిత్రంలో మంత్రులు అంబటి,వేణుగోపాలకృష్ణ తదితరులు

## పోలవరం సత్వరపూర్తికి చర్యలు
## ప్రాజెక్టు తొలిదశ నిధుల విడుదలకు కేంద్రం అంగీకారం
## 48 గేట్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు
## నిర్వాసితుల తరలింపునకు చర్యలు
## ప్రాజెక్టును సందర్శించిన సిఎం జగన్

**పోలవరం, జూన్ 6 ప్రభాతవార్త:** దెబ్బతిన్న డయాఫ్రం వాల్ త్వరతగతిన పూర్తిచేయడం వలన మెయిన్ డ్యాం పనులు చురుగ్గా కొనసాగించడానికి అవకాశం ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పోలవరం భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి ఉదయం 10.30గంటలకు హెలికాప్టర్‌లో చేరుకున్నారు. అక్కడ నుండి స్పిల్ వే, స్పిల్ ఛానల్,ఎగువ, దిగువ కాపర్ డ్యాం, ధయాఫ్రమ్ వాల్‌కు చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు.ప్రాజెక్టు కార్యలయంలో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి తిలకించారు.అనంతరం ప్రాజెక్టు కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రం నుంచి రావాల్సిన నిధుల్ని పూర్తిస్థాయిలో రాబట్టుకోవడంతో పాటు వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఈ సీజన్లో డయాఫ్రమ్ వాల్ పనులు డిసెంబర్ నాటికి పూర్తి చెయ్యడానికి కార్యాచరణతో ముందుకు వెళ్లామని ముఖ్యమంత్రికి చెప్పారు. పోలవరం తొలిదశను పూర్తిచేయడానికి అవసరమైన నిధులను ఇచ్చేందుకు కేంద్రం అంగీకారం తెలిపిందని అధికారులు అయనకు తెలిపారు. 12,911.15 కోట్లు ఇచ్చేందుకు ఆమోదం తెలుపుతూ కేంద్ర ఆర్థిక శాఖమెమోరాండం కేంద్రజలవనురులశాఖ వెల్లడించిందని చెప్పారు. ముఖ్యమంత్రి కేద్ర ప్రభుత్వంతో నిరంతరాయంగా సంప్రదింపులు చర్చలు జరపడంవలన ఇది సాధ్యమైందన్నారు.గైడ్‌వాల్‌లో చిన్న సమస్యను విపత్తుమాదిరిగా చూపిస్తున్నారని,ప్రాజెక్టులో ఇలాంటివి సహజంగా వస్తాయన్నారు.వాటిని గమనించుకుంటూ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకుంటూ ముందుకు సాగుతాం అన్నారు. ప్రాజెక్టులో ఇలాంటి ఒక చిన్న సమస్యను విపత్తుగా చూపించే దౌర్భాగ్యమైన మీడియా మన రాష్ట్రంలో ఉందన్నారు. ఎర్త్‌కమ్ రాక్ ఫిల్ డ్యామ్ నిర్మాణానికి కీలకమైన డయాఫ్రంవాల్ దారుణంగా దెబ్బతింది. దీని వల్ల ప్రాజెక్టు ఆలస్యంకావడమే కాదా, దీని వల్ల 2000 వేల కోట్లు ఖర్చు అవ్వడంలేదా ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు.పోలవరం ప్రాజెక్టులో స్పిల్‌వే కాంక్రీట్ పూర్తి, 48 గేట్లు పూర్తి స్థాయిలో పెట్టారు.రివర్ సూయిజ్ గేట్లు ఎగువ,దిగువ కాపర్ డ్యాం,పవర్ హౌస్‌లో సొరంగాలు తవ్వకం,ఆప్రోచ్ ఛానల్ దాదాపు పూర్తి,ఈసీ ఆర్ఎఫ్ డ్యాంలో దెబ్బతిన్న గ్యాప్ 1 ప్రాంతంలో ఇసుక నింపు కార్యక్రమం పూర్తి,ఆప్రాంతంలో వైబ్రో కాంపాక్షన్, ఈసీ ఆర్ ఎఫ్ గ్యాప్ 2 ప్రాంతంలో ఇసుక రవణా పూర్తిగా జరిగాయని తెలిపారు.నిర్వాసిత కుటుంబాల్లో 1258 కుటుంబాలను ఇప్పటికే తరలించామని అధికారులు సీఎంకు తెలిపారు.ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిర్వాసిత కుటుంబాలకు ఏర్పాటు చేసిన పునరావాస కాలనీల్లో సామాజిక సౌకర్యాల ≫2

# సంక్షేమం అందరి సొంతం

## ఆయా పథకాల అమలుపై కలెక్టర్లు, ఆర్డీఓల పర్యవేక్షణ ఉండాలి: సిఎం జగన్

**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్లు.ఆర్డీవోలు. తహసీల్దార్, గ్రామ సచివాలయ సిబ్బంది కచ్చితంగా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.క్షేత్రస్థాయిలో పథకాలు లబ్ధిదారులకు అందుతున్నది, లేదనే అంశంపై ఎప్పటికప్పుడు తనకు నివేదికలు ఉండాలంటున్నారు.పథకాలు ప్రయోజనం ఎంత వరకు లబ్ధిదారులకు లభిస్తోందనే దానిపై సమాచారం అందివ్వాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు.రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా లభించిన వివరాలను అనుసరించి సంక్షేమ పథకాల అమలు విషయంలో అధికారులతో సీఎం జగన్మోహనరెడ్డి సమీక్షలు నిర్వహిస్తున్నారు.అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు.కేంద్రం నుంచి వచ్చిన డబ్బుకన్నా రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి అధికంగా ఖర్చు చేసామన్నారు.నిధులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపైన కుడా దృష్టి పెడుతున్నామన్నారు. కలెక్టర్లు ఈ పనులపై దృష్టి పెట్టాలన్నారు. రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు.సూచనలు ఇస్తునే ఆర్బీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు.విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు,ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలుచేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు.నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు.గ్రామ సచివాలయాలు రైతుభరోసా కేంద్రాలు, విలేజీ క్లినిక్కులు,బీఎంసీయూలు, డిజిటల్ లైబ్రరీలు పనులు చురుగ్గా సాగాలన్నారు.ఈ నిర్మాణ పనులు ఉపాధి హామీ పరిధిలో జరగాలన్నారు.గత ప్రభుత్వం ఉపాధి పథకం పరిధిలో బిల్లులు బకాయిలు పెట్టిందన్నారు.వాటిని మన ప్రభుత్వం ఇవాల్సివస్తోందన్నారు. అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.విత్తనంగాని, ఎరువుగాని, పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి,గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు,పురుగుమందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు,రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రు(టీచింగ్ హాస్పిటల్స్)లో పిల్లల వైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.పిల్లలకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు.ప్రాథమిక,సామాజిక,ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్న చోట పిల్లలకు చికిత్సను అందించాలన్నారు.థర్డ్‌వేవ్ వచ్చినా రాకున్నా వస్తుందనుకునే మందులను ముందే తెచ్చుకోవాలన్నారు.అప్పటికప్పుడు మందులు కావాలంటే దొరకవన్నారు. ముందుగానే కావాల్సిన నాణ్యమైన మందులను తెచ్చుకోవాలన్నారు. డాక్టర్లను గుర్తించాలన్నారు,అవసరమైతే వారిని రిక్రూట్ చేయించాలన్నారు. జిల్లా కలెక్టర్లు,సంబంధిత జాయింట్ కలెక్టర్లు పూర్తి స్థాయిలో పర్యవేక్షణను కలిగివుండాలన్నారు. ఇవన్ని సక్రమంగా చేసుకుని ముందుకు వెళ్తే,మనం ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోగలమన్నారు.అందుకు సన్నద్ధంగా ఉంటామనే దీమా,ఆత్మవిశ్వాసంతో ఉండాలన్నారు.పిల్లలకు వైద్యం అందించాల్సిన ఆస్పత్రులను ముందుగానే ఎంపానల్ కోసం గుర్తించాలన్నారు.ప్రైవేటు టీచింగ్ ఆస్పత్రులకు కుడా థర్డ్‌వేవ్‌పై సమాచారం ఇచ్చి సన్నద్ధం చేయాలన్నారు.ఆస్పత్రుల వారిగా ఏర్పాటు చేయదలిచిన ఆక్సీజన జనరేషన్ ప్లాంట్లుపై కుడా దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.వీటికి సంబంధించి జరుగుతున్న పనులపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలన్నారు.ప్రతి నెల చివరి శుక్ర,శనివారాలు ≫2


నుజ్జు నుజ్జు అయిన తుఫాన్ వ్యాను

# కర్ణాటకలో ఘోర ప్రమాదం

## ఐదుగురు నంద్యాల వాసుల దుర్మరణం

**వెలుగోడు,జూన్ 6,ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలోని యాదగిరి జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా వాసులు అయిదుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో 13 మందికి తీవ్రగాయాలు కాగా అందులో ఇద్దరి పరిస్థితి విష మంగా ఉంది. నంద్యాల జిల్లా వెలుగోడు, బండిఆత్మకూరు మండలాలకు చెందిన రెండు కుటుంబాల వారు కర్ణాటక రాష్ట్రంలోని కలుబుగిరి దర్గాలో జరిగే ఉరుసుకు సోమవారం సాయంత్రం తుఫాన్‌జీపులో బయలుదేరారు. మంగళవారం తెల్లవారుజామున నిలబడి ఉన్న లారీని ఢీకొనడడంతో జీపులో ఉన్న మునీం (40), న్యాయమతున్(40), రమిజాబీ ≫2

# ఒడిశా ఘటనపై రంగంలోకి సిబిఐ

## రైలు ప్రమాదం వెనుక కుట్ర కోణంపై దర్యాప్తు


ఒడిశాలోని బాలాసోర్ ప్రాంతంలో జరిగిన ప్రమాద ఘటన దృశ్యం(ఫైల్)

**భువనేశ్వర్, జూన్ 6:** యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన ఒడిశా రైలు దుర్ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ మొదలుపెట్టింది. మంగళవారం ఉదయం 10 మంది సిబిఐ అధికారుల బృందం బాలాసోర్‌లోని ప్రమాదస్థలికి చేరుకుంది. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి ఘటనకు గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించింది. రాష్ట్ర పోలీసులు సేకరించిన సాక్ష్యాలు, వాంగ్మూలాలను సిబిఐ పరిశీలించింది. రైలు దుర్ఘటనపై ఒడిశా పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవ్వడం వంటి అభియోగాలతో ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కాగా ఈ ఘటనలో కుట్ర కోణం ఉందన్న ఆరోపణలు వ్యక్తమైన విషయం విదితమే. రైళ్లు సురక్షితంగా నడవడంలో అత్యంత కీలకమైన 'ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ'లో మార్పులు చేయడం వల్లే ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు రైల్వే శాఖ ప్రాథమిక నివేదికలో వెల్లడించింది. అయితే ఇది ఉద్దేశపూర్వకమేనా? ప్రమాదం వెనుక కుట్ర ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తాయి. విధ్వంసక చర్యకు పాల్పడేందుకే కొందరు వ్యక్తులు ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో మార్పు చేసి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఎవరో వ్యవస్థలో జోక్యం చేసుకోనిదే మెయిన్‌లైన్‌కు ఖాయం ≫2

# పవన్ వారాహి యాత్ర 14 నుంచి ప్రారంభం

## వచ్చే ఎన్నికల్లో జగన్‌ను గద్దె దించుతాం: నాదెండ్ల



**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ పార్టీ కనుమరుగు కావడం తథ్యమని జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు.తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వారాహిపై యాత్ర ప్రారంభిస్తున్నారంటేనే వైకాంగ్రెస్ నేతల్లో కలవరం ప్రారంభమైందన్నారు. డబ్బుల కోసం పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించారని ఆరోపించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ వారాహి యాత్రను జూన్14వ తేదిన కత్తిపూడి జంక్షన్ నుంచి ప్రారంభిస్తారని స్పష్టం చేసారు.అన్నవరం సత్యదేవుని సన్నిదిలో పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పత్తిపాడు నుంచి పర్యటన మొదలుపెడతామని చెప్పారు.ఇప్పటికే తాము కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పత్రాలను ఆవిష్కరించామన్నారు.ఒక్కో నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ వారాహి యాత్ర రెండు రోజుల పాటు జరుగుతుందన్నారు.ఈ యాత్రలో పవన్ కల్యాణ్ అన్ని వర్గాల ప్రజలను కలిసేలా ప్రణాళిక రచించినటు వెల్లడించారు.ఒక్కో నియోజకవర్గంలో రెండు రోజుల పాటు పవన్ వారాహి యాత్ర కొనసాగనుందన్నారు. ప్రతి రోజు ఉదయం బస చేసిన ప్రాంతంలో స్థానిక సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారన్నారు.వీటి పరిష్కారానికి అక్కడి నుంచే ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేస్తారన్నారు.ప్రతి నియోజకవర్గంలోను జనవాణి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. గతంలో రెండు వేలు అర్జీలను తాము అధికారులకు పంపామన్నారు.మేధావి వర్గంతో సమావేశాలు ఉంటాయన్నారు.ఈ యాత్రలో భాగంగా పవన్ కల్యాణ్, వైసీపీ పాలనలో జరుగుతున్న అరాచకాలను, ప్రజలకు జరిగిన నష్టాలను తెలియచేస్తారని నాదెండ్ల మనోహర్ తెలిపారు. పోలవరం ప్రాజెక్టు జగనన్న పాపం పథకంగా మారిందని ఆరోపించారు.కేంద్రం రూ.17,140 కోట్లు నిధులను ఎత్తుతగ్గింపు ప్రతిపాదికన మాత్రమే విడుదల చేసిందని తెలిపారు.సీఎం జగన్ ఇప్పుడే హడావిడిగా పోలవరం పర్యటనకు ఎందుకు వెళ్తున్నారో చెప్పాలనే డిమాండ్ చేసారు.14 వేల మంది నిర్వాసితులకు ఏ విధంగా న్యాయం చేస్తారని ప్రశ్నించారు.రిటైనింగ్ వాల్ డ్యామేజీకి కారణం ఏమిటని అన్నారు. అవినీతా,నాణ్యతాలోపమా?అని నాదెం ≫2

# నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వేధింపులు

## బెజవాడలో ఆందోళన చేపట్టిన విద్యార్థినులు
## కేసు నమోదు చేసిన టు టౌన్ పోలీసులు

**విజయవాడ క్రైం,జూన్ 6,ప్రభాతవార్త:** కళాశాల ప్రిన్సిపాల్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడంటూ నర్సింగ్ విద్యార్థినులు తమకున్యాయం చేయాలని డిమాండుతో రోడ్డుపై బైఠాయించారు. నిందితునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. దీంతో టు టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వారి నుండి వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ పారా మెడికల్ అండ్ అలైడ్ హెల్త్ సైన్సెన్ ≫2

# 'నైరుతి' మరింత జాప్యం

## 15 తర్వాతే రుతు పవనాల రాక

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** దేశంలోకి నైరుతి రుతుపవనాల రాక మరింత జాప్యం కానుంది. వాతావరణ మార్పుల కారణంగా జూన్ మొదటి వారం అయినా రుతుపవనాలు ఇంత వరకూ కేరళను తాక లేదు. అండమాన్ సమీపంలోనే సముద్రంపై నిలకడగా నిలిచిపోయాయి. అండమాన్ నికోబార్ దీవులను దాటి ప్రస్తుతం బంగాళాఖాతంలో కొంత మేర ముందుకు వచ్చిన నైరుతి రుతుపవాలు అక్కడే ఆగిపోయాయి. అరేబియా సముద్రంలో లక్షల దీవులను తాకిన అవి ముందుకు జరగడం లేదు. గత సంవత్సరం జూన్ 1వ తేదీన కేరళను తాకి వర్షాలు మొదలైనా ఈ ఏడాది ఆ తేదీకి కనీసం శ్రీలంకను కూడా దాటలేదని చెబుతుననఖనరు. ఎల్‌నినో ప్రభావం కారణంగా నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం అవుతోందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. మరో మూడు రోజుల తర్వాతే కేరళ తీరాన్ని నైరుతి రుతుపవనాలు తాకే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో తెలంగాణలోకి ఈ నెల 15వ తేదీ తర్వాతే నైరుతి పలుకరించనుందని, అప్పటి వరకూ వర్షాలు పడే అవకాశాలు కన్పించడం లేదని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా రుతుపవనాల ఆలస్యంతో దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ సంవత్సరం వానాకాలంలో వర్షపాతం 5 శాతం వరకూ తగ్గే అవవకాశాలు కన్పిస్తున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాల మదగమనానికి ఎల్‌నినో ప్రభావం ఉండొచ్చని అంచనా వేస్తోంది. పసిఫిక్ మహాసముద్రంలోని పెరు, ఈక్వెడార్‌ల సముద్ర జలాలు సాధారనం కన్నా 7 డిగ్రీలు అదనంగా వేడెక్కి వీచే గాలుల్లో ఒత్తిడి అత్యధికమైందని తెలిపింది. దీని ప్రభావం భారత్ సమీపసముద్రజలాలపైనా పడుతోందని ≫2

# రాష్ట్ర ప్రభుత్వానికి మరో రూ.3 వేల కోట్ల అప్పు

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మరో సారి అప్పును తీసుకుని వచ్చింది. తాజాగా రూ.3వేల కోట్లు రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ఈ మొత్తాన్ని వచ్చే 20 యేళ్ళ పాటు వివిధ వడ్డీ శాతాలతో చెల్లించనుంది. ఎఫ్‌బిఆర్‌బీఎం పరిమితిలో కేవలం 65 రోజుల వ్యవధిలోనే రూ.18,500కోట్లునే ఏపీ ప్రభుత్వం అప్పుగా తీసుకోవడం గమనించదగిన అంశంగా గుర్తించాలి.ప్రభుత్వం తాజాగా తీసుకుని వచ్చిన రూ.3వేల కోట్లతో రూ.1000 కోట్లును 14 సంవత్సరాలకు 7.36శాతం వడ్డీతో, మరో రూ.500కోట్లను 19 సంవత్సరాలకు 7.33 శాతం వడ్డీతో చెల్లించనున్నది. మరో వైపు రాష్ట్రంలో నేటికి ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు పూర్తి స్థాయిలో పడని పరిస్థితి.ఈ రూ.3వేల కోట్లు ఖజనాలో జమ అయితే పూర్తి స్థాయిలో వేతనాలు, పెన్షన్లు చెల్లించే అవకాశం ఉందని తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇటీవల రెవెన్యూలోటు బకాయిలను రూ.10వేల కోట్లు కేటాయించింది.ఈ విషయంలో సిఎం జగన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రి అమిత్‌షాలను కలుసుకుని,నిధుల విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# 'ఆదిపురుష్' ప్రిరిలీజ్‌లో గందరగోళం

3లో



మంగళవారం పోలవరం ప్రాజెక్టు వద్ద ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న సిఎం జగన్

# డిసెంబర్‌లోగా 'డయాఫ్రం వాల్'

≫ న్నీ కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం నిర్వాసితులను తరలించాలని తగిన చర్యలు తీసుకోవాలని అదికారులకు ఆదేశాలిచ్చారు. పోలవరం మంచి టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. పోలవరంలో మంచి బ్రిడ్జిని నిర్మించాలన్నారు. పర్యాటకులు ఉండేందుకు మంచి సదుపాయాలతో ఇక్కడ హోటళ్లను ఏర్పాటు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఉప మఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, జలవనురులశాఖ మంత్రి అంబటి రాంబాబు, కార్మూరి నాగేశ్వరరావు, తెల్లం బాలరాజు, ఆళ్లనాని, తలారి వెంకట్రావు, రాకడా ఎలిజా, నాగులపల్లి ధనలక్ష్మి, వాసుదేవరావు, కోటగిరి శ్రీధర్, మర్గాని భరత్, ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషన్ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉన్నారు.

# రాష్ట్రపతి ముర్ముకు సురినామ్ పురస్కారం

≫ చేసారన్నారు. సురినామ్ దేశానికి భారత్ ఓవర్సీస్ సిటిజెన్‌షిప్ ఆఫ్ ఇండియా అర్హత నిబంధనలను సడలించిందని, ఒసిఐ కార్డును నాల్గవతరం నుంచి ఆరో తరం వరకూ కార్డును పొందేవిధంగా పొడిగించిందని రాష్ట్రపతి అన్నారు. సురినామ్ అధ్యక్షుడు చంద్రికా పెర్సాద్ సంతోఖిని కలిసి చర్చలు జరిపారు. రెండువైపులా ప్రతినిధిబృందం చర్చలు కూడా నడిచాయి. భారత్ సురినేమ్ దేశాలమధ్య భావసారూప్యత ఎక్కువ ఉందని, ఈదేశ పర్యటన తాను స్వస్థలంలో ఉన్నట్లుగా ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈసందర్భంగా సురినామ్ ప్రధాని చంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత సంస్కృతి సాంప్రదాయాలేఉన్న సురినామ్‌లో రాష్ట్రపతి పర్యటనను వేడుకగా నిర్వహించుకుంటున్నామన్నారు. రెండుదేశాలమధ్య ఒకే తరహా సంస్కృతి సాంప్రదాయాలుండటమే ఇందుకు కారణమని సంతోఖి చెప్పారు.

# ఒడిశా ఘటనపై రంగంలోకి సిబిఐ

≫ చేసిన రూటును లాప్ లైనుకు మార్చడం సాధ్యంకాదని రైల్వే అధికారి ఒకరు తేల్చి చెప్పారు. అం దుకే సిబిఐ దర్యాప్తునకు సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. సిబిఐ దర్యాప్తు తర్వాతే అసలు వాస్తవాలు బయటకు రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య 278కి పెరిగినట్లు ఒడిశా ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో సగానికి పైగా మృతదేహాలను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించగా, ఇంకా 101 మృతదేహాలు ఎవరివనేది తెలియరాలేదు. ఈ మృతదేహాలను గుర్తించేందుకు వారి బంధువులెవరూ రావట్లేదు. దీంతో మృతదేహాలను భద్రపరచడం అధికారులకు, ఆసుపత్రి వర్గాలకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో మృతదేహాలను గుర్తించేందుకు ఒడిశా ప్రభుత్వంతో కలిసి భారతీయ రైల్వే ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మృతుల ఫొటోలను ప్రత్యేక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఆ వెబ్‌సైట్‌ల ద్వారా తమ వారి ఆచూకీ గుర్తించవచ్చని భారతీయ రైల్వే ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# సంక్షేమం అందరి సొంతం

≫ సిటిజన్ అవుట్‌రీచ్ కార్యక్రమం జరుగుతుందన్నారు, అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన విషయంలో కచ్చితంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు పేదల ఇళ్ళ నిరా ్మణ పురోగతితో సహా ఆయా పథకాలకు సంబంధించి గత నివేదికలతో ఆయన తాజా నివేదికలను బేరీజు వేస్తున్నారు. పనులు వేగవంతంగా జరగాలని ఆదేశిస్తున్నారు, ఇళ్ళకోసం, నివేశన స్థలాల కోసం దాఖలయ్యే ప్రతి అర్జీని పరిష్కరించేందుకు అధికారులు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించే క్రమంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. గ్రామసచివాలయ వ్యవస్థ మరింత మెరుగ్గా పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయి పరిస్థితులపై అవగాహన కలిగిఉండాలన్నారు. ఇళ్ళ నిర్మాణం వేగవంగా జరిపించాలన్నారు. ఇప్పటికి బిలో బేస్‌మెంట్ లెవల్ ఇళ్ళను ఆ పై స్థాయికి తీసుకుని వచ్చే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు వారానికి ఒక పర్యాయం ఇళ్ళ నిర్మాణంపై సమీక్ష చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తే_నే అక్కడ సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయన్నారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అయినప్పటికి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి, మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు. అప్పటితో ఆ స్కీం సంపూర్ణంగా ముగిసినట్లు అవుతుందన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లో ఇంటి పట్టా అందాలన్నారు. నిర్ణీత సమయంలోగా ఇంటిపట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు., దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నారు. ఇది ప్రభుత్వ కృతనిశ్చయంగా వెల్లడించారు. ఈ విషయంలో అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతో_ వ్యవహరించాలన్నారు. పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ళు కేటాయిస్తామన్నారు. ఇందుకోసం పట్టణాలు నగరాల్లో 100 నుంచి 150 ఎకరాల స్థలం సేకరించాలన్నారు. ఒకే కుటుంబానికి ఒక ప్లాటు వంతున ఎంఐజీ -1లో 150 గజాలు. ఎంఐజీ-2లో 200గజాలు, ఎంఐజీ-3లో 240 గజాలు కేటాయించడం జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయాలు, కాల్ సెంటర్లు, వెబ్ అప్లికేషన్, మొబైల్ యాప్, ప్రజా దర్బార్లు ద్వారాగాని వినతులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వెబ్‌లింకు ద్వారా 1902 కాల్‌చేసి లేని పక్షంలో గ్రామ సచివాలయాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. నవరత్నాల్లో ప్రతి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అయినప్పటికి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి, మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు. ఇళ్ళ స్థలాల కేటాయింపు, ఇళ్ళ నిర్మాణం ఒక నిరంతర ప్రక్రియగా జరగాలన్నారు. నాడు, నేడు పనులకు సంబందించి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ లోగాని, ఇతరత్రా ఏ విషయంలోనైనా సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అప్పటికప్పుడు వాటిని పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుందామన్నారు..

# 'నైరుతి' మరింత జాప్యం

≫ పేర్కొంది. గత మూడు సంవత్సరాలుగా భారత దేశంలోకి రుతుపవనాలు నిర్ణీత తేదీల్లో జూన్ తొలి వారంలోనే దేశంలోకి ప్రవేశిస్తున్నాయి. సాధారణంగా జూన్ మొదటి వారంలో రుతుపవనాలు విస్తరణతో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతుంటాయి. అయితే ఈ ఏడాది రెండు రాష్ట్రాల్లో ఎండలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ వర్షాల పరిస్థితి ఈ ఏడాది సమస్యాత్మకం అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

తెలంగాణలో జూన్ మొదటి వారంలో ఇలా వడగాలులు వీయడం అత్యంత అరుదని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వానాకాలం ఒకింత జాప్యం అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని అంచనా వేసింది.



మంగళవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన జర్మన్ మంత్రి బోరిస్ పిస్టోరియస్

# నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వేధింపులు

≫ ఉంది. సదరు కళాశాలకు వైఎస్ఆర్ జిల్లా బద్వేలుకు చెందిన బసిరెడ్డి రవీంద్రరెడ్డి ప్రిన్సిపాల్-చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇందులో భద్రాచలం, తిరువూరు, విస్సన్నపేట, నూజివీడుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన 80కి పైగా విద్యార్థినులు నర్సింగ్ కోర్సు చదువుకుంటున్నారు. వీరంతా అక్కడే హాస్టల్ ఉంటూ చదువుకుంటున్నారు. వీరిలో ఫస్ట్ ఇయర్ చదివే పలువురు విద్యార్థినులు ప్రిన్సిపాల్‌పై లైంగిక ఆరోపణలు చేస్తూ నిరసన తెలియచేశారు. రవీంద్రరెడ్డి తమతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. ఈ ఆందోళనకు పిఒడబ్ల్యూ, పీడీఎస్‌యూ నాయకులు మద్దతు తెలుపుతూ ఆందోళనలో పాల్గొనడంతో వాతావరణం వేడెక్కింది. నిందితునిపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాత్రి 11 గంటల సమయంలో క్లాసులు ఉన్నాయని ప్రిన్సిపాల్ తమను పిల్చి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, తమను అసభ్యకరంగా మాట్లాడటమే కాక, తమ శరీర అవయాలను తాకుతున్నాడని ఆరోపించారు. తాము అనారోగ్యానికి గురైనా తమ కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైనా కూడా వారితో మాట్లాడే అవకాశం ఇచ్చేవాడు కాదని వాపోయారు. ఫిర్యాదు తీసుకున్న టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# చంద్రబాబు ఇంటి జప్తు కేసు 16కు వాయిదా

**విజయవాడ, జూన్6, ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ నేత చంద్రబాబు నివాసముంటున్న వ్యాపారవేత్త లింగమనేని రమేష్ ఇంటి జప్తు అంశంలో ఏపీసీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల 16వ తేదీకి ఏసీబీ వాయిదా వేసింది. ఈ కేసులో జప్తుకు అనుమతినిస్తూ ఈ దశలో నిర్ణయం తీసుకోలేమని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. అటాచ్‌మెంట్‌కు అనుమతించాలంటే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయా, లేదా అనే విషయాన్ని అందుకోసం అభ్యర్థించిన అధికారిని విచారించాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తి స్పష్టం చేసారు. మే18న నోటీసు జారీ చేసినం దున లింగమనేని రమేష్‌కు కేసు దస్త్రాలు ఇవ్వాలని సీఐడీని ఏసీబీ కోర్టు ఆదేశించింది. కేసు తదపరి విచారణ ఈ నెల 16కి వాయిదా పడింది, అటాచ్‌మెంట్ వ్యవహారంలో విచారణ జరిపే అధికారి ఏసీబీ కోర్టుకు ఉందని న్యాయమూర్తి స్పష్టం చేసారు. నిజానికి ఈ కేసులో కోర్టు తన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని భావించారు. కేసులో వాద, ప్రతివాదనల అనంతరం కోర్టు ఇందుకు సంబంధించ జప్తు కోసం పిటిషన్ చేసిన అధికారిని తాము విచారించాల్సిన అవసరముందని స్పష్టతను ఇచ్చారు.

# పవన్ వారాహి యాత్ర 14 నుంచి ప్రారంభం

≫ డ్ల అడిగారు. ఎట్టిపరిస్థితుల్లో తమ పార్టీ విపక్షాల నడుమ ఐక్య తను కుదుర్చి, వచ్చే ఎన్నిక ల్లో పొత్తులతో కలసి పోటీకి సిద్ధం చేస్తుందన్నారు. జగన్‌ను సీఎంను గద్దె నుంచి దించుతామన్నారు.

# కర్ణాటకలో ఘోర ప్రమాదం

≫ (50), ముద్దత్‌షీర్(12), సుమ్మియా (13) అక్కడికక్కడే మృతి చెందారు. సోహెల్, అనాస్, అనీఫాల పరిస్థితి విషమంగా ఉన్నట్లుగా వైద్యులు తెలిపారు. మరో 15మందికి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు నిర్వహిసున్నారు. వెలుగోడు, బండి ఆత్మకూరు గ్రామాలలో మృతుల కుటుంబాలు భాధలు వర్ణణాతీతం. సంఘటన ప్రాంతంలో సైదాపూర్ పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు,



మంగళవారం న్యూఢిల్లీలో ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్ సర్వీసెస్ ట్రైనీ అధికారులతో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# త్వరలో తెలంగాణకు ప్రధాని
# 15న అమిత్ షా, 25న నడ్డా రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్6:** తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి అగ్రనేతలు వరుస పర్యటనలు చేయనున్నారు. ప్రధాని మోడీ పాలనకు 9 ఏళ్ల పూర్తియిన నేపథ్యంలో చేపట్టిన మహాజన సంపర్క్ అభియాన్ ద్వారా తెలంగాణలో విస్తృతంగా ప్రజల చెంతకు పార్టీని చేర్చేందుకు రాష్ట్ర బిజెపి నాయకత్వం ప్రణాళికను ఖరారు చేసింది. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రానికి వస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నిర్వహించే సభలో పాల్గొని తొమ్మిది సంవత్సరాల మోడి నేతృత్వలో జరిగిన అభివృద్ధిని వివరించనున్నారు. ఇక ఈనెల 25వ తేదిన నాగర్ కర్నూల్‌లో నిర్వహించే సభలో బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా రానున్నారు. ఇద్దరు నేతల్లో ఒకరు ఉత్తర తెలంగాణ, మరొకరు దక్షిణ తెలంగాణలో పాల్గొననున్నారు. కాగా, త్వరలోనే ప్రధాని మోడీ కూడా తెలంగాణలో పర్యటించనున్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఈనెలలో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో నిర్వహించే రోడ్ షోలో మోడీ పాల్గొననున్నారు. కర్ణాటక తరహాలో హైదరాబాద్‌లోనూ ప్రధాని రోడ్ షో ఉంటుందని బిజెపి వర్గాలు తెలిపాయి. మల్కాజిగిరి పరిధిలో నిర్వహించే రోడ్‌షోతో పాటు సికింద్రాబాద్ లలేదా హైదరాబాద్ ఎంపీ నియోజకవర్గం పరిధిలో నిర్వహించే భారీ బహిరంగ సభలోనూ ప్రధాని పాల్గొంటారని బిజెపి వర్గాలు చెబుతున్నాయి.



మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ టిడిపి నేతల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

## మాజీమంత్రి వివేకా హత్య కేసు..
# భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. 9న తీర్పు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి సిబిఐ కోర్టులో మంగ ళవారం నాడు వాదనలు ముగిశాయి. భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై సోమవారం నాడు వాదనలు మొదలవడం తెలిసిందే. సిబిఐ తరపున వాదనలు వినిపించిన ఆ విభాగం న్యాయవాది బెయిల్‌ను వ్యతిరేకించగా భాస్కర్ రెడ్డి తరపున వాదించిన డిఫెన్స్ లాయర్ దీనిని తోసిపుచ్చారు. ఇదే సమయంలో ఇదే కేసులో వివేకానంద రెడ్డి తనయ డాక్టర్ సునీతా రెడ్డి దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్‌ను కూడా సిబిఐ కోర్టు అనుమతించింది. అయితే దీనిపై లిఃత పూర్వకమైన వాదనలు సమర్పించాలని సిబిఐ కోర్టు సునితారెడ్డి తరపు న్యాయ వాదిని ఆదేశించింది. అనంతరం భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ఈ నెల తొమ్మిదవ తేదీన తీర్పును వెలువరిస్తామని, అదే రోజు దీనిపై తదుపరి విచారణ వుంటుందని కోర్టు పేర్కొంది.

## వారం - వర్జ్యం

7-6-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి రోహిణి
చవితి రా.01-18; ఉత్తరాషాఢ రా.12-30
వర్జ్యం ఉ.09-31 ల 11-00
తిరిగి వర్జ్యం తె.04-13 ల
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

**వృషభం:** రుణాలు తీరుస్తారు. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**కన్య:** అనుకున్న పనులు పూర్తి చేస్తారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**తుల:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది. ఉద్యోగులకు బాగుంటుంది.

**ధనస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి. ధన యోగం.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. ధార్మిక చింతన అలవడుతుంది.

**మీనం:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:06/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 259195
2nd Prize Rs.7000/- 17117
3rd Prize Rs.3500/-
06058 18144 26338 29540 43625
46306 54259 59867 77106 97288
4th Prize Rs.200/-
0016 0194 1547 2564 5195 5927 6496
6626 7695 7949
5th Prize Rs.100/-
1392 1826 2778 5881 6030 6429 6843
7400 8786 9201
6th Prize Rs.50/-
0029 1876 2772 4414 6367 7738 9001
0064 1883 3033 4461 6406 7853 9021
0115 1917 3148 4822 6460 7974 9273
0272 1935 3266 5090 6467 7994 9364
0434 2055 3283 5166 6516 8108 9718
0483 2078 3311 5308 6654 8171 9791
0671 2214 3435 5580 6709 8252 9833
1215 2222 3599 5607 7019 8267 9836
1277 2245 3642 5671 7034 8288 9848
1432 2287 3648 5752 7056 8320 9937
1473 2318 3749 5754 7186 8388
1523 2341 3772 5936 7334 8489
1636 2533 3942 6128 7382 8703
1744 2622 3953 6174 7562 8743
1782 2651 4256 6213 7609 8773

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 279567
2nd Prize Rs.7000/- 12507
3rd Prize Rs.3500/-
03095 05348 13649 25004 30224
50005 57724 61465 86484 98198
4th Prize Rs.200/-
0188 0191 0939 1739 2113 3712 4966
6212 6524 9031
5th Prize Rs.100/-
0134 1143 2359 2450 2988 4378 4474
5080 6019 6070
6th Prize Rs.50/-
0048 2000 3562 4817 6386 7523 9174
0182 2342 3673 4831 6478 7737 9209
0226 2437 3742 4852 6553 7828 9249
0251 2448 3977 5109 6608 7922 9259
0462 2456 4108 5210 6698 7992 9264
0745 2527 4124 5312 7011 8047 9563
0762 2722 4192 5365 7013 8086 9600
1118 2763 4210 5440 7018 8173 9690
1198 2791 4256 5560 7069 8347 9800
1359 2792 4278 5610 7097 8455 9912
1381 3175 4375 5671 7102 8584
1464 3224 4449 5775 7143 8745
1530 3251 4484 5811 7224 8817
1752 3469 4498 6020 7245 8898
1999 3540 4549 6044 7471 8982

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:06/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 697548
2nd Prize Rs.7000/- 30752
3rd Prize Rs.3500/-
03070 07368 22302 31747 32836
60447 62246 70653 73354 92568
4th Prize Rs.200/-
0478 3338 5130 5336 5393 5731 8021
8270 8291 9289
5th Prize Rs.100/-
0629 3501 3571 4142 4806 6186 6613
7722 8332 8560
6th Prize Rs.50/-
0094 1603 3063 4123 5266 7225 8948
0152 1718 3077 4131 5637 7306 8961
0188 1752 3225 4229 5968 7577 9336
0215 2274 3234 4246 5969 7623 9442
0262 2276 3259 4300 6045 7893 9570
0319 2330 3282 4340 6222 7896 9600
0387 2413 3469 4567 6238 7929 9635
0621 2453 3814 4596 6618 7947 9651
0788 2622 3825 4710 6622 7999 9809
0846 2708 3845 4847 6828 8541 9980
1046 2758 3897 5031 6860 8634
1103 2811 3923 5061 6956 8799
1354 2987 3993 5092 7196 8818
1361 3018 3994 5170 7203 8841
1375 3021 4018 5181 7214 8919

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 788411
2nd Prize Rs.7000/- 02153
3rd Prize Rs.3500/-
20664 26836 34285 43414 57809
62727 70734 72245 86133 92746
4th Prize Rs.200/-
2123 2175 2773 3033 4161 4988 7340
7520 7810 7875
5th Prize Rs.100/-
0982 2428 2616 2766 4606 6402 7501
7571 7913 8564
6th Prize Rs.50/-
0030 1408 2539 3890 6021 7841 9636
0210 1452 2585 4003 6025 7898 9642
0245 1699 2593 4147 6107 8296 9706
0344 1755 2803 4248 6248 8360 9717
0570 1801 2833 4280 6349 8409 9778
0598 1869 2876 4413 6573 8559 9930
0603 1911 2898 4466 6613 8569 9962
0689 2107 2927 4471 6651 8585 9979
0752 2190 3125 4670 6668 8633 9994
0785 2191 3324 4919 7061 8683 9996
0804 2257 3404 5010 7165 8990
0870 2374 3524 5093 7223 9109
0970 2500 3653 5227 7506 9386
1093 2503 3690 5359 7662 9511
1191 2521 3884 5759 7791 9607

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:06/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 359182
2nd Prize Rs.7000/- 90456
3rd Prize Rs.3500/-
11159 13631 30931 33521 56060
75698 77774 77835 92508 93357
4th Prize Rs.200/-
0266 1048 2768 3305 6796 7759 7830
7983 9248 9943
5th Prize Rs.100/-
0798 3289 4159 4920 5773 6216 6218
6419 8903 9114
6th Prize Rs.50/-
0178 1497 2805 4246 5691 7065 8892
0215 1519 2885 4422 5693 7129 9075
0277 1597 2970 4443 5708 7202 9103
0286 1673 3002 4738 5761 7308 9265
0322 1952 3010 4757 6285 7442 9626
0335 1990 3251 4832 6387 7445 9654
0487 1999 3257 5051 6440 7453 9735
0714 2119 3312 5252 6470 7527 9852
0849 2149 3391 5301 6563 7741 9907
0964 2187 3490 5392 6590 8273 9995
0979 2198 3786 5397 6832 8576
1019 2213 3866 5399 6849 8589
1110 2224 4040 5485 6887 8690
1214 2647 4190 5581 6951 8709
1349 2665 4193 5587 6974 8746

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 175826
2nd Prize Rs.7000/- 39741
3rd Prize Rs.3500/-
04000 12332 28463 33538 40420
48146 54393 55729 95719 96830
4th Prize Rs.200/-
0350 1042 1938 4508 4753 5076 6181
6561 7269 9200
5th Prize Rs.100/-
2781 3045 4455 4607 5179 5364 6674
6973 7730 7742
6th Prize Rs.50/-
0094 1937 2946 5079 6149 7088 8919
0106 1939 3294 5143 6154 7259 8934
0189 2000 3403 5189 6169 7328 8946
0304 2084 3521 5393 6217 7359 9090
0400 2113 3671 5470 6242 7539 9181
0447 2175 3794 5493 6322 7626 9241
0768 2321 3854 5695 6386 7709 9602
0898 2385 3996 5709 6469 7934 9679
0983 2406 4061 5748 6474 7981 9737
1443 2468 4509 5841 6642 8003 9838
1579 2607 4544 5846 6800 8234
1594 2619 4557 5924 6805 8298
1743 2623 4576 5931 6999 8472
1889 2719 4651 5993 7043 8674
1933 2735 4939 6111 7047 8682

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:06/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 431411
2nd Prize Rs.7000/- 91370
3rd Prize Rs.3500/-
03045 04303 18518 27948 28150
56984 61156 64723 74927 92976
4th Prize Rs.200/-
0713 2087 2560 2802 4203 4952 6575
7947 8227 9611
5th Prize Rs.100/-
0069 1249 4973 5159 5668 6145 7361
7667 7687 8038
6th Prize Rs.50/-
0071 1018 2426 3689 6429 7491 8979
0120 1051 2444 3731 6466 7496 9069
0123 1306 2731 3866 6470 7810 9138
0175 1330 2762 4181 6567 7878 9341
0239 1386 2808 4349 6594 7907 9356
0242 1450 2834 4387 6597 7945 9363
0244 1522 2874 4407 6701 8011 9448
0266 1598 2974 4448 6745 8059 9569
0283 1636 3069 4985 6779 8157 9698
0485 1671 3100 5422 6944 8221 9744
0603 1775 3322 5528 7091 8328
0664 1794 3364 5733 7156 8395
0791 1915 3410 5750 7175 8567
0949 2229 3416 5816 7437 8623
1017 2376 3466 6077 7444 8942

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 985137
2nd Prize Rs.7000/- 72222
3rd Prize Rs.3500/-
09580 43941 67185 68124 73146
75414 83068 87843 91599 98521
4th Prize Rs.200/-
1946 2647 3491 4465 4874 6259 7533
7832 8427 9803
5th Prize Rs.100/-
2115 3152 3159 4314 5106 6304 6921
6962 7254 9497
6th Prize Rs.50/-
0024 1738 3568 4830 6629 7932 8907
0098 1940 3610 5186 6658 7967 8909
0117 1993 3728 5212 6751 7996 9056
0204 2028 3933 5415 6836 8083 9283
0205 2053 3946 5435 6953 8186 9312
0254 2195 3954 5624 7016 8202 9376
0296 2284 4160 5627 7122 8242 9475
0538 2308 4217 5813 7285 8248 9566
0541 2481 4254 6035 7409 8292 9660
0753 2773 4419 6240 7473 8296 9784
0954 2791 4515 6287 7585 8604
0999 3154 4564 6337 7606 8667
1232 3256 4604 6370 7758 8730
1243 3262 4794 6460 7810 8785
1575 3333 4827 6504 7824 8819

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:06/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 873373
2nd Prize Rs.7000/- 65168
3rd Prize Rs.3500/-
00800 17364 41946 44992 47050
51305 52502 53759 53781 89740
4th Prize Rs.200/-
1196 1269 1717 2258 3280 5005 5723
6862 8884 8933
5th Prize Rs.100/-
1072 3223 4424 4501 5738 6251 6347
6462 9135 9250
6th Prize Rs.50/-
0013 1318 2645 4802 6377 7692 9007
0331 1471 2903 4994 6521 7737 9009
0351 1491 3014 5079 6806 7948 9206
0407 1492 3072 5117 6979 7964 9288
0412 1703 3264 5286 7089 8077 9444
0586 1819 3267 5455 7215 8184 9526
0597 1942 3306 5513 7222 8186 9625
0670 2006 3353 5558 7249 8240 9643
0775 2045 3470 5651 7272 8448 9733
0874 2088 3697 5741 7290 8527 9983
0963 2094 3844 5826 7340 8543
0990 2102 4215 5996 7402 8663
1056 2143 4230 6032 7470 8664
1189 2364 4414 6206 7595 8823
1254 2589 4709 6255 7597 8958

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 737212
2nd Prize Rs.7000/- 35440
3rd Prize Rs.3500/-
03208 09147 18012 33260 40440
44070 46160 49933 59948 60806
4th Prize Rs.200/-
0091 0687 1251 1710 1898 3158 4138
4149 4605 5820
5th Prize Rs.100/-
0338 0513 1603 2079 2253 4193 5144
6468 8939 9259
6th Prize Rs.50/-
0211 2002 3261 4089 5656 8041 9532
0314 2044 3270 4168 5789 8083 9541
0444 2060 3272 4441 6210 8129 9573
0542 2145 3377 4675 6296 8147 9658
0593 2195 3425 4709 6442 8177 9742
0646 2433 3429 4790 6937 8206 9751
0919 2828 3492 4874 6962 8291 9801
0968 2833 3503 4954 6988 8689 9824
1436 2850 3632 5312 7348 8779 9915
1437 3014 3717 5531 7427 8971 9961
1474 3193 3720 5551 7664 9025
1609 3198 3848 5569 7741 9319
1745 3228 3885 5572 7813 9415
1786 3233 3954 5577 7898 9455
1967 3258 3966 5617 8040 9514

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:06/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 258818
2nd Prize Rs.7000/- 71135
3rd Prize Rs.3500/-
14104 25214 36303 47636 58402
69502 69739 71981 82822 93602
4th Prize Rs.200/-
1469 1775 2032 3502 3732 4633 5031
5191 6563 8942
5th Prize Rs.100/-
1022 1370 1708 2242 3293 3853 7796
7918 9485 9844
6th Prize Rs.50/-
0170 1108 1984 3906 5779 7655 8985
0249 1148 2047 4040 6408 7720 8993
0264 1152 2060 4128 6530 7877 9346
0274 1156 2141 4508 6533 8121 9549
0451 1305 2609 4618 6554 8150 9564
0524 1324 3265 4902 6610 8301 9587
0559 1351 3304 5043 6692 8314 9693
0676 1467 3323 5276 6700 8414 9734
0689 1495 3549 5379 6737 8597 9763
0743 1539 3597 5381 7334 8603 9983
0783 1653 3669 5385 7356 8687
0891 1666 3671 5426 7571 8697
0970 1758 3679 5478 7630 8736
1059 1808 3720 5536 7631 8763
1099 1820 3886 5766 7637 8968

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 357154
2nd Prize Rs.7000/- 92472
3rd Prize Rs.3500/-
13347 13970 24676 24879 35604
46206 57531 68490 79796 81769
4th Prize Rs.200/-
0111 1048 2498 2623 2855 2862 3928
4829 6472 6904
5th Prize Rs.100/-
0058 0376 2378 2630 5852 6128 6345
6388 6462 9889
6th Prize Rs.50/-
0102 1853 3095 4252 5966 8259 9652
0187 1972 3156 4254 5973 8362 9657
0259 2054 3227 4271 6387 8387 9667
0267 2191 3252 4390 6629 8456 9688
0319 2312 3375 4645 6658 8522 9739
0388 2365 3425 4735 6814 8571 9808
0549 2411 3503 5073 6958 8725 9818
1239 2432 3516 5075 7394 8754 9824
1254 2693 3536 5143 7604 8894 9920
1349 2892 3680 5196 7744 8949 9964
1367 2896 3878 5415 7807 8976
1377 2902 3906 5456 7955 9280
1436 2905 3966 5617 7980 9295
1608 2930 4018 5762 8025 9405
1720 3073 4221 5763 8164 9549

# 'ఆదిపురుష్' ప్రీరిలీజ్‌లో గందరగోళం

## అభిమానులను కట్టడిచేయలేక పోలీసులు ప్రేక్షకపాత్ర , పాసులిచ్చినా చొచ్చుకురావడంతో మహిళల అవస్థలు





**తిరుపతి,జూన్ 6(ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు ప్రభాస్ నటించిన ఆదిపురుష్'చిత్రం ప్రీరిలీజ్ వేడుకలు మంగళవారం రాత్రి తిరుపతిలోని ఎస్వీయూ తారకరామాస్టేడియంలో కిక్కిరిసిన అభిమానుల రాకతో గందరగోళంగామారింది. అభిమానులు తెలుగురాష్ట్రాలు నుంచేగాక తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలనుంచి పెద్దసంఖ్యలో తరలిరావడంతో వారిని కట్టడిచేయలేక ఓ దశలో తిరుపతి జిల్లా పోలీసులు చేతులెత్తేశారు. తొలినుంచి ఆదిపురుష్ చిత్ర ప్రీరిలీజ్ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని చిత్రం బృందం ,సినీ ప్రముఖులు కూడా వివిఐపి 'పేరుతో' అయోధ్యగ్యాలరీ(గేట్ 1),పంచవటి గ్యాలరీ(గేట్ 2),గేట్ కిష్కింద గ్యాలరీ(గేట్3),సాధారణ అభిమానులకు గేట్4 అనే విధానంలో పాసులు జారీచేశారు.

చిత్రం నిర్మాతలు ఈ పాసులను మీడియా దరికి కూడా అందజేయలేదు. వీటిని కూడా అధికారపార్టీ ప్రజాప్రతినిధులకు, రాజకీయనేతలకు, పోలీసు అధికారులకు అప్పగించేయడంతో సామాన్యజనం వేడుకలకు హాజరైనా గ్యాలరీలు పూర్తిగా జనాలతో నిండి పోయాయి. ఓ దశలో అభిమానులు బారేకేడ్లు దాటుకుని వచ్చేయడంతో వివిపి పాసులున్న వాళ్ళు భయభ్రాంతులకు గురయ్యారు. వేడుకలు ప్రారంభమయ్యే సమయానికి ఈ గ్యాలరీల్లోనికి అభిమానులు గోడలు దూకి జొరబడ్డారు. గ్యాలరీల్లోని వారితో కలిసిపోవడంతో కిక్కిరిసిపోయి పూర్తిగా పరిస్థితి అదుపుతప్పింది. అయోధ్యగ్యాలరీ పాసులు ఉన్న వారిని కూడా లోపలకు పంపడంలో పోలీసులు చేతులెత్తేశారు.

రాత్రివేళ జరిగిన ప్రీరిలీజ్ వేడుకలు పూర్తిగా అస్తవ్యస్తంగా తయారవగా మహిళలు అవస్థలు పడ్డారని ఆవేదన చెందారు. సినిమాచరిత్రలోనే తిరుపతిలో ఈ చిత్రం గుర్తుండిపో యేలా జరిపేందుకు చిత్రం నిర్మాతలు తొలినుంచి ఊహించిన చివరకు తిరుపతి జిల్లా ఎస్పి ,ఇతర అధికారులు కూడా ప్రణాళికాబద్దంగా ఏర్పాట్లుచేసినా చివరిక్షణంలో ఎవరికి వారే అన్నట్లు ఉండిపోవడంతో వేడుకలు గందరగోళంగా మారాయి. అభిమానులను కట్ట డివేయడంలో ఓ దశలో పోలీసులు లాఠీలకు పని చెప్పారనే విమర్శలు లేకపోలేదు.

గతంలో తిరుపతిలో పలు చిత్రాల విజయోత్సవాలు, ప్రీరిలీజ్ వేడుకలు ఇదే మైదానంలో జరిపినా ఇంత దారుణంగా ఏర్పాట్లు లేవనేది తిరుపతి జనంనోట చర్చనీయాంశంగా మారింది. చిత్రం ప్రీరిలీజ్ తొలినుంచి ఇబ్బందులుగానే తయారయ్యాయనేది సమాచారం.

## రాష్ట్రంలో తిరిగే పలు వేసవి రైళ్ల గడువు పెంపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 6 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌ముగింపు దశ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు గడువును పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-తిరుపతి-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** ప్రతి గురువారం కాచిగూడ నుంచి బయల్దేరే నెంబర్07061 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 8 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07062 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 09 తేది వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో షాద్‌నగర్,మహబూబ్‌నగర్,వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్),గుత్తి, తాడిపత్రి, కడప, రాజంపేట, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**కాచిగూడ-కాకినాడ-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** ప్రతి శనివారం కాచిగూడ నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 07417 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 10 వరకు పొడిగించగా, ప్రతి ఆదివారం కాకినాడ టౌన్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07418 వీక్లీప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 11 వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, ఖమ్మం, రాయనపాడు, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. వీటితోపాటు కాచిగూడ నుంచి నర్సాపూర్‌కు వె ళ్లే నెంబర్ 07653 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 8 నుంచి 29 వరకు ప్రతి గురువారం కాచిగూడ నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07654 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9 నుంచి 30 వరకు ప్రతి శుక్రవారం నర్సాపూర్ నుంచి బయల్దేరుతుంది. మార్గ మధ్యంలో మల్కాజ్‌గిరి, నల్గొండ, మిరియాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గూడూరు, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, పాల కొల్లు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## ఆన్‌లైన్ గేమ్‌కి యువకుడు బలి

### డబ్బులు కోల్పోవడంతో ఆత్మహత్య



**కొత్తపేట, జూన్ 6,ప్రభాతవార్త:** ఆన్‌లైన్ గేమ్ ఆడి డబ్బులు పోగొట్టుకున్న ఒక యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం గంటిపల్లిపాలెంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు,స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చికురుమెల్లి సాధ్విక్ (19) ఆన్‌లైన్ గేమ్ ఆడి సుమారు రూ.78వేలు పోగొట్టుకున్నాడు. తాతకు ఆపరేషన్ చేసేందుకు దుబాయ్ నుంచి మేనత్త పంపిన ఈ డబ్బుతో అతను ఆన్ లైన్ గేమ్ ఆడాడు. అయితే డబ్బు మొత్తం కోల్పోవడంతో మనస్థాపానికి గుర య్యాడు. ఇంట్లో తెలిస్తే మందలిస్తారని భయపడి మంగళవారం ఇంట్లో ఉరివేసు కుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అందరితో స్నేహ పూర్వకంగా మెలిగే సాధ్విక్ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద చాయలు అలము కున్నాయి. ఈ సంఘటనపై కొత్తపేట ఎస్సై మణికుమార్ కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కర్ణాటకలో త్వరలోనే ఎమర్జెన్సీ: బొమ్మై షాకింగ్ కామెంట్స్

**బెంగళూరు, జూన్6:** ఇటీవల జరిగిన కర్ణాకట ఎన్నికల్లో విజయం సాధించి, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నేత బస్మరాజ్ బొమ్మైదాడి తీవ్రతరం చేశారు. త్వరలోనే రాష్ట్ర ప్రజలు ఎమర్జెన్సీ పరిస్థితులను ఎదుర్కొంటారని ఆయన విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయంపై జిల్లా స్థాయిలో బిజెపి నాయకులు, ఎమ్మెల్యేలతో జరిగిన అంతర్మథన సమావేశం అనంతరం బొమ్మై మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే గోహత్య నిరోధక చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పాఠ్యపుస్తకాలను సవరించాలని, హిందూకార్యకర్తలనుజైలు పంపాలని కాంగ్రెస్‌వారు మాట్లాడటం మొదలుపెట్టారు. వారిని వ్యతిరేకించే ప్రతి గొంతును అణచివేసేందుకు ప్రయత్నిస్తూ వాక్ స్వేచ్ఛపై దాడి చేస్తున్నారు. నేను చెబుతున్నాను ప్రజలు త్వరలో ఎమర్జెన్సీ వంటి పరిస్థితిని చూస్తారు అని బొమ్మై జోస్యం చెప్పారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆరోపించారు.



## దేవదేవుని చెంత ఆదిపురుష్

### 16న చిత్రం విడుదలై విజయవంతంకావాలని వేడుకున్నా: నటుడు ప్రభాస్

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు ప్రభాస్ తొలిసారి రాముడి పాత్రలో నటించిన ఆదిపురుష్ చిత్రం 3డి మోషన్ టెక్నాలజీతో తెరకెక్కించడంతో ఈ చిత్రం ఈనెల 16వతేదీ ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుందని దర్శకుడు ఓంరౌత్, నటుడు ప్రభాస్ తెలిపారు. తెలుగు, తమిళం,కన్నడ, హిందీ భాషల్లో చిత్రం విడుదలవుతోంది. ఈ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్ షో మంగళవారం సాయంత్రం తిరుపతిలో జరిగింది. తిరుపతిలోని తారకరామ స్టేడియంలో అంగరంగ వైభవంగా ఆదిపురుష్ ప్రీరిలీజ్‌ఈవెంట్ లో పాల్గొనేందుకు చిత్ర బృందం తొలుత తిరుమలకు చేరుకున్నారు. వేకువజామున వెంకన్న సుప్రభాతసేవలో చిత్రబృందం మొత్తం పాల్గొన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్ దర్శకుడు ప్రశాంతవర్మ, చిత్ర బృందం తిరుమలేశుని సేవలో పాల్గొన్నారు. వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. 200మంది డ్యాన్సర్స్, సింగర్‌ఈ చిత్రంలో జైశ్రీరామ్ పాటను ఫెర్ఫామ్ చేస్తారన్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన ప్రభాస్‌ను చూసేందుకు భక్తులు,అభిమానులు పెద్దసంఖ్యలో ఆలయం ముందుకు వచ్చారు. నటుడుని చుట్టుముట్టి చూసేందుకు ఎగబడ్డారు. భద్రత సిబ్బంది, పోలీసులు అభిమానులను అదుపుచేయలేకపోయారు.చివరకు భద్రత నడుమ ప్రభాస్‌ను వాహనంలో పంపారు.

## జలజీవన్ మిషన్ కింద రూ.49.25 కోట్లు

### కేంద్ర మంత్రి భారతీ ప్రవీణ్ పవార్

**ఎ కొండూరు, జూన్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలానికి కిడ్నీ ప్రభావిత21 గ్రామ పంచాయతీలకు కృష్ణాజలాల సరఫరాకు జలజీవన్ మిషన్ కింద రూ.49.25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు దానికి రాష్ట్ర ప్రభుత్వం 20శాతం వాటాను వెంటనే విడుదల చేయాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ కోరారు. ఎ కొండూరు మండలం చైతన్యసాగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణ వద్ద కిడ్నీ బాధితులను కేంద్ర మంత్రి మంగళవారం పరామర్శించి వారిలో ముఖాముఃఖ చర్చించి ప్రభుత్వపరంగా అందుతున్న వైద్య సేవలు, ఇంకా ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కిడ్నీ డయాలసిస్ పేషెంట్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ప్రస్తుతం తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న కృష్ణావాటర్ ప్రతి రోజు సరఫరా చేయడంలేదని గిరిజన బాధితులు మంత్రి దృష్టికి తీసుకొనివెళ్లగా ఆమె ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన ఎ కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఇటీవల ఏర్పాటు చేస్తున్న డయాలసిస్ కేంద్రాన్ని కేంద్ర మంత్రి భారతీప్రవీణ్ సందర్శించి నిర్వాహణ తీరు అందుతున్న సేవలను పరిశీలించి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పెన్షన్ సౌకర్యం, వైద్య సౌకర్యం తదితర అసౌకర్యాలకు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాధి నిరోధ టీకాల నోడల్ అధికారి డాక్టర్ దేవి,




కిడ్నీ బాధితులను పరామర్శిస్తున్న కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవార్

ఎన్‌టిఆర్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వో ఎం సుహాసిని, ఎన్‌సిడి, సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, మండల పిహెచ్‌సి డాక్టర్ ఆర్ దివిజ, డాక్టర్ స్వాతి పర్యవేక్షకులు ఎం బాలమురళీకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పిఎ ఎన్‌ఎంలు ఆశావర్కర్లు, బిజెపి నాయకులు బబ్బూరి శ్రీరామ్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బి.గోపిరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖలకు చెందిన తిరువూరు ఆర్‌డివో ప్రసన్నలక్ష్మి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతే అసలైన శాస్త్రవేత్త: మంత్రి కాకాణి

### టీడీపీ కామెంట్లను పట్టించుకోనవసరం లేదు



**విజయవాడ,జూన్6,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతే అసలైన శాస్త్రవేత్త అని ఏపీ వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వా ్యఖ్యానించారు.ఎటువంటి ప్రయోగాలు చేయడానికి రైతే అర్హుడన్నారు.వ్యవసాయం, ఉద్యానం, ఆహారశుద్ధి,ఉత్పత్తుల ఎగుమతులలో ఏపీకి అవకాశాలు కల్పించడంపై విజయవాడలో వర్క్‌షాప్ నిర్వహించారు. వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా రైతుకు లాభం చేకూర్చడానికి ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ వర్క్ షాప్‌ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం రైతుకు ఎలా తీసుకుని రావాలనే లక్ష్యంతోనే ఈ వర్క్‌షాప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయం రైతుకు లాభసాటిగా మార్చాలని సీఎం జగన్ నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు.భగవంతుడికి ప్రసాదం పెట్టాలన్నా, రైతు పండించే పెట్టాలన్నారు. రైతులకు మరింత వెసులుబాటు కలిగించేలా కార్యక్రమాలను చేయాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. బహుళ ప్రయోజనాల గిడ్డంగులు వస్తున్నాయని చెప్పారు.సహకార సంఘాలు, మార్కెట్ యార్డులు రాజకీయ పునరావాసాలుగా మారిపోకుండా డిజిటల్ విధానం తీసుకొచ్చామన్నారు.వంద దేశాలకు పైగా మన వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేసే అవకాశం ఉం దన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన యూనివర్శల్‌గా మారడానికి కారణం మన ఆంధ్ర రాష్ట్రమేనని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి అను సరణగా మీడియాతో కాకాణి పొలిటికల్ కామెంట్లు కుడా చేసారన్నారు.ఆనం వెంకట రమణారెడ్డిపై ఎవరు దాడి చేసారనేది పోలీసులు తెలుస్తారన్నారు.ఈ లోపే టీడీపీ వాళ్ళే తనతో పాటు సజ్జల పేర్లు ,,ఇంకా ఎవరికి తోచిన వాళ్ళు రకరకాల పేర్లు చెప్తున్నారని మండి పడ్డారు.టీడీపీ కామెంట్లును అస్సలు పట్టించుకోవాల్సిన పట్టించుకోవాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారు. కోర్టులో దస్త్రాల చోరీ అంశంలో సీబీఐ విచారణను స్వాగతిస్తున్నామని అన్నారు. కోర్టు చోరీ విషయంలో ఏం జరిగిందో త్వరలో తేలుతుందన్నారు,అప్పుడే తాను కోర్టులో చోరీ అంశంపై వ్యాఖ్యానిస్తానన్నారు.

## మీరు ఢిల్లీ వెళ్లి చూడండి.. భారత్ చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం: అమెరికా


**వాషింగ్టన్, జూన్ 6:** భారత్‌లోని ప్రజాస్వామ్యానికి అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం నుంచి అద్భుతమైన ప్రశంస లభించింది. భారత్ చైతన్యవంతమై ప్రజాస్వామ్య దేశమని, ఎవరైనా సరే న్యూఢిల్లీ వెళ్లి ఈ విషయాన్ని స్వయంగా తెలుసుకోవచ్చని శ్వేతసౌధం జాతీయ భద్రతా సలహామండలి సమన్వయకర్త జాన్ కెర్బీ పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన చర్చలోనే ప్రజాస్వామ్య సంస్థల బలం ఉంటుందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. కెర్బీ మాట్లాడుతూ, చూడండి..ప్రపంచంలోనే ఎవరితోనైనా సరే ఆందోళనకరమైన విషయాలు ఉంటే వెల్లడించడానికి మేము ఎప్పుడూ సిగ్గుపడం. త్వరలో జరగబోయే పర్యటన ఇరు దేశాల సంబంధాలను మరింత లోతుగా, బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఉద్దేశించింది. మీరు చూశారుగా..ఆస్టిన్ ఇప్పటికే షంగ్రిలా సదస్సులో భారత్‌తో అమెరికా అదనపు రక్షణ సహకారానికి సంబంధించిన పలు అంశాలను ప్రకటించారు. ఇరుదేశాల వాణిజ్యంలో చాలా ఇబ్బందులున్నాయి. కానీ భారత్ క్వాడ్‌లో సభ్య దేశం.ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారత్ చాలా కీలకమైన భాగస్వామి. భారత్ ఎందుకు చాలాముఖ్యమేన నేను ఇలా చాలా ఉదాహరణలు చెప్పుకొంటూ పోగలను.ఈ సంబంధాలు మా ఇరు దేశాలకు మాత్రమే ముఖ్యమైనవి కాదు, బహుముఖంగా చాలా దశల్లో కీలకమైనవి. అందుకే ప్రధాని మోడీతో ఈ అంశాలు మొత్తం చర్చించి, బంధాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధ్యక్షుడు బైడెన్ ఎదురుచూస్తున్నారు అని వివరించారు. మరోవైపు రక్షణ రంగంలో పారిశ్రామిక సహకారాన్ని మరింత పెంపొందించుకునే దిశగా భారత్, అమెరికా తాజాగా ప్రత్యేక రోడ్‌మ్యాప్‌ను రూపొందించుకున్నాయి.

ఈ ప్రణాళికలో భాగంగా పలు మిలిటరీ ప్లాట్ ఫాంలు, హార్డ్‌వేర్‌లను సంయుక్తంగా అభివృద్ధి చేసే ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నాయి.

## సుబ్రమణ్యం స్వామికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 6 ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక నిలయంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో భక్తి భావం వెల్లి విరుస్తుంది.పట్టణంలోని పలు ప్రాంతాల్లో సుబ్రమణ్యం స్వామి ఆలయాలు వెలిసాయి.అలాగే కుమార స్వామి కొండను విజ్ఞానగిరి అని పిలుస్తారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వ రాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని వల్లిదేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు



మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.తేరువీధిలోని ఆలయంలో పూజలనుపూజారులు ప్రసాద్,మురళిలు నిర్వహిస్తున్నారు.



## జమ్మూలోని వెంకన్న ఆలయంలో మహాసంప్రోక్షణకు ఏర్పాట్లు

## శాస్త్రోక్తంగా బింబస్థాపన

**తిరుమల,జూన్ 6(ప్రభాతవార్తప్రతినిధి:** మంచుకొండ జమ్మూకాశ్మీర్‌ప్రాంతంలో మజిన్ గ్రామంలో నిర్మాణంపూర్తిచేసుకుని, మహాసంప్రోక్షణ కార్యక్రమాలకు సిద్ధమైన ఆలయంలో శాస్త్రోక్తంగా మంగళవారం వైదిక కార్యక్రమాలు జరిపించారు. మంగళవారం ఉదయం ఆలయంలోని యాగశాలలో కార్యక్రమాలు, జలాధివాసం, రత్నన్యాసం, ధాతున్యాసం, విమానకలశస్థాపన, బింబస్థాపన(విగ్రహప్రతిష్ఠ) వేదోక్తంగా జరిపించారు. అనంతరం సాయంత్రం మహాశాంతి తిరుమంజనం, రాత్రి శయనాధివాసం నిర్వహించారు. మహాసంప్రోక్షణ ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం టీటీడీ జెఇఒ వీరబ్రహ్మం, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కంకణభట్టార్ రామకృష్ణదీక్షితులు, డిప్యూటీ ఇఒలు గుణ భూషణ్‌రెడ్డి, శివప్రసాద్, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఇ రఘువర్మ, ఎలక్ట్రికల్ డెంగళరాయలు, ఎఇఒ కృష్ణారావు, ఎఇ సీతారామరాజు, సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, ఆలయ ఇన్స్‌పెక్టర్ సాయిప్రకృష్ణ అర్చకులు పాల్గొన్నారు. కాగా రేపు 8వతేదీ గురువారం ఉదయం 7.30గంటల నుండి 8.15గంటల వరకు మిథున లగ్నంలో మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. ఉదయం 9.30గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభమవుతుంది .అదేరోజు సాయంత్రం 5గంటలకు దేవదేవుని కల్యాణోత్సవం వేడుకగా నిర్వహిస్తారు.

## ప్రతినెలా ఒకే తేదీల్లో గోవిందుని దర్శన కోటా క్యాలెండర్ విడుదల



**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుంచి తిరుమలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం 90రోజులకు ముందుగానే విడుదల చేస్తున్న ఆర్జితసేవల టిక్కెట్లు, ప్రతినెలా ప్రత్యేక ప్రవేశ దర్శనం 300 రూపాయలు టిక్కెట్లు, వృద్ధులు,దివ్యాంగులు, ప్రత్యేక దర్శనాల టోకెన్లు,అంగప్రదక్షిణ టోకెన్లు,శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు విడుదల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఇకనుంచి భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రతినెలా నిర్ణీతేదీల్లో ఆన్‌లైన్‌లో విడుదల చేసేవిధంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చర్యలు తీసుకున్నారు. తదనుగుణంగా టిటిడి ఐటి విభాగం సిబ్బందికి సూచనలు చేశారు. ఇందులో భాగంగా ప్రతినెలా 18వతేదీ నుంచి 20వ తేదీ వరకు ఆనందనిలయుడికి జరిపించే ఆర్జితసేవలు సుప్రభాతం, తోమాలసేవ,అర్చన, అష్టదళపాదప ద్మారాధన వంటి సేవలకు సంబంధించి ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. ప్రతినెలా 21వతేదీ ఆలయంలో ప్రత్యక్షంగా పాల్గొనే సేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలం కారసేవలను 500 రూపాయలు ఆన్‌లైన్‌లో పాల్గొనే సేవకు కనెక్ట్‌చేయబడిన ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు జారీ అవుతాయి. ప్రతినెలా 23వతేదీ శ్రీవాణి ట్రస్ట్ దాతలకు సంబంధించిన బ్రేక్ దర్శనం టిక్కెట్లు, గోవిందుని అంగప్రదక్షిణం, వయో వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులుతో బాధపడే ప్రత్యేక భక్తులకు టోకెన్లు, ప్రతినెలా 24వతేదీ 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు, ఇక 25వతేదీ వసతికి సంబంధించి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ వివరాలు, తేదీలను గుర్తుం చుకుని భక్తులు తమకు అనుకూలమైన దర్శన టిక్కెట్లు, గదులను బుక్‌చేసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.





## రూ. వందకోట్లతో గోవిందుని ఆలయం నేడు నవీముంబైలో భూమిపూజకు సిద్ధం

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మహారాష్ట్రలోని నవీముంబై ప్రాంత భక్తులకు చేరువగా తీసుకెళ్ళడంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి భూమిపూజ జరగనుంది. సుమారు 600కోట్ల రూపాయలు విలువైన 10 ఎకరాల భూమిని మహారాష్ట్ర ప్రభుత్వం టిటిడికి అప్పగించింది. ఈ స్థలంలో దాదాపు ఆరునెలలక్రిందటే టిటిడి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల నవీముంబైలోని ఉల్వే ప్రాంతంలో కేటాయించిన స్థలానికి అనుమతులు రాలేదు. దీంతో ఎట్టకేలకు నవీముంబైలోని ఉల్వేప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నిర్మాణానికి బుధవారం(నేడు) ముహూర్తం నిర్ణయించారు. నేటి ఉదయం 6.30గంటల నుండి 7.30గంటల మధ్య జరిగే భూమిపూజకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజరవుతున్నారు. వేదమంత్రోచ్చరణల మధ్య ఆలయ అర్చకులు భూమిపూజ నిర్వహించనున్నారు. సుమారు 100కోట్ల రూపాయలతో రేమాండ్స్ కంపెనీ అధినేత గౌతమ్‌సింఘానియా ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చారు. బుధవారం ఉదయం భూమిపూజ అనంతరం వీలైనంత త్వరగా మహారాష్ట్ర భక్తులకు గోవిందుని ఆలయం నిర్మించి నిత్యసేవలు, పూజలను నిర్వహించేందుకు చూడనున్నారు.

## సీమ జిల్లాల్లో పలురైళ్లకు స్టాపింగ్‌ల పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, జూన్ 6 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాలోని పలు రైల్వే స్టేషన్ల మీదుగా తిరిగే వివిధ ప్రత్యేక పాసింజర్ రైళ్లకు సంబధించిన స్టాపింగ్‌లను ఈ నెల 09 నుంచి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07655 ప్రత్యేకపాసింజర్ రైలు సర్వీసుకు ప్రసన్నాయనపల్లి, చిగిచెర్ల, తాటిచెర్ల, మలకవేముల, నల్లచెరువు, మంగళంపేట రైల్వేస్టేన్లలో స్టాంపింగ్‌లను పునరుద్ధరించారు. అలాగే గుంతకల్లు నుంచి చిక్‌జాజూరు వెళ్లే నెంబర్07586 ప్రత్యేక పాసింజర్ రైలుకు శంకర గుమ్మనూరు లోను, గుంతకల్లు-రాయచూరు-గుంతకల్లుమధ్య తిరిగే నెంబర్ 07799/07800 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు నగరూరు రైల్వే స్టేషన్ లోను, రేణిగుంట-గూడూరు-రేణిగుంటల మధ్య తిరిగే నెంబర్ 07667/66 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు యల్లకారు రైల్వే స్టేషన్‌లోనూ, బిజాపూర్-రాయచూరు-బిజాపూర్‌ల మధ్య తిరిగే నెంబర్07663/64 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు లింగేరి, యడ్లాపూర్ రైల్వే స్టేషన్లలో ఉన్న స్టాంపింగ్‌లను పునరుద్ధరించారు.


**MUNICIPAL CORPORATION::TIRUAPTI**

TheCommissioner,MunicipalCorporation,TirupatiinvitesTenderon e-Procurement platform from the "eligible contractors" for the following Works,

| IFB No | Name of the work | No of Works | ECV amount In Rupees in lakhs |
|---|---|---|---|
| IFB No.IFB.No 135 to 145/GGMP/GEN/ 23-24/To, Date:-05-2023 | Replacement of Damaged CC Drain CC Road, Providing GI Line and Replacement of Existing damaged UGD Sewer Pipeline,Drilling of Bore well | 11 Works | 101.93 |
| **Total** | | **11 Works** | **101.93** |

* For particulars please contact Municipal Engineer during office working hours(or) see e-Procurement market place : https : // tender.apeprocurement.gov.in

Sd/-
Commissioner
Municipal Corporation, Tirupati.

వార్త

మనిషి తన చిత్తంలోని ప్రవృత్తులను నియంత్రించుకొని, తన వశంలో ఉంచుకోవడమే యోగం.

-పతంజలి

# చట్టం చుట్టమైతే అరాచకమే!

కుల, మత,వర్గ,లింగ విభేదాల్లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన పెద్దలు.ఎంతో వ్యయప్రయాసాలకు ఓర్చిసుదీర్ఘ చర్చలు, అధ్యయనాల అనంతరం రూపొందించిన మన రాజ్యాంగాన్ని నిష్పక్షపాతంగా అమలుచేస్తారనిఆశించారు. కానీ దురదృష్టవశాత్తు వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేయాల్సిన కొందరు అధికారులు,రాజకీయనేతలు ఒత్తిడికి లొంగో, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని ఆనాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది మంది కరుడుగట్టిన నేరస్తులు,ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్ కాలర్ నేరస్తులు మద్యం సేవించి పగలురాత్రి అనకుండా రోడ్లపైకి వచ్చి ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతూ అమాయకులను బలి తీసుకుంటున్న కిరాతకులు ఎందరో శిక్షలనుండి తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తుజరిపి పటిష్టంగా రికార్డులు తయారుచేసి తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల్లో నేరాలను రుజువుచేయడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినతర్వాత కొంతమేరకుశిక్షల శాతం పెరిగినా ఇంకా ఆశించిన స్థాయిలో నేరస్తులకు శిక్షలు పడడంలేదు. ఎందరో కరుడుగట్టిన నేరస్తులు సైతం స్వేచ్ఛగా బయటకు రాగలుగుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావంవల్ల దర్యాప్తు సక్రమంగా నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో కొందరు అధికారులు కేసులు వీగిపోయేలా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇంకొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టులముందు నేరాన్నిరుజువు చేసేందుకు సర్వం సిద్ధం చేసినప్పుడు పాలకులే ఏకంగా కేసులను ఉపసంహరిస్తున్నారు.న్యాయస్థానాల వరకుపోకుండా మోకాలొడ్డుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ప్రభుత్వ చర్యలు సమర్థవంతంగా దర్యాప్తుచేసే అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నది. దీనికితోడు ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలు కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారులవాదన కూడా సమంజసమే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చట్టాలకు ఎన్నోసవరణలు చేశాం, చేసుకుంటూనే ఉన్నాం. కానీ ఐపిసి,సిఆర్‌పిసి చట్టాల విషయంలో సమగ్రంగా అధ్యయనం చేసి నేటి పరిస్థితులకు అనుగుణంగా తీర్చిదిద్దలేకపోతున్నారు. అప్పుడప్పుడు సమీక్షలు,చర్యలు జరుగుతూనే ఉన్నాయి. అయితే ఉన్న చట్టాలను, నిబంధనలను ఏ మేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక, పేద అని తేడాలేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించ గలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసుస్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆర్థిక, అంగ,రాజకీయ బలం ఉంటే ఎలాంటి నేరాల నుంచి అయినా తప్పించుకోవచ్చనే నమ్మకం రానురాను పెరిగిపోతుండడం దురదృష్టకరం.అందుకే పట్టపగలు వందలాది మంది ప్రజలు చూస్తుండగా హత్యలు చేయడానికి వెనుకాడడంలేదు. దేశవ్యాప్తంగా ఇలాంటి నేరాలకు అదుపు లేకుండాపోతున్నది.మరొకపక్క మాదకద్రవ్యాల వ్యాపారం ఊహించని విధంగా విస్తరించిపోతున్నది. ఈ మాదక ద్రవ్యాల వినియోగంలో ముఖ్యంగా యువతలో నేరస్వభావం పెరిగిపోతున్నది. హత్యలకు,అత్యాచారాలకు అంతే లేకుండాపోతున్నది. అసలు ఆ మత్తులోవారు ఏంచేస్తున్నారో వారికే తెలియడం లేదు. అలాని ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. కేసులు పెడుతున్నారు.అరెస్టులు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. ఇవి ఆగడం లేదు. జైళ్లకు వెళ్లినవారు తిరిగి వచ్చి రెట్టింపు స్థాయిలో అదే వ్యాపారం చేస్తున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ మాదకద్రవ్యాలు, గంజాయి పట్టుబడుతున్నదంటే ఏస్థాయిలో జరుగుతున్నదో అర్థంచేసుకోవచ్చు.ఇక గంజాయి సాగు యేడాదియేడాదికి విస్తరించిపోతున్నది.అసలు గంజాయి సాగుచేయకూడదనే విషయం తమకు తెలియదని,ఈ ఒక్కసారి తాముచేసిన గంజాయి పంటను ధ్వంసం చేయవద్దని ఎక్సైజ్ అధికారులపై గిరిజనులు తిరగబడుతున్న సంఘటనలు విస్మయం కలిగిస్తున్నాయి. ఆ అమాయకగిరిజనులు పాత్రధారులే. వారి వెనుక ఉన్న సూత్రధారులను బయటకు లాగలేకపోతున్నారు.చట్టంలో ఉన్న లోపాలే ఉపయోగ పడుతున్నాయనే వాదనను కొట్టివేయలేం.ఇక దేశంలో అనేక భోగస్ ఫైనాన్స్‌కంపెనీలు, చిట్‌ఫండ్‌లుపెట్టి కోట్లాది రూపాయలు అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయంచేసేవారు లేక బాధితులవేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడాఉన్నాయి. దేశవ్యాప్తంగా గతపదేళ్లలో ఎన్నివేలకోట్లరూపాయలు ఫైనాన్స్ కంపెనీలు ప్రజలను మోసంచేసి దోచుకున్నాయో లెక్కకు అందదు.ఇందులో రికవరీమాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతంమందిపై కూడా చర్యలుతీసుకున్న దాఖలాలు లేవు.ఇరవైఐదు లక్షలరూపాయల నుండి ఐదారు వందల కోట్లరూపాయలవరకు మోసంచేసిన ఫైనాన్స్ కంపెనీల యాజమాన్యాలపై చర్యలుతీసుకోవడంలో, నిందితులను పట్టుకొని న్యాయస్థానాలముందు నిలబెట్టి నేరాన్ని రుజువుచేసి బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారు.నేరాలు పెరుగుతున్నా ఆస్థాయిలో నేరస్తులకు శిక్షలుపడడం లేదనే విషయం రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. నేరాలకు పాల్పడితే ఎంతటిపెద్దవారైనా శిక్షలనుంచి తప్పించుకోలేని పరిస్థితులను కల్పించాలి.అటు డబ్బుకానీ, ఇటు పలుకుబడికానీ, రాజకీయ అండకానీ తమను రక్షించలేవనే భయం కలిగిన నాడే నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.

వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే, పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.



హెర్బర్ట్ హూవర్

అణుయుద్ధంలో విజయం సాధించాలంటే ఒక్కటే మార్గం. అసలు యుద్ధమే ఆరంభం కాకుండా చూడాలి.



బ్రాడ్లీ ఓమర్ నెల్సన్

## ప్రజావాక్కు



### ఆర్‌టిసి పరిస్థితి ఆగమేనా?

తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ మనుగడ ప్రశ్నార్థకమేనా. పదేళ్ల సొంత రాష్ట్రంలో సంస్థకి ఒరిగింది ఏమిటి? ఆర్‌టిసి కార్మికుల పాత్ర లేనిదే తెలంగాణ కల సాకారం అయ్యేదా అంటే ఉద్యమంలో పాల్గొన్న గడ్డిపోసని అడిగినా నిజం నిప్పులా చెప్తుంది. ఆర్‌టిసి కార్మికుల సమ్మెతోనే కదా ప్రజాజీవనం స్తంభించింది, కేంద్రానికి కనువిప్పు కలిగింది. ఉద్యమం తారాస్థాయికి చేరుకుంది. మరి ప్రభుత్వానికి ఎందుకు కనువిప్పు కలగడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తాఅన్నమాట మర్చిపోయినట్టున్నారు అధికారులు. 2015లో ఇచ్చిన 44 శాతం ఫిట్మెంట్‌ను ఇంకెన్ని రోజులు సాకుగా చూపిస్తారు. నాలుగేళ్లకు ఒకసారి జరగాల్సిన వేతన సవరణ ఎందుకు అమల్లోకి రావట్లేదు. రెండు పిఆర్‌సిలు బాకీపడి ఉన్నాయి. వాటి కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న కార్మికులగోడుప్రభుత్వాలకు అర్థమయ్యేదెలా? యూనియన్లను నిర్వీర్యం చేసి వెల్ఫేర్ కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేసిందన్నది వాస్తవమనే చెప్పాలి.

-శ్రీకాంత్ చెర్వుగట్టు, తిరుపతి

### బిజెపితో ప్యాకేజీ అనగలరా?

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని తెలుగుదేశం పార్టీతో పొత్తుకు సిద్ధపడుతున్న జనసేనఅధినేత చంద్రబాబుకు అమ్ముడుపోయారని, ప్యాకేజీ స్టార్ అని వైకాపా నేతలు వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నారు.మరి జనసేన ఇప్పటికే బిజెపితో కలిసి ప్రయాణం చేస్తున్నవైనం అందరికీతెలుసు. ఈ వైకాపా నేతలు పవన్‌కళ్యాణ్ బిజెపికి అమ్ముడుపోయాడని వ్యాఖ్యానించగలరా? ముఖ్యమంత్రి గారు తరచూ కేంద్రహోంమంత్రిగారిని కలవడం ఎందుకో ప్రజలకు తెలియదా? విపక్షాలు ఏకమైతే తమకు ఓటమి తప్పదన్న భయంతో వైకాపా దిగజారుడు విమర్శలకు తెరతీసింది. ప్రజాబలం లేనప్పుడు సర్దుబాట్లు తప్పవు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మహా విషాదం మళ్లీ జరగరాదు

ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొనడం పెను ప్రమాదంలో 275 మందిమృతి చెందడం, 900మంది గాయాలపాలవ్వడం తీవ్ర విషాదకరం. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న పెద్ద వ్యవస్థలో ఇలాంటిఘోరం చోటు చేసుకోవడం అనూహ్యం. ఈ దశాబ్దకాలంలో జరిగిన రైలు ప్రమాదాల్లో ఇదే తీవ్రమైనది. ఈ దుర్ఘటన వెనుక మానవ తప్పిదమా, కుట్రఫలితమా అన్నది తేల్చడానికి ప్రభుత్వం ఎంక్వయిరీ వేసింది. కారణమేదైనా ఒక భద్రతా వైఫల్యం ఖరీదు 275 మంది ప్రాణాలు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### టోల్ పన్నుల పెంపు!

దేశంలో రోడ్లు నిర్మించినందుకు తిరిగి రావలసిన పెట్టుబడిని లాభంతో సహా రాబట్టుకోవడానికి టోల్ పన్నులను వసూలు చేసే విధానంలో భాగంగా వాహనాల నుండి టోల్ పన్ను వసూలు చేస్తున్నాయి. అయితే ఈ జులై నుండి దేశంలో అన్ని టోల్‌ప్లాజాలరుసుము 20శాతం పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం అసమంజసంగా వుంది. ఇందువలన అన్ని వాహన సర్వీసుల ధరలుపెరిగి పేద,మధ్య తరగతిప్రజలపై ఆర్థికభారం పడుతుంది. వాస్తవానికి రోడ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస్ పేరుతో ప్రతిలీటర్ పెట్రోల్‌పైన రూ.5, ప్రతి లీటరు డీజిల్‌పైన రూ.2 అదనంగా వసూలు చేస్తున్నారు. మౌలిక వసతుల అభివృద్ధి సెస్ వసూలు చేసిన తర్వాత మరలా టోల్‌పన్ను వసూలు చేయడం ఏ విధంగా న్యాయమో అర్థంకావడం లేదు. ఎన్ని సంవత్సరాలు లాభంతో కూడిన పెట్టుబడిని టోల్ పన్ను ద్వారా తిరిగి వసూలు చేసుకోవాలి అన్న అంచనా వేసి టోల్ ఛార్జీలు నిర్ణయించాలి. నిర్దిష్ట కాలపరిమితి తర్వాత టోల్‌పన్ను వసూళ్లను నిలిపివేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆదేశాలతో సరి?

ఇక నుంచి ప్రతి సంవత్సరం మూడు నెలలు భూసార పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రిగారు మూడునెలల క్రితం ఆదేశించారు.అయినా రాష్ట్రంలో ఎక్కడా భూసార పరీక్షలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. ఈభూసార పరీక్షలు గత ప్రభుత్వంలో యేటా క్రమంతప్పకుండా నిర్వహించేవారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వాస్తవం చెప్పాలంటే గత నాలుగు సంవత్సరాల నుంచి నామమాత్రంగా కూడా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. సిబ్బందికొరత, ప్రయోగశాలల్లో సదుపాయాలు మృగ్యం.ఇవేమీ సమీక్షించకుండా ఊరికే ఆదేశాలు ఇస్తే ప్రయోజనం లేదు. అధికారులు ముఖ్యమంత్రి మెప్పు కోసం లెక్కలుచెప్పడంతప్పవాస్తవాలు భిన్నంగా ఉంటున్నాయి.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### ఎన్నికల వాడావిడి

రాష్ట్రంలో ఎన్నికలు ఇప్పుడే అన్నట్లుగా ఎన్నికల వేడి, వాతావరణం ఊపందుకుంటున్నాయి. రాష్ట్రరాజకీయ పార్టీ అధ్యక్షులు వారి వారి పార్టీలలో అభ్యర్థుల ఎంపిక కోసం వివిధ రకాలైన సర్వేలునిర్వహించడం జరుగుతుంది. రాబోయే ఎన్నికల కోసం పార్టీ తరపున అభ్యర్థి నిలబెట్టడం కోసం ప్రజల అభిప్రాయం కార్యకర్తల సూచనలు, సలహాలు, అభ్యర్థి సెలక్షన్ కోసం పార్టీ ముఖ్య నాయకులు అధిష్టానం ఆశీర్వాదం కోసం పేర్లుపంపడం జరుగుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పోషకాహారలోపం వ్యాధులకు మూలం!

**పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడీ ఆహారభద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజా స్వామ్యవ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవడంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలోవాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకుపోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి,మాటల్లోకాకుండా ఆచరణతో కూడిన ఆహారభద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు, జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.**



రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని మొట్టమొదటి సారిగా 2019లో ఘనంగా జరుపుకున్నారు. 'ది ఫ్యూచర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ' అనే నినాదంతో జెనీవాలో అడిస్ అబాబా కాన్ఫరెన్స్‌లో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలంటూ పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆహార భద్రతపై మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ యేడాది కూడా ఈ దినోత్సవాన్ని సరికొత్త థీమ్‌తో ఘనంగా నిర్వహించనున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. ఆహార భద్రత అనేది ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారులు మధ్య భాగస్వామ్య బాధ్యత. అంతేకాదు మనం తీసుకునే ఆహారం సురక్షితమైనదేనా అని నిర్ధారించడంలో రైతు నుంచి కూలివరకు ప్రతిఒక్కరి పాత్ర ఉంది. ఆహార భద్రత కోసం తగు చర్యలు తీసుకునేలా ప్రపంచ దేశాలను ప్రోత్సహించడం, ఆహార కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చూడడం, ప్రజలు రకరకాల వ్యాధులను ఎదుర్కొనేలా వారికి పౌష్టికరమైన ఆహారం అందుబాటులో ఉండేలా చేయడం వంటివి తమ ప్రధాన ఎజెండాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంది. ఈ రోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషంచాలు. కానీ ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృథా చేస్తారు. దీనికి సంబంధించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం జరుపుకుంటారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బుసంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఎసి గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా కడుపు నింపుకోవడానికి కోటి విద్యలు కూటి కొరకే అని మనపెద్దలు ఎప్పుడో చెప్పారు.ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటిస్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకంటే ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగుతామనో, లావు అయిపోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండిలేక అవస్థలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురు కుంటున్న వారు చాలా మంది ఉన్నారు. అలాగే వ్యాధులబారిన పడకుండా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ఆహారం కలుషితమయ్యేందుకు, తద్వారా అనారోగ్యం కలిగేందుకు బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవులు కారణం. అధిక మోతాదులో వాడే రసాయనిక ఎరువులు, నిల్వ చేసేందుకు, రుచి కల్పించేందుకు ఉపయోగించే రసాయనాలు కూడా చేటు చేసేవే.



ఎలాంటి జబ్బుల బారినపడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి.పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదంపప్పు, వాల్‌నట్స్ వంటివి ప్రతిరోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400 గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది.రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు,చెక్కర, ఉప్పు, వాడకాన్ని చాలా తక్కువ వాడటం ఉత్తమం. 50 శాతం కేలరీలు అందిస్తున్న పంటలు ఎనిమిది రకాలు ఉన్నాయి.బార్లీ,బీన్స్, వేరుశనగ, మొక్కజొన్న, వరి, జొన్న ,గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగంగా చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బాపాలను అలవాటు చేస్తే అప్పటి నుంచే వారిలో పోషకాహారం లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతోపాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడం. ఇలా ఎన్నోకారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటులోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాల వల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 70 శాతం దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోనే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది.భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంటభూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహారధాన్యాలతో విలసిల్లింది.ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, ఎన్నో పంచవర్షప్రణాళికలు ప్రవేశపెట్టినా ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనర్లు కావడానికి ఉపయోగపడ్డాయి తప్ప సగటు మనిషి ఆకలి తీర్చడంలో విఫలమయ్యాయి. దేశస్థూల జాతీయాదాయం చూపిచంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతోపాటు జాతులకు ఆహార భద్రత కల్పించడంలోవిఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడీ ఆహారభద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజా స్వామ్యవ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవడంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలోవాణిజ్య పంటలను ప్రోత్సహించింది.ప్రపంచవేదికల్లో గొప్పలకుపోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి,మాటల్లోకాకుండా ఆచరణతో కూడిన ఆహారభద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు, జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.●

# రైల్వేలో టెక్నాలజీ సరే.. భద్రత కూడా ముఖ్యమే

డి.రాంబాబు

రోడ్డు, రైలు, ఆకాశమార్గం ఈ మూడింటిలో ఏది సేఫ్ జర్నీ అంటే అందరూ రైలు ప్రయాణమే సురక్షితమని చెబుతారు. బొగ్గుతో నడిచే స్థాయి నుంచి బుల్లెట్ వేగంతో దూసుకుపోయే వేగంతో మన దేశ రైల్వేరంగం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంది. టెక్నాలజీలో ఇతర దేశాలతోపాటు సమానంగా ఎదిగినా, ఇదే సమయంలో ప్రయాణికుల భద్రత (సేఫ్టీ)కి ఉన్న ప్రాధాన్యతపై ఇప్పుడు సర్వత్రా సందేహాలు, అనుమానాలు, ఆందోళనలు మొదలవుతున్నాయి. ఎందుకంటే జూన్ 2 శుక్రవారం సాయంత్రం ఒడిశాలో (బాలాసోర్)లో జరిగిన రైలు ప్రమాదం మనదేశ చరిత్రలోనే అత్యంత ప్రమాదకరమని, తీవ్ర విషాద సంఘటనని తెలుస్తోంది. చిన్న ప్రమాదం జరిగితేనే దాని వెనుక ఉన్న కోణాల గురించి ఆలోచనలు, అభిప్రాయాలు రేకెత్తుతాయి.కానీ ఒడిశా రైలు దుర్ఘటనలో మృతుల సంఖ్య 300పైనే ఉండటం కలవరపాటుకు గురిచేస్తోంది.సంఘటనపై రైల్వేశాఖ సమగ్ర దర్యాప్తుజరిపి నివేదికలు తప్పక అందచేస్తోంది. కానీ ఎవరూ తీర్చలేని, పూడ్చలేని భారీ ప్రమాదమనే చెప్పాలి. ఏదేమైనా ఒక చిన్న తప్పిదంవల్లే భారీ ప్రమాదం జరిగిందని చెప్పాలి. టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందిన తరుణంలో ఇటువంటి భారీ నష్టం సంభవించడం ఎవరికీ మింగుడుపడడం లేదు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ మెయిన్ లైన్‌లో సిగ్నల్ ఉండగా, లూప్‌లైన్‌లోకి దూసుకుపోయి ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఆ సమయంలో గూడ్స్ రైలు అక్కడ ఎందుకు ఉంది? గతంలో రైల్వేశాఖ చేసిన ప్రకటనకు ఈ ప్రమాదానికి పొంతనలేదనే చెప్పాలి. ఎందుకంటే ఒకే లైన్‌లో కొంత పరిధిలో పొరపాటును రెండు రైళ్లువస్తే వాటికవే ఆగిపోతాయని గతంలో రైల్వేశాఖా మంత్రి కూడా ప్రకటించారు. కానీ గూడ్స్



ట్రైన్ ఆగివున్న లూప్ లైన్‌లోకి అతివేగంగా వెళ్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఎందుకు వెళ్లింది? ఈ ప్రమాదంలో పక్క ట్రాక్‌పై కోరమండల్ రైలు భోగీలు పడినప్పుడు ఆ ట్రాక్‌పై వస్తున్న బెంగళూరు, హౌరా ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురికావడం వల్ల మరింత నష్టం చేకూరింది. కనీసం హౌరా ఎక్స్‌ప్రెస్ ట్రైన్ రాకుండా నిరోధించడంలో కూడా వ్యవస్థ విఫలమైందా? అనే సందేహాలు వినబడుతున్నాయి. రూ.వందల కోట్ల వ్యయంతో టెక్నాలజీని అభివృద్ధి చేస్తే ఈ ప్రమాదంలో కూడా మృతులు, గాయపడిన వారి సంఖ్య వందల్లోనే ఉండడం విచారకరం. ఏదేమైనా టెక్నాలజీకి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు ప్రయాణీకుల భద్రతకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పాలి. రైలు ప్రయాణీకుల్లో మరింత ఆత్మస్థైర్యం పెరిగేలా, భవిష్యత్‌లో ఇటువంటి దురదృష్టకమైన సంఘటనలు జరగకుండా టెక్నాలజీని వినియోగించుకోవాలని విజ్ఞులు సూచిస్తున్నారు. ఒడిశా ప్రమాదం మానవ తప్పిదమా? కాదా అనేది విచారణలో తేలుతుంది. ఘటన జరిగిన 24 గంటల్లో ప్రధాని మోడీ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించడం వల్ల క్షతగాత్రులకు మరింత మెరైన వైద్యసేవలు జరుగుతాయనే చెప్పాలి. ఇందులో ప్రభుత్వాలు ఎంత పరిహారం బాధిత కుటుంబాలకు ఇచ్చినా పోయిన ప్రాణాలను వెలకట్ట లేం. కాకపోతే రైలు ప్రయాణం సురక్షితమే అనే నమ్మకాన్ని తీసుకువచ్చే టెక్నాలజీ వినియోగంలో ఉండాలన్నది ప్రయాణికుడి అభిప్రాయం. భారతదేశాన్నే కాదు యావత్ ప్రపంచాన్ని కూడా కదిలించిన ఈ సంఘటనలో గాయపడిన బాధితులను ఆదుకోవాలి. ఈ ప్రమాదానికి రాష్ట్ర ప్రభుత్వాలే కాదు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి చనిపోయిన వారందరికీ నష్టపరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి. అదే విధంగా ప్రమాదంలో గాయపడిన వారందరికి వైద్యఖర్చులను ప్రభుత్వమే భరించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆయా రాష్ట్రాల మృతుల బాధితుల కుటుంబాలను ఆదుకోవాలి. ●

# రాజకీయాల్లో చేనేతవర్గాలకు చోటులేదా?



శిరందాసు నాగార్జున రావు

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత వర్గాల ఐక్యతకు తోడు రాజకీయ మార్పుల నేపథ్యంలో ఆ వర్గాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం మూడు లక్షల మంది ప్రత్యక్షంగా, 8 లక్షల మంది పరోక్షంగా చేనేత రంగంపై ఆధార పడి జీవిస్తున్నారు. రాష్ట్రంలో పద్మశాలీయులతోపాటు 19 చేనేత కులాలకు చెందిన వారు 75 లక్షలకుపైగా ఉన్నారు. వ్యవసాయం తరువాత అతి ఎక్కువ మందికి ఉపాధి కల్పించేది చేనేత రంగం. అయినా వారికి చట్టసభలలో తగిన స్థానం కరువైంది. జనాభా ప్రాతిపదికన వారికి కనీసం 20 శాసన సభస్థానాలు దక్కాలి. రాష్ట్రంలోని 175 మంది శాసన సభ్యుల్లో చేనేత కులాల నుంచి ఒక్కరు కూడా లేరు. రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన కులాలవారే పోటీపడడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. శతాబ్దాలుగా చేనేతకు, చేనేత కులాలకు ప్రసిద్ధి చెందిన మంగళగిరి శాసనసభా స్థానం నుంచి కూడా గత ఎన్నికల్లో ఆ రెండు కులాలవారే పోటీపడ్డారు. కర్నూలు నుంచి డాక్టర్ శింగరి సంజీవ్‌కుమార్ ఒక్కరే లోక్‌సభ సభ్యులుగా ఎన్నికయ్యారు. అంటే చేనేత వర్గాలకు ఎంత అన్యాయం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. దానికి ప్రధాన కారణం చేనేత కులాల మధ్య ఐక్యత లేకపోవడం, నాయకత్వం లోపం. ఈ కులాల నుంచి ముఖ్యంగా చేనేత వృత్తికి చెందినవారు ఎమ్మెల్యేలుగా లేకపోవడంతో చేనేతపై అవగాహనలేని ఇతర కులాల వారు చేనేతశాఖా మంత్రులు అవుతున్నారు. అందువల్ల చేనేత రంగం అభివృద్ధి కుంటుపడుతోంది. చేనేత కులాల వారు, చేనేత కార్మికులు ఆర్థికంగా, వృత్తిపరంగా అభివృద్ధి చెందడానికి అవకాశం లేకుండాపోయింది. చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టేవారులేరు. వారి సమస్యలను ఇతర కులాలు, వృత్తులకు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల ద్వారా పరిష్కరించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వీరి సమస్యల పరిష్కారం పట్ల వారు ఆసక్తి చూపించే అవకాశాలు చాలా తక్కువ. చేనేత వృత్తికి సంబంధించిన నూలు, సిల్క్ రంగులు, రసాయనాలు ముడిసరుకులు వంటి వాటి ధరలు, చేనేత ఉత్పత్తులు, అమ్మకాలు ఎగుమతులు, పన్నులు సబ్సిడీలు, సౌకర్యాలు, వంటి సమస్యలు తెలుసుకోవడానికి వారికి సమయం ఉండదు. ఈకారణంగా కూడా చేనేత సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. ఈ రంగం నుంచి రాజకీయంగా నాయకత్వం లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అతి కొద్దిమంది మాత్రమే ఈ రంగం నుంచి రాజకీయంగా ఎదిగారు. రాజకీయ, అధికార భాగస్వామ్యం కోసం చేనేత వర్గాల బలం ఇంకా పెరగవలసి ఉంది. ఆ విషయాన్ని చేనేత కులాలు గుర్తించాయి. అందరినీ ఏకం చేసి ఒక్కతాటిపైకి తీసుకురావడానికి చేనేత సంఘాలు ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్రంలో పద్మశాలి, దేవాంగ, జాంద్ర, పట్టుశాలి, సాలి, స్వకులశాలి, కురిమిసెట్టిశాలి, సేనాపతులు, కైకాల, కర్ణభక్తులు, తొగలశలీలు,



తొగుల వీరక్షత్రియ, కరికాల భక్తులు, సాధనాసూరులు, అచ్చుకట్లవాళ్లు, దూదేకుల , కైనాల, కుర్ని, ఖత్రి, నీలి, నీలకంఠి, కోష్టి, నక్కల, పట్కార్, కైకోలన్, సెంగుండం, సెంగుంతర్, సాలివన్, నెస్సి మొదలైన దాదాపు 19కులాల వారు ఉన్నారు. ఈ కులాల్లో అధిక కులాలు అత్యంత వెనుకబడిన కులాల జాబితాలో ఉన్నాయి. కొన్నికులాల వారి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. రాజకీయ నాయకులు పెద్దగా వారిపట్ల దయచూపరు. కొంత మంది ఉన్నతాధికారులు వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంటారు. చేనేత నేతలు ప్రగడ కోటయ్య, దామర్ల రమాకాంతరావు, కొండాలక్ష్మణ్ బాపూజీ, పుచ్చల సత్యనారాయణ, గోలి వీరాంజనేయులు వంట వారి తర్వాత ఈ రంగం కోసం పోరాడే నేతలు తగ్గిపోయారు. ఎపిలో ప్రస్తుతం ఉన్న నేతలలో కొందరికి చేనేత రంగంతో నేరుగా సంబంధం లేదు. ముఖ్యంగా చేనేత వృత్తి, కార్మికుల సమస్యల పట్ల అవగాహన కలిగిన, పోరాట సామర్థ్యం కలిగినవారు తక్కువ మంది ఉన్నారు. చేనేత వర్గాల తరపున బలంగా పోరాడే వారిసంఖ్య ఇంకా పెరగవలసి అవసరం ఉంది. చేనేత వర్గాల నుంచి ఒక్కరు కూడా ప్రజాప్రతినిధిగా గెలవకపోతే ఏ ప్రభుత్వంలో కూడా మంత్రి పదవి ఇచ్చే అవకాశం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా చేయగలిగింది ఏమీలేదు. చేనేత కులాల వారికి పరిస్థితి పూర్తిగా అర్థమైంది. తమ కులాల నుంచి శాసనసభ్యులను గెలిపించుకోకపోతే పరిస్థితి ఇంకా దిగజారుతుందని వారు గ్రహించారు. ఈ నేపథ్యంలో చేనేత కుల సంఘాలు పునరేకీకరణ అవసరాన్ని గుర్తించాయి. గతంలో క్రియాశీలకంగా ఉన్న వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్‌తోపాటు ఇతర చేనేత కుల సంఘాలను బలోపేతం చేయడం ద్వారా రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలని తీర్మానించారు. అన్నిచేనేత కులాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి రాజకీయ అధికారంలో భాగం చేజిక్కించుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. రాష్ట్రంలోని దాదాపు 35 చేనేత సంఘాలను కలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి తోడు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపార్టీలు వైసీపీ, టిడిపి కూడా చేనేత వర్గాలను, వారి ఓట్ల శాతాన్ని గుర్తించాయి. దాంతో గత ఎన్నికల్లో వైసిపి టికెట్ కేటాయించడంతో డాక్టర్ శింగరి సంజీవ్ కుమార్ కర్నూలు నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. మురుగుడు హనుమంతరావు, పోతుల సునీతలను వైసీపీ శాసనమండలి సభ్యులుగా చేసింది. అలాగే చిల్లపల్లి మోహనరావుని, ఆ తర్వాత గంజి చిరంజీవిని ఆప్కో ఛైర్మన్లుగా చేసింది.మరోపక్క పంచుమర్తి అనురాధను శాసనమండలి సభ్యురాలిగా టిడిపి గెలిపించుకుంది. రాష్ట్రంలో 45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపు, ఓటములు నిర్ణయించగల స్థితిలో చేనేత కులాల వారు ఉన్నారు. ఈ పరిస్థితులను గమనించి 2024 ఎన్నికల్లో ఇరుపార్టీలు పోటీపడి మరీ చేనేత వర్గాలకు టికెట్లు ఇచ్చే అవకాశంఉంది. ఎవరికి వారు చేనేత వర్గాలను తమవైపునకు తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా ఎదగాలన్న ప్రయత్నంలో చేనేత కులాలవారు ఉన్నారు. కాగా 15 శాసనసభ, 5 లోక్‌సభ స్థానాలను కేటాయించాలని వారు రాజకీయపార్టీలను డిమాండ్ చేయాలని నిర్ణయించుకుంటున్నట్లు తెలుస్తోంది. చేనేత వర్గాలు, కులాలు, సంఘాల ఐక్యతను కొనసాగిస్తూ, ఎన్నికలలో పోటీ చేసే చేనేత కులాల వారికి పార్టీలతో సంబంధం లేకుండా సంపూర్ణ మద్దతు పలకడానికి, ఆర్థికసహాయం అందించడానికి కూడా ఆయా సంఘాలు సిద్ధంగా ఉన్నాయి. ●

# అంగరంగ వైభవంగా అంకాలమ్మ తల్లి ఊరేగింపు



**కోరుకొండ జూన్ 6 (ప్రభాతవార్త):** కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో అంగరంగ వైభవంగా మాతృశ్రీ అంకాలమ్మ జాతర మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగానే తల్లిని ప్రత్యేక రథంపై ఊరేగింపుగా గ్రామమంతా వివిధ రూపాల వేషధారణలతో, భాజా భజంత్రీలతో, గ్రామమంతా ఊరేగించారు. ఈ జాతర మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీ సభ్యులు కోడూరి సత్తిరెడ్డి, పసుపులేటి బుల్లియ్యనాయుడు, పలువురు సభ్యుల ఆధ్వర్యంలో ఈ జాతర మహోత్సవాలను నిర్వహించారు. ఈ జాతర మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల భక్తులు పాల్గొని ఊరేగింపు విజయవంతం చేశారు. నేడు ఆలయ ఆవరణలో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# స్పందించిన సిఎం వైఎస్ జగన్ చిన్నారి వైద్య చికిత్సకు హామీ



**రాజమహేంద్రవరం బ్యూరో జూన్ 6, (ప్రభాత వార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలన నిమిత్తం వచ్చిన సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ఈ నేపథ్యంలో కొవ్వూరు మండలం ఔరంగాబాద్ గ్రామానికి చెందిన పాక నాగ వెంకట అపర్ణ తన ఏడు నెలల కుమార్తె నిస్సి ఆరాధ్య కిడ్నీ సంబంధిత క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న విషయం తెలిపి ఆదుకోవాలని అర్జీని అందచేశారు. బేబీ నిస్సి అనారోగ్య పరిస్థితి తెలుసుకుని చలించి పోయిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి తక్షణ ఆర్థిక సహాయం అందించి, తగిన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంలో ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని సిఎం భరోసా నివ్వడం జరిగింది.

# చట్టానికి తూట్లు అక్రమ మట్టి తవ్వకాలు

## అనుమతులు లేవంటున్న అధికారులు

**సీతానగరం జూన్ 6 (ప్రభాత వార్త):** కొండలను గుండ చేస్తున్నారు, చెరువులను పిండేస్తున్నారు, అధికారులతోనూ అనుమతులతో పని లేదంటున్నారు ఇది మండలంలో అక్రమ రవాణాపై ప్రస్తుత పరిస్థితి. మండలంలో చెరువుల్లో పూడికతీత పేరుతో అక్రమ మట్టి రవాణా యథేచ్ఛగా సాగుతుంది. ఏ విధమైన అనుమతులు లేవని ఇరిగేషన్ అధికారులు చెబుతున్న అక్రమ మట్టితోలకాలపై సంబంధిత శాఖలు నియంత్రణ కోల్పోయాయి. కేవలం పంట పొలాల్లో పల్లపు ప్రాంతాలను చదును చేసుకోవడానికి మాత్రమే వినియోగించాల్సిన చెరువు మట్టి పక్కదారి పడుతుంది. నిబంధనలను తుంగలో తొక్కి కిలోమీటర్ల కొద్ది దూరంలో ఉన్న గ్రామాలకు ట్రాక్టర్ల పైన లారీల పైన తరలించి దూరాన్ని బట్టి ధరలు నిర్ణయించి వందలాది ట్రాక్టర్లతో రియల్ ఎస్టేట్ స్థలాలను నింపుకొంటూ కొందరు కోట్లు కూడ పెడుతున్నారు. అధికార పార్టీ అనుయాయులు చెప్పుకుంటున్న కొందరు అక్రమ మట్టి వ్యాపారంలో చక్రం తిప్పు తున్నారు. వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. చెరువు మట్టి తరలించాలంటే అనేక నిబంధనలు రెవెన్యూ ఇరిగేషన్ శాఖల నుంచీ అనుమతులు తీసుకోవాల్సి ఉన్న సందర్భంలో అనుమతులు లేకుండా వారాల తరబడి మట్టిని తరలిస్తున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదనేది ప్రశ్నార్థకంగా మారింది. నామమాత్రపు అనుమతులు తీసుకుని వందల రెట్లు మట్టిని తర లించికుపోయిన సందర్భాలు అనేకం ఉన్నప్పటికీ కనీస అనుమతులు కూడా లేకుండా చెరువులలో మట్టిని తరలిస్తున్న సందర్భం మండలంలో చీపురుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి సంబంధించి సర్వేనెంబర్ 18 లో 21.77 ఎకరాల విస్తీర్ణంలో చవ్వాకుల వారి చెరువు ఉంది. ఈ చెరువులో గత పది రోజులుగా అక్రమ రవాణా పగలనక రాత్రనక ట్రాక్టర్ మట్టి 2వేల రూపాయలకు అమ్ముతున్నారు. మండలంలో అధికార పార్టీ నాయకులు చెరువుల్లో మట్టిని తరలించే సమర్థత కల వ్యక్తులు ఉన్నప్పటికీ వారికి ఏమాత్రం అవకాశం లేకుండా నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులు మట్టి తరలింపుల్లో చక్రం తిప్పడం వల్ల అధికార పార్టీలో ఒక వర్గం కొంత నిరుత్సాహాన్ని వెల్లగక్కుతుంది. ఈ పరిస్థితులు కొంతవరకు పార్టీకి ఇబ్బందులు కలిగిస్తాయేమోనని ద్వితీయ శ్రేణి నాయకత్వం గుసగుసలాడు కుంటూన్నారు. అవేమీ పట్టకుండా తమకు దోచినంత దోచుకో అన్న చందంగా తమ పని తాము చేసుకు పోతున్నారు. దీనికితోడు చవాకుల వారి చెరువు ఇప్పటికే అనేక ఎకరాలు ఆక్రమణలకు గురై చిక్కిపోయిన కూడా పట్టించుకోని యంత్రాంగం అక్రమ రవాణాపై ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని పలువురు కోరుతున్నారు.



# ఘనంగా మల్లాడి 60వ జన్మదిన వేడుకలు



**యానం జూన్ 6, (ప్రభాత వార్త):** యానం నియోజకవర్గం యానం మాజీ మంత్రి పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు 60వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుదుచ్చేరి సీఎం రంగస్వామి, మంత్రివర్గ సభ్యులు, టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ఫోన్లో శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎర్ర గార్డెన్లో ఆయన నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలకు అమలాపురం ఎంపీ చింత అనురాధ, ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్, ముమ్మిడివరం మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పితాని బాలకృష్ణ స్వయంగా పాల్గొని శుభాకాం క్షలు తెలియజేశారు. యానం పరిపాలన అధికారి మునిస్వామి, సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం, యానం ప్రాంత ఉద్యోగులు, యానం ప్రాంతం ప్రజలు మరియు పరిసర ప్రాంతల ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలవరం ప్రాజెక్టు నిధులను సక్రమంగా వినియోగించాలి



**జగ్గంపేట జూన్ 6 (ప్రభాత వార్త):** కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి ఇచ్చిన 12 వేల కోట్లను జగన్ ప్రభుత్వం సక్రమంగా ఖర్చు చేయాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ డిమాండ్ మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను పోలవరం ప్రాజెక్టుకు సక్రమంగా ఖర్చు చేస్తుందన్న నమ్మకం లేదన్నారు. కేంద్రం జోక్యం చేసుకుని నిధులు దారి మళ్లించకుండా నిబంధనలు పెట్టాలని జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చే పంచాయితీ నిధులను దారి మళ్ళించారని అలానే వీటిని అదేవిధంగా చేస్తారనే అనుమానంగా ఉందన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని కేంద్రం నిబంధన పెట్టాలన్నారు. పోలవరం పూర్తిస్థాయి ప్రాజెక్ట్‌గా నిర్మాణం చేపట్టాలన్నారు. లేకుంటే ప్రజా ఉద్యమానికి సిద్ధం అవ్వాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఎస్ వి యస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం కొత్త కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్లుకు నిధులు, విధులు అధికారాలను ఇవ్వాలి

## - ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం,పంచాయతీరాజ్ ఛాంబర్ డిమాండ్



**కాకినాడ సిటీ, జూన్ 6,(ప్రభాతవార్త):** సర్పంచ్లుకు నిధులు, విధులు అధికారాలను, సర్పంచులకు, ఎంపీటీసీ లకు 15 వేలు, ఎంపీపీ లకు, జడ్పిటిసిలకు 30వేలు గౌరవ వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్. డిమాండ్ చేసారు.ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం,పంచాయతీరాజ్ ఛాంబర్ ఆదేశానుసారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సత్కళావాహిని ఫంక్షన్ హాల్ నందు బుధవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచుల సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా వై.వి.బి. రాజేంద్రప్రసాద్,వానపల్లి లక్ష్మీ ముత్యాలరావులు

(మిగతా 8లో)

# రైల్వే కౌంటర్ తొలగింపు పై అధికారులకు వినతి

## - వారం రోజులు గడువు ఇచ్చిన రైల్వే అధికారులు

## - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్



**అమలాపురం బ్యూరో జూన్ 6 (ప్రభాతవార్త):** అమలాపురంలో రైల్వే కౌంటర్ తొలగింపు విషయమై విజయవాడ రైల్వే ఆఫీసులో సీనియర్ డీసీఎం వి రాంబాబు, డిఆర్ఎం ఎస్ మోహన్‌ని కలిసి వినతిపత్రం అందించగా తక్షణం స్పందించి వారంరోజులు గడువు ఇచ్చినట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు క్రితం మున్సిపల్ రెంటు బాగా తక్కువగా ఉండేదని ఇప్పుడురెంటు మూడు ఇంతలు రెంటు పెరిగిందని గత మూడు నాలుగు సార్లు మేము రెంటు తగ్గించమని రిక్వెస్ట్ చేశామని కానీ మున్సిపల్ అధికారులు స్పందించలేదని దానివలన మార్పు చేయవలసి వస్తుందని దగ్గరలో ఉన్న యానం రైల్వే కౌంటర్‌కి అక్కడ రెంటు జీరో మెయింటినెన్స్ ఉన్నదని అందువలన అక్కడ కొనసాగుతుందని రైల్వే అధికారులు తెలిపారన్నారు. ఇక్కడ కూడా అలాగే మాకు జీరో మెయింటినెన్స్ ఏర్పాటు చేస్తే ఆఫీస్ కంటిన్యూ చేస్తామని అధికారులు చెప్పారని ప్రభాకర్ అన్నారు. అధికారులతో మాట్లాడుతూ ప్రధానంగా అమలా పురం జిల్లా హెడ్ క్వార్టర్ అని ఇక్కడ 22 మండలాలు 315 గ్రామాలు ఆధారపడి ఉన్నాయని రైల్వే బుకింగ్‌కి ఇక్కడ ప్రజలు రాజమండ్రి వెళ్ళవలసి వస్తుందని అది దృష్టిలో పెట్టుకుని స్వర్గీయ మాజీ లోక్సభ స్పీకర్ జిఎంసి బాలయోగి ప్రజల సౌకర్యార్థం ఇక్కడ రైల్వే కౌంటర్ వచ్చేలాగా కృషి చేశారని దానిని మీరు తొలగిస్తే రైల్వే ప్రయాణికులు చాలా ఇబ్బందులు గురవుతారని పైగా తపాలా ఆఫీస్‌కి శనివారం ఆదివారం సెలవు దినాలని దానివలన చాలా ఇబ్బందులకు గురవుతారని మీరు చెప్పే ఈ సమస్యను నేను మున్సిపల్ అధికారులకు దృష్టికి తీసుకెళ్లి మీరు కోరే విధంగా జరిగే విధంగా కృషి చేస్తానని తాత్కాలికంగా ఈ నిర్ణయాన్ని వాయిదా వేసుకుని ప్రజలు ఇబ్బందులు గురికాకుండా చూడాలని ప్రభాకర్ అధికారులను కోరానన్నారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ తక్షణం స్పందిస్తుందని ప్రభాకర్ అన్నారు.

# జిల్లాలో 243 మంది మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ మంజూరు

## -ప్రభుత్వం కల్పిస్తున్న జర్నలిస్టుల ఆరోగ్య బీమాను సద్వినియోగం చేసుకోండి: జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత



**రాజమహేంద్రవరం, జూన్ 6, (ప్రభాత వార్త):** తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన తొలి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి కమిటీ ఆమోదంతో జిల్లాలో అర్హత కలిగిన మీడియా ప్రతినిధులకు 2023, 2024 సంవత్సరాలకు తొలి విడతలో 243 మందికి అక్రిడే షన్లు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ డా.కే.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టరు వారి ఛాంబరులో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరు మాధవీలత మాట్లాడుతూ జీవో నెం. 38లో పేర్కొన్న మార్గదర్శకాలు ప్రకారం తొలి విడతలో దరఖాస్తు చేసుకున్న వారిలో తొలి విడతలో 243 మందికి అక్రిడిటేషన్ కొరకు సిఫార్సు చేయడం జరిగిందన్నారు. తదనుగుణంగా వారికి త్వరలో కార్డును జారీ చేస్తామన్నారు. (మిగతా 6లో)

# ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం



**ఆత్రేయపురం, జూన్ 6, (ప్రభాత వార్త):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ మ్యాజిక్ హౌస్ లో వృద్ధులకు ఇంగ్లాండ్ రిజిస్టర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరంలో పాలకొల్లు విక్టర్ బాబు మెమోరియల్ ఫిజియోథెరపీ హాస్పిటల్ అధినేత సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ జాన్ ఫెర్నాండెజ్ ముఖ్యఅతిథిగా హాజరై వృద్ధులకు వేసవిలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వారి చేత ప్రత్యేక ఎక్సర్సైజులు చేయించారు. అనంతరం ఇంగ్లాండ్ రిజిస్టర్ ఫిజియోథెరపిస్ట్‌గా హెచ్సిపిసి గుర్తింపు పొంది ఇంగ్లాండ్ బయలుదేరిన ఉన్న డాక్టర్ మోహిత్ కృష్ణను ఫెర్నాండెజ్ దంపతులు ఘనంగా సత్కరించారు.

# బడి ఈడు బాలలచే పనులు చేయిస్తే కఠిన చర్యలు : సహాయ కార్మిక కమీషనర్ నాగలక్ష్మి



**అమలాపురం టౌన్, జూన్ 6 (ప్రభాత వార్త):** మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా డా బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాలు ప్రకారం బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన ధ్యేయంగా వివిధ శాఖల సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమలాపురం లో సోమవారం నిర్వహించిన కార్యక్రమం లో భాగంగా సహాయ కార్మిక కమీషనర్ టి.నాగలక్ష్మి తనిఖీ బృందంతో కలిసి హొటల్స్, బేకరీలు, దుకాణాలు తనిఖీలు నిర్వహించి బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కల్పించారు. అయా వ్యాపార సంస్థల్లో పనిచేయుచున్న వారి వివరాలు,వయసు తదితర విషయాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా షాపుల యజమానులతో ఆమె మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, 14 సంవత్సరాలు దాటని పిల్లలు చేత పనులు చేయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, షాపుల యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల జిల్లా అంతా బాల కార్మికుల తనీఖీలు జరుగుతాయని కమీషనర్ నాగ లక్ష్మి పేర్కొన్నారు. ఈ ప్రత్యేక తనీఖీ బృందంలో కార్మిక శాఖ అధికార్లు, ఐసీడీఎస్ అధికార్లు, పోలీస్, విద్యా శాఖ అధికార్లు పాల్గొన్నారు.

# జి జి హెచ్ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.సౌభాగ్యలక్ష్మి



**రాజమహేంద్రవరం బ్యూరో జూన్ 6, (ప్రభాత వార్త):** ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని పూర్తి స్థాయి భోధనా వైద్యాసుపత్రిగా జాతీయ మెడికల్ కమిషన్ గుర్తింపు నేపథ్యంలో మరింత బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో జిజిహెచ్ ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన డా బి. సౌభాగ్యలక్ష్మి కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత జీ జీ హెచ్ వైద్య కళాశాలకు పూర్తి స్థాయి ప్రిన్సిపాల్ డా బి.సౌభాగ్య లక్ష్మి భాధ్యతలు స్వీకరించడం పట్ల అభినందనలు తెలిపారు. నూతనంగా జిల్లా ఏర్పాటు చేసిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య కళాశాల ఏర్పాటు కృషి చేసి, ఏడాది కాల వ్యవధిలో సాకారం చెయ్యడం జరిగిందన్నారు. ఈ ఏడాది 150 మంది వైద్య విద్యార్థులతో తరగతులు నిర్వహించడానికి సిద్దంగా ఉన్నట్లు ప్రిన్సిపల్ సౌభాగ్య లక్ష్మి వివరించారు.

# రైల్వే టికెట్ కౌంటర్‌పై కదలిన నేతలు

## కొనసాగించడానికి చర్యలు చేపడతాం : ఎంపీ చింతా





**అమలాపురం, జూన్ 6, (ప్రభాత వార్త):** అమలాపురం రైల్వే టికెట్ కౌంటర్ ఎత్తివేయాలనే యోచనపై ఎట్టకేలకు నేతలు స్పందించారు. మీడియా పరంగా కొందరు, నేరుగా కొందరు స్పందించడంతో అదికార పక్షంలో కదలిక వచ్చింది. దీనికి తోడు ఈ కౌంటర్ యధావిధిగా కొనసాగించాలని ప్రజలు, అన్ని రాజకీయ పక్షాల వత్తిడి కూడా పెరుగుతుంది. ఈ పరిస్థితుల్లో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు అల్లవరం మండలం మొగళ్లమూరులో పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి అమలాపురం రైల్వే టికెట్ కౌంటర్ కొనసాగించడానికి చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అమలాపురం రైల్వే కౌంటర్లో ప్రతిరోజూ లక్ష రూపాయల వరకూ ఆదాయం వస్తోందని, ఈ కౌంటర్‌లో తీసుకొన్న టికెట్ల ద్వారా సుమారు ప్రతీరోజు 500 మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారని, అలాగే కేన్సర్ పేషెంట్లు, పోలీసు, మిలటరీ మొదలు అంగవైగల్యం కలవారు టిక్కెట్టు రుసుము రాయితీలు పొందుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అమలాపురం రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఎత్తివేసి రాజమండ్రి లేదా కాకినాడ వెళ్ళే పరిస్థితి కల్పించడం వలన ప్రజలు చాలా ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. రెండేళ్లలో అమలాపురం రైల్వే స్టేషన్ వస్తుంది కనుక అప్పటివరకూ అమలాపురం రైల్వే టికెట్ కౌంటర్ కొనసాగించేందుకు చర్యలు చేపట్టాలని ఎంపీని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ చింతా అనురాధ ఈ విషయాన్ని తప్పకుండా సంబంధిత కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఇందులో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజి,మట్టపర్తి మురళికృష్ణ, మట్టపర్తి నాగేంద్ర, డాక్టర్ ఈఆర్ సుబ్రమణ్యం తదితరులు ఎంపీకి వినతి పత్రాన్ని అందజేశారు.

**రైల్వే మంత్రికి, సిఎంకి లేఖ...టీడీపీ నేత హరీష్**

మున్సిపల్ కాప్లెక్స్‌లో వున్న రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ జియం హరీష్ బాలయోగి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు, ముఖ్యమంత్రి జగన్ కు లేఖ రాశారు. తన తండ్రి బాలయోగి కృషి 2001వ సంవత్సరంలో ఈ రిజర్వేషన్ కౌంటర్ ప్రారంభించారని గుర్తు చేశారు. 22 ఏళ్ళుగా సేవలు అందిస్తున్న ఈ రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ను తీసివేయాలని రైల్వే శాఖ అధికారులు నిర్ణయించడంతో రైల్వే ప్రయాణం కోసం ఎదురు చూసే ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. రైల్వే శాఖ అధికారులతో చర్చించి అమలాపురం పట్టణంలో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ యధావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని లేఖలో హరీష్ పేర్కొన్నారు.

**రిజర్వేషన్ కౌంటర్ తీయకుండా మన ప్రయత్నం చేయాలి : కొండ**

మన పక్కన ఉన్న ఫ్రెంచి యానాంలో రైల్వే కౌంటర్‌ని కొనసాగిస్తున్నారని, ఈ కౌంటర్‌కి ఎలాంటి అద్దె కాని, కరెంటు బిల్లు గాని లేకుండా యానం మాజి ఎంఎల్ఏ మల్లాడి కృష్ణా రావు ఏర్పాటు చేసారన్నారు.

అందుకే దానిని తీసేయ్యాలి అనే ప్రస్తావన నేటికి రాలేదని ఇంకా రాదు కూడా అన్నారు. అలాగే మన అమలాపురం లో కూడా ప్రస్తుతం ఉన్న రైల్వే కౌంటర్‌ని తియ్యకుండా కొనసాగించాలంటే యానాంలో వలే ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని కోనసీమ యువ రైల్వే సాధన సమితి తరపున అధ్యక్షుడు ఆజాద్ నాగ సుధా కొండ సూచించారు. ఇందుకు సంబంధించి ఎంపీలు, ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు అమలాపురం మున్సిపాలిటీ పాలకులు అందరూ కలిసి తీర్మానం చేసి రైల్వే జిఎంకి అందచేస్తే ఇది యధావిధిగా కొనసాగే అవకాశం ఉంటుందన్నారు. రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను ఎత్తివేస్తే పోస్ట్ ఆఫీస్‌కి బదిలీ చేయడం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడతారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంటెద్దు బాబి అన్నారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కనుక టికెట్ బుక్ చేసుకునే రైల్వే ప్రయాణికులు చాలా ఇబ్బంది పడతారని అన్నారు.వెంటనే మంత్రి పినిపే విశ్వరూప్, పార్లమెంట్ సభ్యులు చింత అనురాధ కలగజేసుకుని రైల్వే ప్రయాణికులకు ఎంతో ఉప కార పడే ఈ రైల్వే కౌంటర్ తరలింపు ఆపాలని బాబి కోరారు.

# దివ్యాంగ దంపతుల గృహ నిర్మాణానికి యూఏఈ-జనసేన రూ.2 లక్షలు ఆర్థిక సాయం



**అంబాజీపేట, జూన్ 6, (ప్రభాత వార్త):** దివ్యాంగ దంపతులు గృహం నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం అందించిన యూఏఈ-జనసేన పార్టీ సేవలను పలువురు కొనియాడుతున్నారు. మండలంలోని ఇరుసుమండ గ్రామపంచాయతీ పరిధిలోని జగ్గన్నతోట కాలనీకి చిల్లి అంబేద్కర్, బేబీ దివ్యాంగ దంపతులు స్వయంగా నిర్మించుకుంటున్న గృహ నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో గృహ నిర్మాణ పనుల పూర్తి చేసేందుకు యూఏఈ-జనసేన ముందు కొచ్చింది. దుబాయ్ దేశంలో స్థాపించిన యూఏఈ- జనసేన పార్టీ అధ్యక్షులు పెనుమాల జాన్ బాబు తాను స్థాపించిన సంస్థ ద్వారా రూ.2 లక్షల రూపాయలను ఆర్థిక సాయం చేశారు. పి.గన్నవరం నియోజవర్గంలో స్థానికంగా ఉన్న జాన్ బాబు మిత్రబృందం సభ్యులు ఇంటి నిర్మాణ పనులను శరవేగంతో జరిపిస్తున్నారు. జాన్ బాబు మిత్ర బృందం సభ్యులు తోట శ్రీనివాసరావు మాట్లాడుతూ గత, ప్రస్తుత పాలక ప్రభుత్వాలు సొంత గృహం నిర్మించుకునేందుకు సహకరించకపోవడంతో దివ్యాంగ దంపతులు సొంత నిధులతో పునాది వేచి స్లాబ్‌ను నిర్మించుకున్నారని తెలిపారు. గృహం నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు డబ్బు లేని విషయాన్ని జనసేన పార్టీ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. దీంతో యూఏఈ-జనసేన పార్టీ అధ్యక్షులు జాన్ బాబు స్పందించి రూ.2 లక్షల పంపించారని తెలిపారు. యూఏఈ-జనసేన పార్టీ అందించిన రూ.2 లక్షలతో చుట్టూ గోడలు, రెండు గదులు, ఒక వంటగది నిర్మాణం పూర్తవుతుందని ఆయన తెలిపారు. తమ పరిస్థితిని తెలుసుకొని గృహ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ఆర్థిక సాయం అందించిన యూఏఈ-జనసేన పార్టీ వ్యవస్థాపకులు పెనుమాల జాన్ బాబుకు, వారి బృంద సభ్యులకు దివ్యాంగ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట బాబి, యర్రంశెట్టి ఆదినారాయణ, మంచాల నోకేష్, అక్కిశెట్టి ప్రసాద్, బండి మణికంఠ, చిల్లి గోపి, బూసి వరప్రసాద్‌లు పాల్గొన్నారు.

# మహిళా మార్ట్ ద్వారా మెరుగైన ఉపాధి : ఎమ్మెల్యే పొన్నాడ

**ముమ్మిడివరం జూన్ 6 (ప్రభాత వార్త):** మహిళా మార్ట్ ద్వారా వచ్చే ఆదాయంతో ఉపాధితో పాటు మెరుగైన జీవనోపాధి పొందవచ్చని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ముమ్మిడివరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేయూత మహిళ మార్ట్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేయూత, అసరా పథకం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయానికి పొదుపు సంఘాలు మహిళలు మరికొంత నగదు జోడించి ఈ మార్ట్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ మార్ట్‌లకు ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు రిలయన్స్ ఐటిసి హెచ్ యు ఎల్ వంటి కంపెనీలు తక్కువ ధరలకే వస్తువులు సరఫరా చేస్తున్నాయన్నారు. దీంతో వినియోగదారులకు తక్కువ ధరలకే సరుకులు అందించి వారి ఆకర్షించవచ్చు అన్నారు. ముమ్మిడివరం మహిళా మార్పును రాష్ట్రంలోనే అధిక లాభాలు సాధించే మహిళా మార్పుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ ఎంపీపీ కోలా గంగా భవాని నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ హితకారిణి సమాజ్ చైర్మన్ కాశి బాలముని కుమారి జడ్పీటీసీలు కుడుపూడి



శంకర్రావు నేల కిషోర్ కోల బాబ్జి జగతా బాబ్జి బొంతు సత్య శ్రీనివాస్ కాదా గోవింద కుమార్ డ్రామా అడిషనల్ పిడి ఎంఎం జిలాని చేయూత యాంకర్ పర్సన్ ఏ శామ్యూల్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జి సుమలత ఎంపీడీవో ఏ ఎం శ్రీనివాస్ ఏపీవో కేవీపీ ప్రసాద్ ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో 243 మంది మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను అనుసరించి నిబంధనల మేరకు అర్హతలు కలిగిన పాత్రికేయులకు అక్రిడిటేషన్లు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.. ప్రస్తుతం అక్రిడేషన్ మంజూరు కాని వారు జీవోలోని నిబంధనల మేరకు సంబంధిత డాక్యుమెంట్స్ అన్ని ఆన్లైన్ ద్వారా సమర్పించిన తగు డాక్యుమెంట్స్ అందజేసిన యడల తదుపరి కమిటీ సమావేశంలో పరిశీలించి అక్రిడిటేషన్లు మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. త్వరలో ముద్రిత అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో డిఎంఏసీ కన్వీనర్, సిహెచ్ శ్రీనివాస్, డిపిఆర్వో ఐ.కాశయ్య కమిటీ సభ్యులు వట్టికూటి గోవిందరావు, యం.హరీష్, డి.సుబ్రహ్మణ్యం, కె.దుర్గా ప్రసాద్, పి. సురేష్, జి.వివి.ప్రసాద్, అధికారులు డిఎల్.పిఆర్వో, యం.లక్ష్మణాచార్యులు, జిల్లా హౌసింగ్ అధికారి, జి.పరశురాం, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ పి.ప్రియాంక, ఆర్టీసీ డిపోమేనేజరు ఎస్ కే సబ్బం, కార్మిక శాఖ అధికారి, బిఎస్ఎం వలి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన పరిపాలన అధికారి



**యానం జూన్ 6, (ప్రభాత వార్త):** యానం నియోజకవర్గం యానం పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి. పర్యావరణ దినోత్సవ సందర్భంగా పరంపేటలోని మున్సిపల్ పార్కులో పరిపాలన అధికారి మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పరిపాలనాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పర్యావరణ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ ఎం.రామలింగేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ చెల్లి గోపీనాథ్, గూటం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ళపూడిలో రేపే మెగా జాబ్ మేళా



**తాళ్ళపూడి జూన్ 6 (ప్రభాతవార్త):** తాళ్లపూడి మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తోన్న రెండవ మెగా జాబ్ మేళా శ్రీ కరిబండి సుబ్బారావు మెమోరియల్ విద్యా సంస్థల ప్రాంగణంలో 7వ తేదీ బుధవారం వికాస వారి సౌజన్యంతో జరగనుంది. తాళ్ళపూడి చుట్టు ప్రక్కల మండలాల నిరుద్యోగులు అందరూ ఈ జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని సంస్థ గౌరవ అధ్యక్షులు సింహాద్రి జనార్ధన రావు, కరిబంది కళాశాల డైరెక్టర్ త్రినాధ స్వామి, వికాస మేనేజర్ సత్యనారాయణలు పేర్కొన్నారు. దీనికి సంబందించి మంగళవారం కళాశాలలో సమావేశమై ఏర్పాట్లపై చర్చించుకున్నారు. కళాశాల విద్యార్థులను వాలేంటీర్లుగా సిద్ధం చేస్తూ వారికి కొన్ని సూచనలు చేశారు. వికాస మేనేజర్ సత్యనారాయణ, తాళ్ళపూడి మండల మానవత అధ్యక్షుడు జోడాల వెంకటేశ్వర రావు, మాజీ అధ్యక్షులు గుప్తా, కరిబండి డిగ్రీ కళాశాల బోధనా సిబ్బంది మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ ఉద్యోగ మేళాలో 21 కంపెనీలు, 900 కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.

# మోటార్ సైకిల్ చోరీ

**ముమ్మిడివరం జూన్ 6, (ప్రభాత వార్త):** ఇంటి వద్ద పెట్టిన మోటార్ సైకిల్ ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించుకుపోయారని ఒక వ్యక్తి ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ముమ్మిడివరం విష్ణాలయం సెంటర్కు చెందిన పసుమర్తి నాగ రామ సత్యనారాయణ గుప్త మన యాక్టివా మోటార్ సైకిల్ ఇంటి వద్ద పెట్టి తాళం వేయగా రాత్రి దొంగలు పట్టుకుపోయారు. దీంతో బాధితుడు ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్ఐ కే సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వార్షికోత్సవానికి ఏర్పాట్లు



**శంఖవరం, జూన్ 6, (ప్రభాత వార్త):** శంఖవరం గ్రామంలో గల శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం 12వ వార్షిక మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ ప్రోత్సాహకులు దాసరి లోవరాజు మాట్లాడుతూ 13వ తేదీ ఆలయంలో 12వ వార్షిక మహోత్సవం సందర్భంగా స్వామి, అమ్మవార్లకు గణపతి పూజతో ప్రారంభించి ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ అర్చకులు చదువుల సాయికుమార్ శర్మ తెలిపారు. ఆరోజు మూలవిరాట్టుకు ఏకాదశ ద్రవ్యములతో రుద్రాభిషేకం, భక్తుల దోష నివారణ కోసం ఆలయ ప్రాంగణంలో కుజదోషం, నాగదోషం, కాలసర్పదోషం ఉన్నవారికి రుద్ర నవగ్రహ సుబ్రహ్మణ్యం మూల మంత్రంతో హోమాలు నిర్వహించడం జరుగుతుందని దాసరి లోవరాజు తెలిపారు. సుబ్రహ్మణ్యేశ్వరుడు కారణజన్ముడు, సుబ్రహ్మణ్య పూజ సర్వసుభాలనిచ్చి భక్తులకు మంచి జరుగుతుందని, కావున భక్తులందరూ ఈ కార్యక్రమానికి హాజరవ్వాలని దాసరి లోవరాజు కనకలక్ష్మీ దంపతులు తెలిపారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం "ఏపీజీఈఏ"తోనే సాధ్యం

### ప్రత్తిపాడులో రిలే దీక్ష చేపట్టిన ఉద్యోగులు



**ప్రత్తిపాడు జూన్ 6, (ప్రభాత వార్త):** రాష్ట్రంలో ప్రతి ఉద్యోగుల సమస్యలు పరిష్కార మార్గం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం "ఏపీజీఈఏ"తోనే సాధ్యపడుతుందని ఉద్యోగ సంఘ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన ప్రత్తిపాడులో ప్రత్తిపాడు, ఏలేశ్వరం,"ఏపీజీఈఏ"సంఘ నాయకులు ఉద్యోగస్తులు కలిసి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్ష చేపట్టారు. జిల్లా అధ్యక్షులు ఎం.జగన్నాథం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని ప్రతి నెల ఒకటో తేదీ నాటికి జీతభత్యాలు చెల్లించాలని చట్టం చేయాలని, ఉద్యోగులు దాచుకున్న సొమ్ముకు భద్రత కల్పించాలని, పదవి విరమణ చేసిన ఉద్యోగులందరికీ రిటైర్మెంట్ రోజునే అన్ని బెనిఫిట్స్ పొందిన అందించే విధంగా చేయాలని కోరుతూ ఉద్యోగ సమస్యలు పరిష్కారానికి ఎప్పటికప్పుడు జాయింట్ స్టెప్ కమిటీ సమస్యలు చర్చించి పరిష్కరించాలని వీటికి తోడుగా అనేక డిమాండ్లు సాధనకే ఉద్యమం కార్యచరణ చేపట్టడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఏలేశ్వరం మండలాలు చెందిన వివిధ శాఖ ఉద్యోగ సంఘ నాయకులు సచివాలయ హెల్త్ ఉద్యోగులు, రెవెన్యూ, ఐసిడిఎస్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, తదితర సంఘ నాయకులు అధ్యక్షులు కూర్చున్నారు. సంఘ నాయకులు బోల్లు కృష్ణ, ఎం.రంగనాయకులు, సత్యనారాయణ, సుబ్బారావు, రామం, వెంకటలక్ష్మి, రాజు, కృష్ణ, కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### ఫుల్‌ర్టాన్ ఇండియా ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం




**ఆలమూరు జూన్ 6, (ప్రభాత వార్త):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఫుల్‌ర్టాన్ ఇండియా వారి ఆధ్వర్యంలో రావులపాలెం ఉచిత సంచార వైద్య సేవా వాహనం ద్వారా సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరు గ్రామంలో శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణమునందు, గ్రామ సచివాలయం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా పలురకాల జాతి మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావితరాలకు పచ్చని పర్యావరణాన్ని కానుకగా అందివ్వాలని అందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని అలవాటుగా చేసుకోవాలని కోరారు. మానవ అవసరాలకోసం విచక్షణ రహితంగా అడవులను నరికి వేయడం వల్లనే విపరీతమైన ఉష్ణోగ్రతలను, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాహన కోఆర్డినేటర్ ఎస్.రాంబాబు, డాక్టర్ సాయి పవన్, పెద్దపళ్ల పీహెచ్సీ హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.రాజా, సహాయకులు భారతి, ఫణి, సచివాలయం సిబ్బంది, స్థానిక ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి తూర్పు జిల్లా సర్పంచిల సమైక్య అధ్యక్షురాలుగా 'శాంత కుమారి'



**అంబాజీపేట, జూన్ 06, (ప్రభాత వార్త):** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచిల సమాఖ్య అధ్యక్షురాలుగా నాగాబత్తుల శాంతకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డాక్టర్ బి.ఆర్.కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామపంచాయతీ సర్పంచిగా శాంతకుమారి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కాకినాడ నాగమల్లితోటలో ఉన్న సత్కార్ వాహిని ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగిన ఉమ్మడి తూర్పు జిల్లా సర్పంచ్ల సమావేశంలో ఈ ఎంపిక జరిగిందని తెలిపారు. రాష్ట్ర సర్పంచుల సమైక్య గౌరవ అధ్యక్షులు యలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర సర్పంచిల సమైక్య అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి తూర్పు జిల్లాలోని సుమారు 1196 గ్రామ పంచాయతీల నుండి వివిధ పార్టీలకు చెందిన సర్పంచిలు పాల్గొన్నారని తెలిపారు. సమైక్య అధ్యక్షురాలుగా ఎన్నికైన శాంత కుమారికి లక్ష్మీ ముత్యాలు, బాబు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా 'ప్రభాతవార్త'తో శాంతకుమారి మాట్లాడుతూ తాను ఉమ్మడి తూర్పు జిల్లా సర్పంచిల సమాఖ్య అధ్యక్షురాలుగా ఎన్నికయ్యేందుకు సహకరించిన తోటి సర్పంచిలకు, రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీ ముత్యాలు, గౌరవ అధ్యక్షులు బాబూ రాజేంద్రప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ఆయా గ్రామ సర్పంచులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాంత కుమారి తెలిపారు. ఉమ్మడి జిల్లా సర్పంచిల సమైక్య అధ్యక్షురాలుగా ఎన్నికైన శాంతకుమారికి పలువురు అభినందనలు తెలిపారు.

# వారాహి యాత్ర పేరు చెబితేనే వైసిపి పార్టీ వారికి గుబులు

### -తూర్పు సెంటిమెంట్‌తో ఈనెల 14 నుండి పవన్ 10 రోజుల యాత్ర

### - ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్

**కాకినాడ సిటీ, జూన్ 6, (ప్రభాత వార్త):** జనసేన అధినేత పవన్ కల్యాణ్ వారాహి యాత్ర ప్రకటన చేసినప్పటి నుండి వైసిపి నాయకుల్లో గుబులు మొదలయ్యిందని జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక హెలికాన్ టైమ్స్ (ముత్త క్లబ్)లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఈ నెల 14 నుండి ప్రారంభించే వివరాలు పాత్రికేయుల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు సెంటిమెంట్ తో జనసేన అధినేత పవర్ కళ్యాణ్ ఈనెల 14నుంచి పదిరోజుల పాటు తూర్పు గోదావరి జిల్లాలో వారాహి యాత్ర చేపడుతున్నారని, 14వ తేదీన అన్నవరంలో శ్రీ సత్యనారాయణ స్వామి దర్శనం చేసుకుని వారాహి టూర్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. వారాహి యాత్రలో వారాహి వాహనం నుంచే బహిరంగ సభలో మాట్లాడడంతో పాటు జనంతో మమేకమయ్యే కార్యక్రమంగా మత్స్యకారులు, మహిళలతో, చేతివృత్తుల వారితో అలాగే వివిధ సమస్యలపై సమావేశమై వారి సమస్యలను తెలుసుకుంటారని ఆయన చెప్పారు. కాకినాడలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని, కత్తిపూడి, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ సిటీ, ముమ్మిడివరం, పిగన్నవరం, రాజోలు మీదుగా అంతర్వేది చేరుకొని అక్కడ నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలోకి అడుగుపెడతారని ఆయన వివరించారు. వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్‌గా వారాహి యాత్ర సాగుతుందన్నారు. పవన్ వారాహి యాత్ర రథ చక్రాల కింద వైసిపి నలిగిపోవడం ఖాయమన్నారు. మూడు సార్లు ఓకే కార్యక్రమానికి శంఖుస్థాపన చేసిన ఘనత వైసీపీ పార్టీదని, వైసీపీ నాయకులకి, కార్యకర్తలకు జగన్ పూజకి ఆరునెలలు సమయం మాత్రమే ఉందని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర మొదలుపెడుతున్నారని తెల్సి వైసిపి నేతలలో గుబులు మొదలైందని దుర్గేష్ ఎద్దేవా చేసారు. పవన్ కళ్యాణ్ ఏదైనా సమస్య ప్రస్తావిస్తే దానికి సమాధానం చెప్పకుండా వ్యక్తిగతంగా విమర్శించడమే పనిగా పెట్టుకుని, జగన్ దృష్టిలో పడాలని తాపత్రయ పడుతున్నారని ఆయన



ధ్వజమెత్తారు. ముఖ్యంగా మాజీ మంత్రి పేర్ని నాని ఇష్టం వచ్చినట్లు పవన్‌పై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని అన్నారు. పవన్ సినిమా ఎప్పుడూ హిట్టేనని ఆయన చెబుతూ బందరు పోర్టుకి మూడుసార్లు శంకుస్థాపన చేయించి కూడా పేర్ని నాని అట్టర్ ఫ్లాప్‌గా నిలిచారని ఆయన ఎద్దేవా చేసారు. నిత్యం జగన్ తలుపు తట్టి, కాళ్ళ మీద పడడమే పనిగా పెట్టుకున్నట్లు పేర్ని నాని వ్యవహారం ఉందని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఎందుకంటే నాకన్నా చిన్నవాడైనందున కళ్ళకు మొక్కలేకపోతున్నానని పేర్ని నాని బహిరంగంగా చెప్పుకున్నారంటే, నిజంగా కాళ్ళ మీద పడుతున్నట్లు అర్ధం చేసుకోవచ్చని అన్నారు. జనంతో మమేకమవ్వడం వైసిపి నేతలు ఎప్పుడో మానేశారని, అందుకే జనంలో పట్టు కోల్పోయారని దుర్గేష్ అన్నారు. సీఎం జగన్ అయితే క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోకుండా ఆకాశంలో విహరిస్తున్నారని, ఎక్కడికైనా బటన్ నొక్కడానికి వెళ్తే, ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు వివరించడం మానేసి, కేవలం పవన్‌ని వ్యక్తిగతంగా విమర్శించడానికే సీఎం ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని దుర్గేష్ ఎద్దేవా చేసారు. ఎక్కడ భూ విలువలు పెరిగితే అక్కడ వైసిపి వాళ్ళు వాలిపోయి కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు పంతం నానాజీ, ముత్తా శశిధర్, పితాని బాలకృష్ణ, మాకినీడి శేషు కుమారి, పోలిశెట్టి చంద్రశేఖర్, మేడ గురుదత్త ప్రసాద్, వరుపుల తమ్మయ్య బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన లేని వైద్యం

### - రోగుల ప్రాణాలతో గ్రామీణ వైద్యులు చెలగాటం ? - నాడి చూడటం రానివారు నరాల్లో ఇంజక్షన్ వేస్తున్నారు ! - చోద్యం చూస్తున్న ఆరోగ్య శాఖ




**అయినవిల్లి, జూన్ 6 ( ప్రభాత వార్త ) :** కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లు, మోకాళ్ళ నొప్పులకు మందు వేయమంటే మొత్తం కాలే తీసేసిన చందంగా గ్రామీణ ప్రాంతాల్లో రోగులకు కొంత మంది పిఎంపి పేరుతో వైద్యం పై అవగాహన లేకుండా రోగులు ప్రాణాలుతో చెలగాటం ఆడుతూ వైద్య వృత్తికే కళంకం తెస్తున్నట్లు పలు వర్గాలు నుంచి విమర్శలు విపరీతంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలు సైతం పెడచెవిన పెట్టి పరిధి దాటి రోగులకు వైద్యం అందిస్తూ అందినకాడికి అందినంత కొందరు ఎడాపెడా దోచేస్తున్నారని విమర్శలు వచ్చిపడుతున్నాయి. వైద్యం వ్యాపారంగా మారిన నేటి రోజుల్లో అమాయక ప్రజల అవసరాలను తమకు అనుకూలంగా మలచుకుంటూ ఏకంగా వైద్యులు అవతారం ఎత్తి ప్రజల ఆరోగ్యాలను చిత్తు చేస్తున్నారు. సంచి వైద్యంతో కొందరు రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఇటీవల కాలంలో జోరుగా వినిపిస్తున్నాయి. వైద్యంపై కనీస పరిజ్ఞానం లేనివారు రోగులకు వైద్య సేవలు అందించడం అంతకన్నా ప్రమాదం అని పలువురు సీనియర్ వైద్యులు వ్యాఖ్యానించారు. మంచి పేరున్న వైద్యుల వద్ద కొంతకాలం పనిచేసి ఆ తర్వాత గ్రామాల్లో ప్రజలకు ఎదురౌతున్న చిన్న చిన్న జబ్బులకు ప్రథమ చికిత్స అందిస్తున్న ఆర్ఎంపిలతో ఎటువంటి సమస్యలు లేకున్నా, వైద్యంపై అవగాహన లేకుండా అన్నీ తానై వైద్యం చేస్తున్న వారు అమాయకుల ప్రాణాలతో ఆడుకుంటున్నారని, పలు ప్రాంతాల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రమాదకరమైన పరిస్థితులలో వైద్యులు మాత్రమే ఇవ్వాల్సిన ఇంజక్షన్లను శంకర్ దాదా జిందాబాద్ లాంటి వైద్యులు ఇవ్వడంతో అవి ఇతర అవయవాలకు సోకి సెప్టీసెర్నియా వ్యాధిగా మారి మనసుల ప్రాణాల మీదికి రావడం అయినవిల్లి మండలం పరిసరాల ప్రాంతంలో ఆందోళన కలిగిస్తోంది. ఐవి, ఐఎం వంటి ఇంజక్షన్ కూడా వీరే ఇచ్చేస్తున్నారని దాని వల్ల రోగులకు కొత్త రోగాలు వచ్చి మంచానికే పరిమితము అయిన సంధర్భాలు ఉన్నాయి. పెద్దాసుపత్రులకు వెళితే బిల్లులు కూడా పెద్దగా ఉంటాయి. కనుక తక్కువ ఖర్చుతో తేలిపోతుందని చాలామంది వీరి వద్ద వైద్యం చేయించుకుంటున్నారు. కొన్ని రకాల జబ్బులు తమ పరిధిలోవి కావని సలహా ఇవ్వకుండా, ఎవరూ ప్రశ్నించరనే ధైర్యంతో ఎడాపెడా మందులు ఇచ్చేస్తున్నారు. నొప్పులు నివారణ కావడంతో బాగుందని వారు వైద్యం చేయించుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఐదు వేల మందికి ఒక ప్రభుత్వ వైద్యుడు ఉండడం, వైద్యం పూర్తి స్థాయిలో అందుబాటులో లేకపోవడంతో చాలామంది గ్రామాల్లో వీరిని ఆశ్రయిస్తున్నారు. బతకడానికి ఎన్నో రంగాలుండగ, వచ్చీ రాని వైద్యంతో వైద్య రంగాన్ని ఎంచుకోవడం అత్యంత ప్రమాదకరమని కొంతమంది వైద్యులు సూచిస్తున్నారు. దీర్ఘకాలిక రోగాలైన సుగర్, బీపీ వంటి వ్యాధులకు కూడా మందులు ఇస్తుండటంతో ప్రాణాల మీదకు తెస్తుంది. ఇదంతా తెలిసి తెలియని పరిధికి మించి వైద్యం చేయడం వల్ల జరుగుతుందని, బాధిత కుటుంబాల నుంచి ఆవేదన వ్యక్తం అవుతోంది. గ్రామాల్లో ప్రతీరోజు కష్టపడి పని చేసే వారికి ఒళ్లు నొప్పులు వస్తుంటాయి. ఈ నొప్పులు నివారణకు గ్రామాల్లో ఉన్న పిఎంపిలను ఆశ్రయించడం, నొప్పి నివారణకు వారిచ్చే మందులతో తక్షణమే ఉపసమనం వస్తుండటంతో ఎంతో బాగుందని రోజు వారి దగ్గర వైద్యం చేయించుకోవడం పలు గ్రామాల్లో అలవాటుగా మారింది. సమీపంలో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇంటి నుంచి పది అడుగులు వెళ్లేందుకు రోగులు బద్ధకిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం బాగుండదని, ఎవరికి వారే ఫిక్స్ అయిపోవడంతో కోరి అదనపు రోగాలు కొనితెచ్చుకొంటున్నారని ప్రభుత్వ వైద్యులు చెబుతున్నారు. తమ వద్ద కొన్నేళ్లు పనిచేసి గ్రామాల్లో వైద్యం చేస్తున్న వాళ్లకు ఈ విషయం పెద్ద డాక్టర్లు కూడా వారికి చెప్పడం లేదని కొందరు అంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆరోగ్య శాఖ తన మౌనాన్ని వీడి గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం పేరుతో విచ్చలవిడిగా జరుగుతున్న ఈ వైద్య వ్యాపారాన్ని అరికట్టేందుకు చర్యలు చేపట్టకపోతే ఎంతో విలువైన ప్రజల ప్రాణాలు గాల్లో కలిసి పోయే ప్రమాదం ఉందని ప్రజల నుంచి పెద్ద ఎత్తున అభ్యర్థనలు వినిపిస్తున్నాయి.

**పరిధి దాటిన వైద్యం ప్రమాదకరం :**

ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకే పిఎంపిలు వైద్యసేవలు అందించాలి. పరిధి దాటిన వైద్యం ప్రమాదకరమని, అవగాహన లేని వైద్యం రోగి ప్రాణాలకే ప్రమాదమని, గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారు.

## ఐ.ఎ.ఎస్. అకాడమీ ఫస్ట్ ర్యాంకర్ సత్యరేష్మకు అభినందనలు



**మామిడికుదురు, జూన్ 6, (ప్రభాత వార్త):** హైదరాబాద్ మదీనా గూడాలోని శ్రీ చైతన్య ఐ.ఎ.ఎస్.అకాడమీలో ఐఎఎస్ శిక్షణతో కూడిన హెచ్.ఈ.జి. గ్రూప్ ద్వితీయ సంవత్సరంలో 1000-977 మార్కులు సాధించి ఐ.ఎ.ఎస్.శిక్షణలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన అమలాపురంకి చెందిన రాయుడు దేవి సత్య రేష్మ సోమవారం తన స్వగృహానికి విచ్చేసిన సందర్భంగా రాజోలు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు ఈలి శ్రీనివాస్ అభినందించారు. తొలుత ఈదరాడ గ్రామంలో ఆల్ ఇండియా సివిల్స్ ర్యాంకర్ యర్రంశెట్టి లక్ష్మీ రమణిని కలిసిన శ్రీనివాస్ ఆమెను సన్మానించి అభినందించారు. రమణి నుండి రేష్మా భవిష్యత్ ఎడ్యుకేషన్ ప్రణాళికలపై సూచనలు పొందింది. ఈ కార్యక్రమంలో అప్పారి వెంకటేశ్వరరావు, రాయుడు మాధవి దేవి, యర్రంశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఒడిస్సా రైల్వే ప్రమాద మృతులకు సంతాపం



**అంబాజీపేట, జూన్ 6, (ప్రభాత వార్త):** ఒడిస్సాలోని బాలేశ్వర్ సమీపంలోని బహనాగ స్టేషన్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్లో సోమవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు.ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. కోనసీమ వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు అరిగెల బలరామమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ డి.ప్రశాంతకుమార్, ఎస్ఐ ఏ.చైతన్యకుమార్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, అఖిలపక్ష నాయకులు దాసరి వీరవెంకట సత్యనారాయణ, గణపతి వీర రాఘవులు, బొంతు పెదబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, రవణం రాము, మందపాటి కిరణ్ కుమార్, పులిదిండి వీరవెంకట సత్యనారాయణ, గూడాల ఫణి, దొమ్మేటి రామారావు, నక్కా భాస్కర్, యర్రంశెట్టి పాండు, పులిదిండి వెంకట ప్రసాద్, నాగాబత్తుల నరసింహమూర్తి, కొప్పినీడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా పర్యావరణ దినోత్సవం



**మలికిపురం జూన్ 6, (ప్రభాత వార్త):** మలికిపురం స్థానిక ఎంవిఎన్ డిగ్రీ కళాశాలలో "ప్రపంచ పర్యావరణ దినోత్సవ" సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటుట, ప్రాంగణంలో చెత్త, ప్లాస్టిక్ వస్తువులను వేరువేయుట, ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించుట జరిగింది. అంతేకాకుండా గెస్ట్ లెక్చర్ ఏర్పాటు చేయుట. మొదలగు కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, విరివిగా మొక్కలు నాటాలి, ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్మూలించాలని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ టి వి వి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. బోటనీ హెడ్ సిహెచ్ సత్యనారాయణ పర్యావరణ పరిరక్షణ పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు నక్క రమేష్ బాబు, విజయ్ కుమార్, రాహేల్ బాబు. శ్రీనివాస్, రాజు, తెలుగు హెడ్. నరసింహారాజు, తదితరులు పాల్గొన్నారు.

## వేట నిషేధం సమయంలో చేపల వేట

**అల్లవరం జూన్ 6, (ప్రభాత వార్త):** అల్లవరం మండలం ఓడలరేవు వేట నిషేధం ఏప్రిల్ 14 నుంచి జూన్ 15 వరకు సముద్రం మీదకు వేటకు వెళ్ళకూడదని గుడ్లు పెట్టే దశలో వేటకు వెళ్ళకూడదని ప్రభుత్వం వేట నిషేధ సమయంలో మత్స్యకారుడుకు 10,000 రూపాయలు ప్రభుత్వం పరిహారం ఇస్తుంది. అయితే కొందరు మత్స్యకారులు వేటకు వెళ్లి తిరిగి ఒడ్డికి చేరుకున్నారు. ఈలోపులో మెరైన్ పోలీసులకు సమాచారం వెళ్లడంతో మెరైన్ పోలీసులకు సమాచారం తెలిసిపోయిందని బోటుతో మళ్ళీ తిరిగి సముద్రం మీదకి వెళ్లిపోయారు.

# వాడపాలెంలో ఘనంగా పర్యావరణ దినోత్సవం

## - మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, జూన్ 6, (ప్రభాత వార్త):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వాడపాలెం గ్రామ పంచాయితీ ఆవరణలో సోమ వారం రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జీ బండారు సత్యానందరావు, యువనాయకులు బండారు సంజీవ్ లు మొక్కలు నాటారు. పురోహితులు పెద్దింటి రామం ఆధ్వ ర్యంలో సమకూర్చిన గానుగ, రోజ్ ఉడ్, అడవిబాదం, అగ్గి పూలు, దేవకాంచనం వంటి తదితర మొక్కలను గ్రామ పెద్దలలో కలిసి నాటారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ ప్రతి యేటా పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేస్తున్న పెద్దింటి రామాన్ని ఆయన అభినం దించారు. ఈ కార్యక్రమంలో వాడపాలెం సర్పంచ్ త్సామా బాబు, బండారు బులితాత. వీరబాబు, పప్పుల కొత్తయ్య, మిపాల స్వామి, కుడుపూడి గోవిందు, పప్పుల బుజ్జి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత యువకుడి పై దౌర్జన్యం చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి : జిల్లా దళిత ఐక్య వేదిక డిమాండ్



**అమలాపురం కలెక్టరేట్, జూన్ 6, (ప్రభాత వార్త):** భూమి వివాదంలో తనపై దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని ధారా ఆనందరావు గాయాలతో అంబాజీపేట పోలీసులను ఆశ్ర యించిగా ఫిర్యాదు తీసుకుని న్యాయం చేయాల్సిన పోలీస్ అధికారులు బాధితుడిని నిర్బంధించడంతో అవమానంతో అతను ఆత్మహత్య ప్రయత్నానికి కారకులైన అంబాజీపేట ఎస్సై, సిఐలపై చర్యలు తీసుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దళిత ఐక్యవేదిక, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.

సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద దళిత ప్రజా సంఘాలు, దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక అధ్యక్షులు డిబి లోక్, కన్వీనర్ జంగా బాబురావు లు మాట్లాడుతూ దళితులకు రక్షణగా ఉండవలసిన పోలీసు యంత్రాంగం బాధితుడు ఆనందరావును చిత్రహింస లకు గురి చేయడం అన్యాయమని అన్నారు. తనకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయిస్తే నిందితులకు వత్తాసు పలుకుతూ బాధితున్ని నిర్బంధించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భూమి వివాదంలో పోలీసులు తల దూర్చి దళిత యువకుడుపై దౌర్జన్యం చేయడం రాజ్యాంగ చట్ట విరుద్ధ మని అన్నారు. ఆనందరావుపై దాడి చేసిన నిందితులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆనందరావుకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ శ్రీధర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన మహిళా శక్తి జాతీయ కన్వీనర్ కొంకి రాజమణి, పిడిఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, ములపర్తి సత్యనారాయణ, పెనుమాల చిట్టిబాబు, మెండు రమేష్ బాబు, పాలమూరి మోహన్, బాబు బీర రాజారావు, పరమట సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల సంఘం కార్యవర్గ సభ్యురాలిగా సుభాషిణి



**అల్లవరం, జూన్ 6, (ప్రభాత వార్త):** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సర్పంచుల సంఘం కార్యవర్గ సభ్యురాలిగా మరియు అధికార ప్రతినిధిగా అల్లవరం మండలం తుమ్మలపల్లి సర్పంచ్ వడ్డి సుభాషిణి ఎన్నికయ్యారు. కాకినాడలో మంగళవారం జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచుల సంఘం సమావే శంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు యలమంచిలి బాబూ రాజేంద్ర ప్రసాద్ సుభాషిణి ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సుభాషిణిను పలువురు అభినందించారు.

# సర్పంచ్‌లకు నిధులు, విధులు అధికారాలను ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని సర్పంచుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని ఖండిస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్ర సాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామానికి సేవ చేద్దామని ఎన్నో ఆశలతో, ఆశయాలతో సుమారు రెండు సంవత్సరాల క్రితం ఎన్నికై వచ్చిన సర్పంచులు పలు ఇబ్బందులు పడుతున్నారని, 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టాల ద్వారా సర్పంచులకు రాజ్యాం గబద్ధంగా, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవల సిన నిధులు, విధులు అధికారాలను ఇవ్వకపోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నుంచి 14,15 వ ఆర్థిక సంఘం నిధులు 8660 కోట్లను దారి మళ్లించేసుకొని తన సొంత అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం వాడేసుకోవడంతో గ్రామాలు నిర్వీర్యమైపోతున్నాయని రాష్ట్ర ప్రభు త్వంపై రాజేంద్రప్రసాద్ మండిపడ్డారు. అలాగే క్రొత్తగా కేంద్రం నుంచి రావాల్సిన 2020 కోట్ల రూపాయలు రాష్ట్రానికి వచ్చి నాయా? ఒకవేళ వస్తే గతంలో 8660 కోట్ల ను దారి మళ్లించినట్లే ఈ డబ్బులను కూడా దారి మళ్లించి మీ సొంత అవసరాలకు వాడుకున్నారా చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన 8660 కోట్లు సర్పంచులకు తిరిగి ఇవ్వాలని15వ ఆర్థిక సంఘం ద్వారాగా నూతనంగా వచ్చిన నిధులు కూడా మా పంచాయతీల ఖాతాల్లో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గ్రామపంచాయతీల విద్యుత్ బిల్లులు మరియు క్లాప్ మిత్రాల జీతాలు సర్పంచులు ఎవరూ కట్టవద్దని పిలుపునిచ్చారు. పాత పద్ధతిలోనే గ్రామపంచాయతీల విద్యుత్ బిల్లులు క్లాప్ మిత్రాల జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలన్నారు. గ్రామ సచివాలయాల పేరుతో ఎమ్మెల్యేలకు ఇస్తున్న 20 లక్షల రూపాయలు గ్రామపం చాయతీ సర్పంచుల ద్వారానే అభివృద్ధి చేయాలని, సర్పంచుల ఆధీనంలోకి గ్రామ సచివాలయాలను వాలంటీర్లను తీసుకు రావాలన్నారు. 73,74 వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243జి.11వ షెడ్యూల్లో గ్రామపంచాయతీలకు ఇచ్చిన 29 అంశాలు, శాఖలు ప్రకారం గ్రామ సచివాలయాలు, సచివాలయ సెక్రటరీలు, గ్రామ వాలంటీర్లను సర్పంచుల ఆధ్వర్యంలోనే పని చేయాలనీ,29 శాఖలకు చెందిన సిబ్బందిని, నిధులను, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే పర్యవేక్షణ అధికారాలను మా గ్రామ ప్రభుత్వాలకు, సర్పంచులకు ఇస్తూ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది గానే వారిని మార్పుచేసి వారికి జీతాలు, సెలవులు ఇచ్చే అధికారంకూడా సర్పంచులకు ఇస్తూ, ఈ సమాంతర వ్యవస్థన, శాఖను రద్దు చేస్తూ తగిన స్పష్టమైన ఆదేశాలను, జీవోలను జారీ చేయాలని డిమాండ్ చేసారు. పంచాయతీలకు 1984 నుంచి ఉచితంగా విద్యుత్తుని అన్ని ప్రభుత్వాల సీఎంలు ఎన్టీఆర్, చంద్రబాబు, వై.యస్.ఆర్ లు ఇచ్చారనీ,ఇప్పుడు అవన్నీ కట్టమంటే ఎలా అన్నారు. ఇది ప్రభుత్వ దోపిడి, ఇది అన్యాయం. కనుక మా నిధులు మాకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో సర్పంచ్‌కు, ఎంపీటీసీలకు 15 వేలు, ఎంపీపీలకు, జడ్పీటీసీలకు 30 వేలు, మున్సిపల్ కౌన్సిలర్లకు 20 వేలు, కార్పొరేటర్లకు 30 వేలు, మున్సిపల్ చైర్మన్ లకు లక్ష, కార్పొరేషన్ చైర్మన్‌లకు రెండు లక్షలు, జిల్లా పరిషత్ చైర్మన్‌లకు రెండు లక్షల రూపాయలు గౌరవ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. తమడిమాండ్ల సాధన కోసం రాష్ట్రంలోని సర్పం చులు అందర్నీ రాజకీయాలకతీతంగా కలుపుకొని ఉద్యమాలు, పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో సర్పంచుల సంఘం నాయకులు కాకర. శ్రీనివాస్, బొబ్బ. ప్రభాత్ కుమార్, ఎస్. బుచ్చిరాజు, సిహెచ్. హేలీనా, వి.జయ సావిత్రి, ఎన్. శాంత కుమారి సుబ్బారావు,జల్లి. బాలరాజు, బి. రాజారావు,ఆర్. రమేష్, ఎం. దుర్గాప్రసాద్, జి. రాంబాబు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు ఏజర్ల వినోద్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "విశ్వవిఖ్యాత నల్లమిల్లి పుస్తకావిష్కరణ



**గండేపల్లి జూన్ 6 (ప్రభాతవార్త):** వంశం మొత్తానికి ఒక్కడు మంచి నియమాలను పాటిస్తూ, ఎవరికీ అపకారం తల పెట్టనివాడు ఉం టే అతని వలన ఆ వంశమే తరిస్తుంది. పెద్ద అడవిలో ఒక్క చందనపు చెట్టు ఉన్నా ఆ అడవి మొత్తం సువాసనతో నిండి పోతుంది కదా.అని వేమన భావం. అటువంటిది ఒక వంశానికి చెందిన వ్యక్తులందరూ గుణవంతులైతే యావత్ సమాజమే తరి స్తుంది అటువంటి గుణవంతుల సమూహాల సమాహారంతో ఆదిత్య ప్రాంగణం సుగంధాలు పరిమళాలు వెదజల్లింది. విద్యావేత్తలుగా.. రాజకీయ నాయకులుగా వ్యాపార వేత్తలుగా సమాజ సేవకులుగా సాంస్కృతిక కళా రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న మహామహులు ఎందరో వారంతా ఒకే కుటుంబ సభ్యులు ఒకే ఇంటి పేరు గల వారు సుమారు 2468 మంది ఒక్కచోట సమావేశం అవడం అత్యంత గొప్ప దృశ్యం కాక మరేమిటి అటువంటి మహా అద్భుత దృశ్యానికి వేదికగా నిలిచింది ఆదిత్య ప్రాంగణం.. అదే "విశ్వవి ఖ్యాత నల్లమిల్లి పుస్తక ఆవిష్కరణ" మహోత్సవానికి ప్రపంచ వ్యాప్తంగా గల "నల్లమిల్లి" ఇంటి పేరుగా చివర "రెడ్డి" గల 2468 మంది సమావేశం కావడం నభూతో నభవిష్యతి అని చెప్పాలి..మరి అటువంటి సంఘటన రికార్డులు సృష్టించక మరేమి అవుతుంది.. ఇప్పటికే తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి "ఒకే మొదటి పేరు ఒకే చివరి పేరు గల అతిపెద్ద గేదరింగ్"గా గుర్తించి హొప్రొవిజినల్ రికార్డ్ సర్టిఫికెట్ ను అందజేశారు. త్వరలోనే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లలో స్థానం కోసం అప్లికేషన్స్ పంపినట్లు కార్యక్రమ అధ్యక్షుడు నల్లమిల్లి బుచ్చిరెడ్డి తెలియజేసారు. ఇక వివరాల్లోకి వెళితే గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య విద్యాప్రాంగణంలో నిర్వహించిన విశ్వవిఖ్యాత నల్లమిల్లి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నల్లమిల్లి వంశస్థులు వారి బంధుమిత్రులు నాయకులు ఉన్నత అధికారుల నడుమ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ప్రముఖ రచయిత, సినీ దర్శకులు నల్లమిల్లి వంశీ, సినీ హీరో నల్లమిల్లి సుభాష్, హైద్రాబాద్ మెట్రో రైల్వే ఎం.డి.ఎన్.వి.ఎస్.రెడ్డి, విజయవాడ మెట్రో రైల్వే ఎం.డి. నల్లమిల్లి పెదరామకృష్ణారెడ్డి, రెడ్డి అసోసియేషన్ ఉపాధ్యక్షులు నల్లమిల్లి మాచారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్ ఎల్ ఎస్ పాయింట్లు వద్ద బియ్యం తరుగుపై రేషన్ డీలర్ల ఆందోళన

## - సమస్య పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కి వినతి పత్రం

**తుని, జూన్ 6, (ప్రభాత వార్త):** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో పేదలకు అందించే రేషన్ బియ్యంలో ఎంఎల్ఎస్ పాయింట్లో నుండి రేషన్ డీలర్ల వద్దకు వచ్చే స్టాక్‌లో తుకాలలో తేడాలను నిరసిస్తూ రేషన్ డీలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం కార్యదర్శి పోలిశెట్టి శివ కేశవరావు ఆధ్వర్యంలో తుని పట్టణ, రూరల్ గ్రామాలకు చెందిన రేషన్ డీలర్లు తాహశిల్దార్ కార్యాలయంలో సమస్య పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం కార్యదర్శి పోలిశెట్టి శివకేశవరావు మాట్లాడుతూ తుని మండలం రేఖవానిపాలెంలో గల ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ పరిధిలో తుని, తొండంగి, కోటనందూరు, రౌతులపూడి మండలా లకు చెందిన రేషన్ షాపులకు రేషన్ బియ్యం సరఫరా జరుగుతుం దన్నారు. కానీ ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ వద్ద నుండి రేషన్ షాప్ కు చేరే క్రమంలో తూకాలు సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల



తరుగు ఏర్పడుతుందని అదే విషయాన్ని డీలర్లు పలుమార్లు ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ అధికారులకు తెలియజేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విషయమై సహచర డీలర్లతో కలిసి తాసిల్దార్‌కి వినతి పత్రం అందించడం జరిగింద న్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తమ సమస్యల ను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో తుని పట్టణ రూరల్ గ్రామాలకు చెందిన రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# రక్త దాతకు నిజమైన గుర్తింపు : రెడ్ క్రాస్ చైర్మన్ గా డాక్టర్ బాబు



**సీతానగరం, జూన్ 6 (ప్రభాత వార్త):** మండల రెడ్ క్రాస్ చైర్మన్‌గా డాక్టర్ బాబుగా పిలిచే పెదపాటి రమేష్ బాబు ఎంపికైనారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రక్తదానంలో మొట్టమొదటిగా మండలంలో గుర్తొచ్చే డాక్టర్ బాబుకు నిజమైన గుర్తింపు వచ్చిందని రెడ్ క్రాస్ చైర్మన్‌గా డాక్టర్ బాబు ఎంపిక కావడం చాలా హర్షనీ యమని అన్నారు. రెడ్ క్రాస్ సంస్థకు చెందిన పలువురు డాక్టర్ బాబు అభినందించారు. ఇప్పటి వరకు అనేక మెడికల్ క్యాంపుల ద్వారా, రక్తదాన శిబిరాలు ద్వారా వ్యక్తిగతంగా 121 సార్లు, మదర్ థెరిస్సా సంస్థ నుండి 21 వేల యూనిట్ల రక్తాన్ని పంపిణీ చేసిన డాక్టర్ బాబుకు చైర్మన్‌గా ఎంపిక కావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల కన్వీనర్‌గా, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్‌గా పనిచేస్తూనే ఎవరికి అవసరం వచ్చినా రక్తాన్ని సమకూర్చడంలో డాక్టర్ బాబుకు తనకు తానే సాటి ఈ విధంగా సమాజ సేవలో ముందుండే వారికి మరిన్ని ఉన్నతమైన పదవులు వరించాలని కోరుతూ మండలంలో డాక్టర్ బాబు అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# వార్షికోత్సవానికి ముస్తాబవుతున్న ఆంధ్ర శబరిమలై

## 12న ఆలయంలో భారీ అన్నదానం



**శంఖవరం, జూన్ 6 (ప్రభాత వార్త):** శంఖవరం మండలంలోని సిద్ధివారి పాలెంలో గల సిద్ధి పుణ్యక్షేత్రంగా వెలుగొందుచున్న ఆంధ్రా శబరిమలై అయ్యప్పస్వామివారి ఆలయ 12వ వార్షి కోత్సవ వేడుకలు ఈ నెల 12న అంగరంగ వైభవంగా నిర్వహిం చేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆంధ్రా శబరిమలై ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ భూపతి శ్రీ కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి తెలిపారు. ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని ఈ నెల 12 సోమవారం స్వామివారి సన్నిధిలో వేద పండితులు వేకువ జాము 5 గంటల నుండి హెూమాలు, యజ్ఞాలు, క్రతువులు నిర్వహిస్తారని, 7 గంటలకు ఉష పూజ గావించి, 9 గంటలకు స్వామివారికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహిస్తారన్నారు. ఆలయాన్ని విశేషాలంకరణ చేపడతామన్నారు. అనంతరం భక్తులకు ఉ చిత ప్రసాద వితరణ చేపడతామని అదేవిధంగా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు శ్రీనివాసరావు గురుస్వామి తెలిపారు. భక్తులం దరూ పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# లితీష్ వర్ధన్ చేసిన ప్రాజెక్టు వర్కు అభినందనీయం : ఎంపిడిఓ



**మామిడికుదురు, జూన్ 06 (ప్రభాత వార్త):** విద్యార్థులు చేస్తున్న ప్రాజెక్టు వర్కుల ద్వారా వారిలో ఆలోచన శక్తి పెరుగుతోందని మామిడికుదురు ఎంపిడిఓ కె.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మామిడికుదురు గ్రామానికి చెందిన నయినాల లితీష్ వర్ధన్ రాజమండ్రి శ్రీ చైతన్య పాఠశాలలో సివిల్ బ్యాచ్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. వేసవి సెలవుల్లో పాఠశాల యాజమాన్యం ఇచ్చిన ప్రాజెక్టు వర్కును లతీష్ వర్ధన్ చేయగా దానిని ఎంపిడిఓ మంగళవారం పరిశీలించి అభినందించారు. పోషకపదార్థాలు లోపించిన ఆహారం తీసుకోవడాన్ని పోషకాహార లోపం అంటా రు. దీర్ఘకాలంగా పోషకాహారం లోపిస్తే పెరుగుతున్న పిల్లల్లో ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. వీరిలో జీవక్రియ రేటు అధికం గా ఉండి తగినన్ని కార్బోహైడ్రేట్లు, కొవ్వులు నిల్వ ఉండవు. కొద్ది సమయంలోనే నిల్వలు కరిగిపోయి పిల్లలు తమ శరీర ద్రవ్య పదార్థాన్ని కోల్పోయి వ్యాధి నిరోధక శక్తి తగ్గి అనారో గ్యానికి గురవుతారు. పౌష్టికాహార లోపంపై విద్యార్థి లితీష్ వర్ధన్ చేసిన ప్రాజెక్టు స్ఫూర్తిదాయకంగా ఉందని ఎంపిడిఓ కె.వెంకటేశ్వరరావు అభినందించారు.


## పురపాలక సంఘ కార్యాలయం, అమలాపురం.

ఆర్.ఓ.సి నెం. 40/2015-ఎ1 తేది. 06.06.2023

### బహిరంగ వేలం నోటీసు

అమలాపురం పురపాలక సంఘంనకు చెందిన సర్క్యులర్ బజార్ నందలి శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి ఈ దిగువ తెల్పిన షాపును మూడు సంవత్సరముల కాల పరిమితికి లీజుకిచ్చుటకు గాను ది.21.06.2023వ తేది బుధవారం ఉదయం 11.00 గంటకు పురపాలక సంఘ కార్యాలయమునందు శ్రీయుత కమీషనరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన అధికారి వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. హెచ్చు పాటదారుడు నెలసరి అద్దెపై ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు సదరు నెలసరి అద్దెనకు 18% జి.ఎస్.టి అదనముగా చెల్లింపు చేయవలెను. పాటలో పాల్గొనదలచిన అభ్యర్థులు పురపాలక సంఘం వారు పొందు పర్చిన లీజు షరతులకు మరియు నియమ నిబంధనలకు బద్ధుడై వుండవలెను.

| క్రమ సంఖ్య | షాపు వివరములు | సర్కారు వారి పాట (రూ.) | సాల్వెన్సీ /బ్యాంకు గ్యారంటీ (రూ.) | ధరావత్తు (రూ.) |
|---|---|---|---|---|
| 1 | అమలాపురం పురపాలక సంఘం, 24వ వార్డు నందలి శ్రీ పొట్టి శ్రీరాములు సర్క్యులర్ బజారు షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.7 (జనరల్ కేటగిరి) | 17,050/- | 3,00,000/- | 62,000/- |

ఇతర వివరములకు కార్యాలయ పని వేళలలో రెవెన్యూ విభాగము నందు పొందగోరడమైనది.

సం/- **కమీషనరు,**
అమలాపురం పురపాలక సంఘం.


Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps

# వేసవి సమస్యలకు పరిష్కారమిలా !



చెమట, డీహైడ్రేషన్.. వేసవిలో ఈ సమస్యలు తప్పవు. ఇక వీటికి తోడు ట్యాన్, సన్‌బర్న్, చెమట కాయలు.. ఇలాంటి సమస్యల జాబితాకు అంతుండదు. మరి వీటికి పరిష్కారం..! ఇదిగో .. ఇలా !

**కలబందతో...** సమస్య ఉన్న ప్రాంతంలో కలబంద గుజ్జుని నేరుగా అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత రోజ్‌వాటర్ సహాయంతో చేతివేళ్లతో మృదువుగా కాసేపు రుద్దుకోవాలి. అనంతరం చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజుకి రెండుసార్లు చొప్పున వారం రోజుల పాటు క్రమం తప్పకుండా చేయడం ద్వారా చెమటకాయలు, సన్‌బర్న్..వంటివి సునాయాసంగా తగ్గుముఖం పడతాయి. అలాగే ట్యానింగ్ సమస్య నుంచి కూడా విముక్తి లభిస్తుంది.



**టీ ట్రీ ఆయిల్‌తో...** వేసవిలో తలెత్తే చర్మ సంబంధిత సమస్యలు తగ్గుముఖం పట్టేందుకు సమర్థంగా ఉపకరించే వాటిలో టీ ట్రీ ఆయిల్ కూడా ఒకటి. చెమటకాయలు ఎక్కువగా వచ్చి ఎర్రగా మారినప్పుడు, మంట, దురద వంటివి అధికంగా ఉన్నప్పుడు టీ ట్రీ ఆయిల్‌లో ముంచిన దూదితో వాటిపై మృదువుగా అద్దుకోవడం వల్ల కాస్త ఉపశమనం లభించే అవకాశాలుంటాయి. అలాగే దీనిని ఉపయోగించడం ద్వారా సన్‌బర్న్, ట్యానింగ్, వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం పొందచ్చు.



**ఈ ప్యాక్‌లు కూడా...**

- ◆ సమస్య ఉన్న ప్రాంతంలో తేనె రాసి కాసేపు ఆరనిచ్చి శుభ్రం చేసుకోవాలి.
- ◆ గుప్పెడు వేపాకులు తీసుకొని తగినన్ని నీళ్లు జత చేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి కాసేపు ఆరనిచ్చి చల్లని నీటితో శుభ్రం చేయాలి.
- ◆ రోజ్‌వాటర్‌లో ముంచిన దూదితో సమస్య ఉన్న ప్రాంతంలో రోజుకి 2 లేదా సార్లు మృదువుగా రుద్దుకోవాలి.
- ◆ పుచ్చకాయ గుజ్జు లేదా రసాన్ని సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి కాసేపు ఆరనిచ్చి తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి.
- ◆ కర్పూరిన్ని పొడర్‌గా చేసి అందులో కాస్తా వేపనూనె వేసి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న ప్రాంతంలో అప్లై చేసి 3 నుంచి 5 నిమిషాల పాటు ఆరనిచ్చి తర్వాత కడిగేసుకోవాలి.

ఈ చిట్కాలన్నీ వేసవిలో ఎదురయ్యే చర్మ సంబంధిత సమస్యలకు సులభంఠ చెక్ పెట్టడమే కాదు. చర్మాన్ని తాజాగా, ఆరోగ్యంగా ఉండేలానూ చేస్తాయి. ఎండాకాలంలో ఈ చిట్కాలు పాటించడంతో పాటు వీలైనంత ఎక్కువ మొత్తంలో నీళ్ల తాగడం ద్వారా డీహైడ్రేషన్ సమస్య నుంచి కూడా విముక్తి పొందచ్చు. చర్మం తాజాగా, ఆరోగ్యంగా మెరిసేలా చేయచ్చు. ❑

# సేంద్రియ ఎరువులనే వినియోగిస్తూ..



రసాయనాల్లేని పంట పండించాలనుకున్నారామె. అయితే అప్పటికే భూమి సారవంతాన్ని కోల్పోయి తీవ్ర నష్టాన్నే ఇచ్చింది. రెండో పంటను తెగుళ్ల తినేసినా.. ఆమె మాత్రం తన భగీరథ ప్రయత్నం వీడలేదు. సేంద్రియ ఎరువులనే వినియోగిస్తూ.. చివరకు భూమిని సారవంతం చేయగలిగారు. వేల క్వింటాళ్ల దిగుబడిని పొందుతూ రూ.కోట్లలో లాభాలబాట పట్టారు. వందలాదిమంది రైతులకు సేంద్రియ వ్యవసాయంలో మార్గదర్శకురాలవుతున్నారు. ప్రతిభ తివారీ...

విద్యాబోధన ప్రతిభ కల. బిహార్‌కు చెందిన ఈమె అనుకున్నట్లుగానే పదేళ్లకుపైగా ఉపాధ్యాయురాలిగా కొనసాగారు కూడా. దగ్గరోని హార్దాలో భర్తకు 50 ఎకరాల పొలం ఉండేది. ఓసారి కుటుంబంతో వెళ్లినప్పుడు అక్కడి రైతులంతా రసాయనిక ఎరువులను వినియోగించడం చూశారీమె. ఆ పక్కనే విడిగా చిన్నచోటులో కూరగాయలను పెంచుతుంటే సందేహమొచ్చి అడిగారు. రసాయనాలతో పండించేదంతా మార్కెట్‌కు, సేంద్రియ ఎరువులతో విడిగా పండిస్తున్నది తమ కుటుంబాల కోసమన్నారు.


**ఉద్యోగాన్ని వదిలేసి...** అధిక దిగుబడి కోసమే వారంతా రసాయనాలను వినియోగస్తున్నారని అర్థమైంది. అప్పుడే సేంద్రియ ఎరువులతోనూ అధిక లాభాలు పొందేలా చేస్తే అన్న ఆలోచన వచ్చింది. నా ఆలోచన ఇంట్లో చెబితే.. మావారు ఇద్దరం టీచర్లమే హార్థాకెలా వెళ్లేదంటూ ఒప్పుకోలేదు. సేంద్రియ పంట వల్ల ఉపయోగాలు, ఎవరో ఒకరు మార్గం వేస్తేనే కదా. మరి కొందరు అనుసరించేది అని చెప్పి ఒప్పించా. మా పొలంలో వ్యవసాయం చేయడానికి ఉద్యోగాలను రాజీనామా చేసి, హార్థా చేరుకున్నామం'టారీమె.

**మార్చగలిగా...** సేంద్రియ ఎరువులతోనే కొంచెం భాగంలో మొదట గోధుమను పండించే ప్రయత్నం చేశారు. ప్రతిభ. దీని కంటే ముందు సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన కోర్సు పూర్తి చేశారు. ప్రభుత్వం నిర్వహించే వర్క్ షాపు, సదస్సులకు హాజరయ్యేవారు. అలా కొన్ని నెలల తర్వాత వ్యవసాయానికి దిగారు. అప్పటివరకు వేసిన రసాయన ఎరువులతో భూమి అంతా నిండి ఉంటుందని తెలుసామెకు. అతికష్టంపై ఎకరానికి 10 క్వింటాళ్లు మాత్రమే పండింది. రెండో పంటగా పెసలు వేస్తే తెగుళ్లతో మొత్తం నాశనమైంది. రసాయనాలు నిండి ఉన్న భూమి నిస్సార మవుతుంది. పూర్తిగా సేంద్రియ నేలగా మార్చడానికి నాకు మూడేళ్ల పట్టింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రసాయనాల వినియోగంతో సాయిల్ ఆర్గానిక్ కార్బన్ (ఎస్ఓసి) శాతం 1 నుంచి 0.3కు పడిపోయిందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎంత నష్టమొచ్చినా. వెనుకడుగు వేయకుండా ఓపిగ్గా ఎదురుచూసి నేను మంచి ఫలితాలందుకున్నా. 2019లో ఆర్గానిక్ భూమిగా ప్రభుత్వం నుంచి ధ్రువపత్రాన్ని తీసుకొన్నా. ఆ తర్వాత నుంచి గోధుమ, పప్పు ధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలతో పాటు మునగ, మందార, కలబంద వంటివన్నీ పండించడం మొదలు పెట్టా'నంటారీమె.

**రైతుల్లో..** ప్రతిభ సాధిస్తున్న అధికదిగుబడి స్థానిక రైతులనూ ఆకట్టుకుంది. తనను సంప్రదించిన రైతుల కోసం పలురకాల శిక్షణా తరగతులు నిర్వహించారామె. తన కృషితో నేడు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 1400 మందికిపైగా వ్యవసాయంలో ఈమెను అనుసరిస్తున్నారు. అంతేకాదు, వీరు పండించే ఉత్పత్తులు మార్కెట్‌లో విక్రయమవడానికి ఫార్మర్స్ ప్రొడ్యుసర్స్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పిఒ)లతో ప్రతిభ కలిసి పనిచేస్తున్నారు. మార్కెటింగ్‌లో రైతులకు చేయూతనిస్తూ వారిని సేంద్రియ వ్యవసాయంవైపు అడుగులేయిస్తున్నారు. అలాగే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రకు చెందిన రైతులెందరో ఈమెను సంప్రదిస్తున్నారు. భూమిషా ఆర్గానిక్స్ పేరుతో స్టోర్ ప్రారంభించి70 రకాలకు పైగా గోధుమ, బియ్యం, పప్పులు, మసాలా దినుసులు, పిండిలు, చిరుధాన్యాలను విక్రయిస్తున్నారు ప్రతిభ. 2022 క్రిషికా నేచురల్స్ ప్రైవేటు లిమిటెడ్ ప్రారంభించి చిరుధాన్యాల ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇండోనేసియా ఇంగ్లండ్ తదితర దేశాలకు 11 రకాలకుపైగా ఈ ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారు. తగేడాది రూ. కోటి రూపాయల టర్నోవర్‌ను పొందారు ప్రతిభ. ❑

# నెట్టింట వెతుకుతున్నారా?

ఇంట్లో వాళ్లకు చిన్న నలత చేసినా వైద్యులను సంప్రదించే ఆడాళ్లు.. వాళ్ల అనారోగ్యాల్ని మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇప్పుడు లక్షణాలను గూగుల్‌లో వెతికి నిర్ణయాలు తీసుకుంటున్నవారు పెరిగారు. ఓ అధ్యయనం ప్రకారం ఇలా చేస్తున్న వారిలో మహిళలే ఎక్కువ. ఇది సరి కాదంటున్నారు నిపుణులు.



- ◆ మానవ శరీరమే ప్రత్యేకం. ఏ ఒక్కరి అనారోగ్యమూ ఒకేలా ఉండదు. ఉదాహరణకు వాంతులు అవుతున్నాయనుకుందాం. అందరూ గర్భవతులే అవ్వాలనేమీ లేదు కదా! అన్నం అరగకపోవడం కడుపులో ఇన్ఫెక్షన్.. ఇలా చాలా కారణాలుంటాయి. కడుపులోది అంతా బయటకు పోతుంది కాబట్టి, నీరసమూ సాధారణమే. వాంతులు, కళ్ల తిరగడం, నీరసం అని వెదికి, ఆ ఫలితాల ఆధారంగా మందులు తీసుకుంటే, పప్పులో కాలేసినట్లేగా!
- ◆ ఈ నెట్టింట ఆధారపడేన తీరు కొన్నిసార్లు ఒత్తిడినీ పెంచుతోందట. కొలెస్ట్రాల్ ఎక్కువ ఉందని వెతికితే. గుండె జబ్బు ప్రమాదం అని రావొచ్చు. కానీ అందరికీ అది వర్తిస్తుందనేం లేదు. ఇతర అంశాలనూ పరిగణించాలి. ఆ ఫలితం చూసి అనవసరకంగా ఇతర అనారోగ్యాల పాలయ్యే అవకాశం ఉంది. కాబట్టి, శరీరం సహకరించట్లేదు అన్నప్పుడు వైద్యులను సంప్రదించడమే దారి.
- ◆ తీసుకెళ్లే వాళ్ల లేకపోవడం, ఒంటరిగా వెళ్లడం అయిష్టమా? అప్పుడు ఇంటర్నెట్ సాయం తీసుకోండి. అదెలాగంటే ఇప్పుడు ఎన్నో వేదికలు ఆన్‌లైన్ వైద్య సదుపాయం కల్పిస్తున్నాయి. నామమాత్రపు ఫీజు తీసుకుంటారు. ఇంటికొచ్చి చికిత్స చేస్తున్నవారూ ఉన్నారు. అలా ఉపయోగించుకుంటే పర్లేదు. అంతేకానీ నెట్ ఫలితాలపై ఆధారపడి సొంత వైద్యం చేసుకుంటే శరీరానికీ, మనసుకీ రెంటికే దెబ్బే ! ❑

**చెలి చిట్కా**

పంచదార పాకం పట్టాక అయిదారు చుక్కల నిమ్మరసం కలపండి



# బాధ్యతారాహిత్యాలకు కారణం..

ఇరుగు పొరుగు ఇల్లాళ్లు ఓచోట కలిశారంటే చాలు. పిల్లల మీద ఎన్ని ఫిర్యాదులో! కూతురు ఒక డ్రెస్సు కోసం బీరువాలో దుస్తులన్నీ తీసి మంచం మీద పడేస్తుందని ఒకరంటే.. కొడుకు అల్మరల్లో వస్తువులన్నీ చిందరమందర చేస్తాడని ఇంకొకరు. వాళ్ల ఆగడాల కబుర్లు.. వినడానికి సరదాగా అనిపించినా.. పడేవారికే చిరాకు.. అయితే పిల్లల్లో ఈ బాధ్యతారాహిత్యాలకు పెద్దలే కారణమంటున్నారు మనస్తత్వ నిపుణులు.



- ▸ పిల్లలనెందుకు కష్టపెట్టడం అని పనులన్నీ పెద్దలే చేస్తుంటే వాళ్లకిక అదే అలవాటైపోతుంది. అలాంటి పరిస్థితి రాకూడదంటే ముందు నుంచీ చిన్న చిన్న పనులు చేయిస్తుండాలి.
- ▸ చిన్నారులకు ప్రేమ పంచాల్సిందే.కానీ గారాబం కాదు.ఎక్కడి నుంచి తీసిన వస్తువులు అక్కడే పెట్టడం ఐదారేళ్ల వయసులోనే నేర్పాలి. అదొక అలవాటుగా మారితే ఇల్లు చూడముచ్చటగా ఉంటుంది. దేని కోసమూ వెతనక్కర్లేదు.
- ▸ దుస్తులు మడిచిపెట్టడం, ఇల్లు ఊడవటం, తుడవటం, అల్మరాలు దులపడం, భోజనాలయ్యాక బల్ల శుభ్రం చేయడం లాంటి పనులు చేయిస్తుండాలి. వీటి వల్ల చదువు నిర్లక్ష్యం చేస్తున్నావనో, అలసిపోతారనో అనుకోవడం పొరపాటు. అదీ వాళ్లకో వ్యాయామమే పైగా ఇంటి పనులన్నీ తెలిసి ఉండటం అందరికీ, అన్ని విధాలా మంచిది.
- ▸ పిల్లలు స్కూలుకు వెళ్తున్నప్పుడు వండిన పదార్థాలను డబ్బాల్లో సర్దుకోవడం, సీసాలో మంచి నీళ్ల పట్టుకోవడం, షూస్ లాంటి సిద్ధంగా పెట్టుకోవడం లాంటివన్నీ వాళ్లతోనే చేయించాలి. అన్నీ అమ్మానాన్నలే సమకూరుస్తుంటే వాళ్లకి బాధ్యత తెలిసిరాదు. ఇప్పుడంటే సెలవులు కాబట్టి, సైకిల్ కొనిచ్చి, రోజూ సాయంత్రాలు తొక్కమనండి. దాంతోపాటు కూరగాయలు, సరుకు కొనుక్కురావడం, వారానికోసారి వాళ్ల సైకిల్‌ని వాళ్లే తుడుచుకోవడం వంటివి చేయిస్తే ఆరోగ్యంతోపాటు బాధ్యతా అలవాటు అవుతుంది.
- ▸ మొక్కల పెంపకంలో ఆసక్తి కలిగించండి. రోజూ క్రమం తప్పకుండా నీళ్ల పోయడం, చుట్టూ పిచ్చి మొక్కలు మొలిస్తే తీయించడం లాంటి పనులు వాళ్లతో చేయించండి. క్రమశిక్షణతో పాటు ఒక మంచి పని చేస్తున్నామన్న సంతృప్తి సొంతమవుతుంది. ❑

# వంట రుచిగా ఉండాలంటే?

కొంతమంది వంట చేస్తే అద్భుతంగా ఉంటుంది. మరికొంతమంది ఎన్ని జాగ్రత్తలు తీసుకుని వంట చేసినా రుచీపచీ ఉండదు. దానికి కారణం చిన్న చిన్న చిట్కాలు తెలియకపోవడమే అంటారు చెఫ్‌లు.



- ◆ కూర లోకి సెనగపప్పుని నానబెట్టడం మరిచ్చి పోయారా. ఇప్పుడెలా? మరేం ఫర్వాలేదు. వేడినీళ్లలో గంటన్నరాపాటు నానబెట్టండి. రుచికరమైన కూరలు వండుకోవచ్చు. కొబ్బరిపాలని తీసిన తర్వాత ఫ్రిజ్‌లో ఉంచుతున్నారా? దానిపై వచ్చిన నీళ్లలాంటి తేటని పారేయొద్దు. ఆ నీరుని కూరల్లో నూనెకు బదులుగా వాడుకోవచ్చు. కూరలు చాలా రుచిగా ఉంటాయి.
- ◆ బంగాళాదుంపల్ని ఉడికిస్తున్నారా? ఆ నీటిలో చెంచా వెనిగర్ వేయండి. త్వరగా ఉడికిపోతాయి. ఆకృతి చెడిపోకుండా చూడచక్కగా ఉంటాయి.
- ◆ క్యాబేజీకానీ, క్యాలిఫ్లవర్‌కానీ ఉడికిస్తుంటే ఆ నీటిలో కొద్దిగా పాలపొడి వేయండి. రంగు మారకుండా ఉడుకుతాయి. రుచీ బాగుంటుంది. ❑

# రక్తస్రావం అదుపులో ఉండేలా..



సాధారణంగా పీరియడ్స్ 28 రోజులకే అవుతుంది. ఇది మహిలందరిలో ఒకేలా ఉండదు. శరీర తీరును బట్టి మార్పులుంటాయి. హార్మోన్ల ప్రభావం వల్ల కొంతమందిలో అధిక రక్తస్రావం. ఒళ్లనొప్పులు అధికంగా ఉంటాయి. వీటిని సహజంగా అదుపులో పెట్టొచ్చంటున్నారు నిపుణులు.

- ● నొప్పులను తగ్గించేందుకు హాట్‌ప్యాక్‌లను వినియోగిస్తూంటాం. హాట్‌ప్యాక్‌ను పొత్తి కడుపుపై 20 నిమిషాల పాటు జరుపుతూ మర్దనా చెయ్యాలి. బ్లీడింగ్ ఎక్కువగా అవుతుంటే రోజులో ఇలా 2,3 సార్లు చేస్తే తగ్గుతుంది.
- ● శరీరంలో ఐరన్ తగ్గితే కూడా అధిక రక్తస్రావం అవుతుందని అధ్యయనాల్లో తేలింది. నెలసరిలో వైద్యుల సలహాతో ఐరన్ మాత్రలను తీసుకోవచ్చు. దాంతో కొంత వరకూ బ్లీడింగ్‌ను అదుపులో ఉంచొచ్చు.
- ● ఓ కప్పు నీళ్లల్లో ఓ అంగుళం ముక్క దాల్చిన చెక్కను వేసి కాచుకొని తాగాలి. ఒళ్ల నొప్పులను అదుపులో ఉంచడమే కాక బ్లీడింగ్‌ని కూడా తగ్గిస్తుంది. ఆ సమయంలో వచ్చే ఇన్ఫెక్షన్లనూ నిరోధిస్తుంది.
- ● విటమిన్ సి అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలి. అవి రోగనిరోధక శక్తిని పెంచుతూ, ఇనుముకు గ్రాహకాలుగా పని చేస్తాయి. తగినన్ని నీళ్లుతాగాలి. తేలికపాటి వ్యాయామాలు చేస్తూ, విశ్రాంతి తీసుకోవాలి. ❑

# సరైన మార్గం

బుద్ధుడి కాలంలో కూడా ఇలాంటి భిక్షువులు ఉండేవారు. కొందరు సోమరుల్లా తిని కూర్చొనేవాళ్లు. ఆరామాలు వదిలి వెళ్ళేవారు కాదు. ఇంకొందరు ధర్మాన్ని త్వరత్వరగా అందరికీ చేర్చాలని అహోరాత్రులూ తిరుగుతూ శ్రమించేవారు. ఈ ఇద్దరు చేసేదీ సరైది కాదన్నాడు బుద్ధుడు. అతిగా శ్రమ పడేవాడు అనారోగ్యం పాలై , త్వరలోనే మంచం పడతాడు. పరీక్షల కాలంలో పగలూ రాత్రీ నిద్రమాని చదివేవారు కూడా అనారోగ్యం పాలవుతారు లేదా పరీక్ష హాల్లో కునుకు తీస్తూ ఉంటారు. కాబట్టి తగినంత పరిశ్రమ చెయ్యాలి. తగినంత విశ్రాంతి పాటించాలి. దీన్నే 'మధ్యే మార్గం' అంటాడు బుద్ధుడు. 'ధమ్మం' అనే రథానికి శీలం (మంచి నడవడిక) ఇక ఇరుసు అయితే. 'మధ్యమ మార్గం' అనేది ఆ రథాన్ని నడిపేపోలు (కొయ్య) లాంటిది. ఇదే విషయం మీద ఆ రోజుల్లో.. బుద్ధుడితో రాజగృహ నగరానికి చెందిన సింహుడు అనే ఒక సంగీత విద్వాంసుడు చర్చించాడు. అప్పుడు బుద్ధుడు.. సిహా : నీవు ఈ నగరంలోనే గొప్ప వైణికుడివి. వీణను వాయించడంలో మేటివి. నీ వీణకు ఉన్న తీగలు వదులువదులుగా ఉన్నాయనుకో. నాదం పుడుతుందా? అని అడిగాడి. భగవాన్! పుట్టదు అన్నా సింహుడు. మరి ఆ తీగలనే చాలా గట్టిగా బిగించావనుకో.. ఏమవుతుంది? అని ప్రశ్నించాడు. భగవాన్ నాదం పుడుతుంది. కానీ మీటుతూ ఉంటే తీగలు తెగిపోతాయి అని బదులిచ్చాడు. సింహా నాదం పుట్టడానికి తీగలను ఎంత వరకూ బిగించాలో అంతవరకే బిగించావనుకో. అప్పుడు అతి మధురమైన నాదం పుడుతుంది. మనకు కావలసిన రాగం పలుకుతుంది. వీణ వీణగా ఉంటుంది అన్నాడు సింహుడు. వీణ అయినా అంతే.. మనిషైనా అంతే ఏ విషయంలోనైనా మనం ఆ చివరకో, ఈ చివరకో పోయి.. అక్కడే అంటిపెట్టుకొని ఉండకూడదు. మనం మధ్యలో.. మధ్యమ మార్గంలో ఉండాలి.అదే సరైన మార్గం అని చెప్పాడు బుద్ధుడు. బుద్ధుడి ఈ ఉపదేశం సర్వమానవాళికీ సర్వకాల సర్వావస్థలలో శిరోధార్యం. ❑



ఆధ్యాత్మికం

# ఏకాగ్రత ఎంతో అవసరం..

విద్యార్థులకే కాదు, ఉద్యోగినులు, గృహిణులకూ ఏకాగ్రత ముఖ్యమంటున్నారు నిపుణులు. చేసే పనిని మధ్యలోనే ఆపేయడం లేదా పూర్తిచేసిన పనిలోనూ నాణ్యత లోపించడానికి కారణం ఏకాగ్రత కొరవడటమే అని చెబుతున్నారు. దీన్ని పునరుద్ధరించుకోవడమెలాగో సూచిస్తున్నారు. ఉద్యోగినులు కెరియర్‌తోపాటు ఇంటిబాధ్యతలు, పిల్లల సంరక్షణను నిర్వర్తించాల్సి ఉంది. శారీరక అలసటతోపాటు బాధ్యతలతో తీవ్ర ఒత్తిడి, ఆందోళనకు గురవుతుంటారు. దీనివల్ల మానసికంగా అలసిపోయి ఏకాగ్రతకు దూరమవుతారు. ఒకపని చేస్తూ దాన్ని పూర్తి చేయకుండానే మరో పనిలో నిమగ్నమవడంతో ఏదీ సంపూర్ణంగా చేయలేకపోతుంటారు. ఆఫీస్ పని పూర్తిచేయడంలో ఆసక్తి తగ్గుతుంటుంది. ఇటువంటి సమస్యలకు దూరంగా ఉండాలంటే రోజూ ఎనిమిది గంటల నిద్ర తప్పనిసరి. అప్పుడే శరీరానికి మెదడుకూ ఒకేసారి పూర్తి విశ్రాంతి దొరుకుతుంది. రెండూ.. తిరిగి ఉత్తేజితమవుతాయి. పనిలో ఏకాగ్రత పెరిగి నైపుణ్యాలను ప్రదర్శించగలరు.



**దూరంగా..** సామాజిక మాధ్యమాలకు వీలైనంత దూరంగా ఉండండి. ధ్యాసంతా ఫోన్‌పైనే ఉంటే పనిపై ఆసక్తి తగ్గుతుంది. ఆఫీస్ లేదా ఇంట్లో వీలైనంత ఫోన్ వాడకాన్ని తగ్గించాలి. ఫోన్ ఫ్రీఅంటూ కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. ఏకాగ్రతను మళ్లిస్తున్న సోషల్‌మీడియా వినియోగాన్ని వీలైనంత తగ్గించుకుంటే చాలు.

**పజిల్స్..** శరీరంలోని అవయవాలన్నింటికీ ఇచ్చినట్లే మెదడుకూ వ్యాయామాన్నివ్వాలి. మెదడు చురుకుగా ఉంటేనే ఏకాగ్రత పెరుగుతుంది. పజిల్స్, సుడోకు, రిడిల్స్ పూర్తిచేయండి. ఇంట్లోవాళ్లు లేదా పిల్లలతో కలిసి చేస్తే మనసంతా ఉత్సాహంతో నిండుతుంది. వాళ్లందరితో కలిసి సరదాగా గడిపినట్లుగానూ ఉంటుంది ఏకాగ్రతా పెరుగుతుంది.

**వ్యాయామం..** ఉదయం లేద సాయంత్రం అరగంటసేపు చేసే వ్యాయామంతో మెదడుకు రక్తప్రసరణ జరుగుతుంది. దోపమైన్ హార్మోన్ విడుదలై మనసు ఉత్తేజితం అవుతుంది. ఇది పనిపై ఏకాగ్రతను పెంచుతుంది. వ్యాయామంలో భాగంగానే మెడిటేషన్‌కూ స్థానమివ్వాలి. దారిమళ్లించే రకరకాల వ్యాపకాల నుంచి మనసును ధ్యానం దూరంగా ఉంచుతుంది. మానసిక ఆందోళన ఒత్తిడిని తరిమేసి, ఏకాగ్రతను అందిస్తుంది. ❑

# ‘ఉస్తాద్ భగత్‌సింగ్’ కోసం భారీ సెట్

గబ్బర్‌సింగ్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్‌కల్యాణ్, బ్లాక్‌బస్టర్ దర్శకుడు హరీశ్‌శంకర్ రెండోసారి చేతులు కలిపారు.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై రవిశంకర్, నవీన్ యెర్నేని భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఉస్తాద్ భగత్‌సింగ్ నెక్ట్స్ షూటింగ్ షెడ్యూల్ త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది.. ప్రస్తుతం ప్రొడక్షన్ డిజైనర్ ఆనంద్ సాయి పర్యవేక్షణలో ఉస్తాద్ భతగ్‌సింగ్ కీలక షెడ్యూల్ కోసం భారీ సెట్‌ను నిర్మిస్తున్నారు. ఈ కీలక షెడ్యూల్‌లో పవన్‌తోపాటు సినిమాలో ఇతర ప్రముఖ తారాగణం



పాల్గొననుంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్, మొదటి ఫస్ట్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. పవన్‌కల్యాణ్ పోలీసు ఆఫీసర్‌గా, మాస్, ఎనర్జిటిక్, డైనమిక్ క్యారెక్టర్‌లో కన్పించనున్నారు. ఈచిత్రంలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల, హీరోయిన్‌గా నటిస్తోంది.. అశుతోష్ రానా, నవాబ్‌షా, కెజిఎఫ్ ఫేమ్ అవినాష్, గౌతమి , నర్రా శ్రీను, నాగమహేష్, టెంపర్ వంశీ సపోర్టింగ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈచిత్రం కోసం అగ్రశ్రేణి సాంకేతిక బృందం పనిచేస్తోంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు..

# శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ‘ఓహ్’

జీవిత బడుగు సమర్పణలో ఏకరీ ఫిలిమ్స్ పతాకంపై రఘురామ్ హీరోగా, కృతిశెట్టి, నైనా పాఠక్ హీరోయిన్స్‌గా ఇదివరకే పలు చిత్రాలకు దర్శకత్వం వహించిన సత్యనారాయణ ఏకరీ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం ఓహ్... కుటుమనాలి వంటి అందమైన ప్రదేశంలో మొదటి, రెండో షెడ్యూల్‌ను ఆగ్రాలో, మూడవ షెడ్యూల్ హైదరాబాద్‌లో విజయవంతంగా షూటింగ్ పూర్తిచేసుకుంది. ఈనెల 10 నుంచి రెండు ఫైట్స్ వరంగల్‌లో, 17 నుంచి గోవాలో మరోపాట చిత్రీకరించనున్నారు.. చిత్ర దర్శక, నిర్మాత సత్యనారాయణ మాట్లాడుతూ, కులుమనాలి బ్యాక్‌డ్రాప్



లో వస్తున్న ప్యూర్ లవ్‌స్టోరీ అన్నారు. మన భూమికి గ్రీనరీ ఎంత అవసరమో అలాగే మనం ఒక తెలుపును చూస్తే ఎలా ప్యూరిటీగా ఫీల్ అవుతామో ఈసినిమాకు అలాంటి ఫీల్ అయ్యే నేచర్ ఎంతో అవసరం అయినందున అక్కడున్న మంచుకొండలు, సెల యేర్లు ప్రకృతి అందాలతో ప్రేక్షకులకు కొత్త అనుభూతి నివ్వాలనే ఉద్దేశ్యంతో మనాలికి వెళ్లి షూట్ చేయటం జరిగింద న్నారు. ఇప్పటివరకు కులుమనాలి, ఆగ్రా, హైదరాబాద్ వంటి ప్రదేశాల్లోషూటింగ్ జరిగిందన్నారు. ఐదు పాటలు, మూడు ఫైట్లతో ప్రేక్షకులు మెచ్చేలా ఒక కొత్త ప్రేమకథను తెరకెక్కిస్తున్నామని తెలిపారు. అన్నికార్యక్రమాలు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 29న థియేటర్లలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. హీరో రఘురామ్ మాట్లాడుతూ, మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న అందమైన లొకేషన్స్‌లో తెరకెక్కుతోందన్నారు. ప్రేక్షకులు కొత్త అనుభూతికి గురవుతారని తెలిపారు. అవకాశం కల్పించిన మేకర్స్‌కు థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ కృతిశెట్టి, నైనా పాఠక్ తదితరులు మాట్లాడారు.

# ‘అన్‌స్టాపబుల్’ నాన్ స్టాప్ ఫన్‌రైడర్

**డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్‌స్టాపబుల్.. బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగానటిస్తున్నారు. ఈచిత్రంలో నక్షత్ర, అక్సాఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏ2బి ఇండియా ప్రొడక్షన్‌లో రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. జూన్ 9న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానున్న నేపథ్యంలో హీరో విజె సన్నీ మీడియాతో మాట్లాడారు.**

**బిగ్‌బాస్ తర్వాత ఎలాంటి అవకాశాలు వచ్చాయి?**

బిగ్‌బాస్ తర్వాత కొత్త నిర్మాణ సంస్థల నుంచి చాలా మంది సంప్రదించారు. అయితే కథలన్నీ ఎక్కువగా మాస్‌కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నవే వచ్చాయి.. నాకు కామెడీ థ్రిల్లర్, హారర్ కామెడీ కథలు చేయాలని ఉండేది.. పక్కింటి కుర్రాడిలా అన్పించే పాత్రలు చేయాలని ఉంది.. ఇలాంటి సమయంలో అన్‌స్టాపబుల్‌లాంటి అన్ లిమిటెడ్ ఫన్ కథ విన్నాను. బాగా నచ్చింది. కథ విన్నంతసేపు నవ్వుతూనే ఉన్నాను. కథనినమ్మి చేసిన చిత్రమిది..

**ఇందులో చాలా మంది సీనియర్ నటీనటులు ఉన్నారు కదా.. వాళ్లతో పనిచేయటం ఎలా అన్పించింది?**

చాలా ఫ్రెండ్లీగా చేశ్మాం. అందరూ చాలా మంది కంఫర్ట్‌జోన్ కల్పించారు. పృధ్వీగారితో మంచి స్నేహం ఏర్పడింది.. అలాగే పోసాని, రాజారవీంద్ర, రఘుగార్లు ఇలా అందరితోపనిచేయటం మంచి అనుభూతి. నన్నుఎపుడూ కత్తివాడిలా ట్రీట్ చేయలేదు. నేను నాటకరంగం నుంచి రావటం కూడ ప్లస్ అయ్యింది.



**సప్తగిరితో పనిచేయటం ఎలా అన్పించింది?**

సప్తగిరి చాలా ఎనర్జిటిక్. సీన్‌లో ఆయన ఉండే ఇన్వాల్వ్‌మెంట్ నెక్ట్స్‌లెవ్ ఉంటుంది. సీన్ ఇచ్చిన వెంటనే ఆయన ఒక ప్లాన్‌లో ఉంటాడు.. ఆ ప్లాన్‌ని మనం క్యాచ్‌చేసుకోవాలి.. తనని పరిశీలించాను కాబట్టి అతనికి తగట్టు నేను వెళ్లాలని డిసైడ్ అయిపోయాను.. చాలా స్పోర్టివ్ స్పిరిట్‌తోవర్క్‌చేశాం.

**కామెడీ ఎంటర్‌టైనర్ చేయటం ఇదే తొలిసారి కదా.. సవాల్‌గా అన్పించిందా?**

లేదు.. చాలా ఎంజాయ్ చేస్తూ సినిమా చేశా. నాకు కెమెరా కొత్తకాదు. కెమెరా నటన అలవాటే కాబట్టి చాలా ఎంజాయ్ చేశా.. కెమెరా ముందుకు వెళితే తెలియని ఎనర్జీ వచ్చింది.

**అన్‌స్టాపబుల్ టైటిల్ పెట్టటానికి కారణం?**

నేను బాలకృష్ణగారికి పెద్ద అభిమానిని.. అలాగే ఆ షోకి కూడ. ఈ టైటిల్ పెట్టాక డైరెక్టర్ రత్నబాబు గారిని అడిగాను. మన టైటిల్ అన్‌స్టాపబుల్ అన్ లిమిటెడ్ ఫన్‌ని రిప్రజెంట్ చేస్తుంది..అలాగే టైటిల్ జనాల్లో ఉంది కాబట్టి అన్‌స్టాపబుల్ యాప్ట్‌గా ఉంటుందని చెప్పారు.

**ఎలాంటి సినిమాలు, పాత్రలు చేయాలని అనుకుంటున్నారు?**

ఎటిఎం చూసి దర్శకుడు హరీశ్‌శంకర్‌గారు ప్రశంసించారు. ఆయన ప్రశంస నాలోఇంకా ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఏపాత్రనూనా చేయగలననే నమ్మకం ఉంది.. నేను ఏ పాత్ర చేయటానికైనా సిద్ధంగా ఉన్నాను.. ఒక ఆర్టిస్టుగా ముందుకు వెళ్లాలని ఉంది. హీరోగా ఓ పెద్ద హీరో సినిమాలో చిన్న క్యారెక్టర్ చేయటానికి కూడ రెడీగా ఉన్నాను.

**కొత్త ప్రాజెక్టుల గురించి?**

రెండు సినిమాలు జరుగుతున్నాయి. ఒకటి ఫన్, మరొకటి సస్పెన్స్‌థ్రిల్లర్.

# ప్రభాస్ తనలోని రాముడిని బయటకు తీసుకొచ్చారు : చినజీయర్



మానవునిలందరిలో రాముడున్నాడని అయితే ఆ రాముడిని బయటికి తేవటం అవసరం అని, నటుడు ప్రభాస్ తనలోని రాముడిని బయటకి తీసుకొచ్చాడని చినజీయర్‌స్వామి అన్నారు.. ఇలాంటి మహోన్నత కార్యక్రమాలు చేస్తున్న హీరో ప్రభాస్‌కు ఏడుకొండలపైన ఉన్న వెంకటేశ్వరుని ఆశీస్సులు పరిపూర్ణంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.. పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ నటించిన తాజా చిత్రం ఆదిపురుష్ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను మంగళవారం రాత్రి తిరుపతిలో ఘనంగా నిర్వహించారు.. ఇక్కడి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మైదానంలో జరిగిన ప్రీరిలీజ్ కార్యక్రమంలో త్రిదండి రామానుజ చినజీయర్‌స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జీయర్‌స్వామి శ్రీరాముని చరిత్రపై ఎన్నో ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. యువతరం తమలోని మంచివాడైన రాముడుని బయటకు తేవాలని జీయర్ పిలుపునిచ్చారు.

**పెళ్లా... తిరుపతిలోనే చేసుకుంటా: ప్రభాస్**

దర్శకుడు ఓంరౌత్ .. చరిత్రను సామాన్య మానవుడికి చూపించేందుకు ఈ దేశం ప్రపంచంలోని యువతకు చూపించేందుకు ప్రయత్నిస్తున్నందుకు భగవంతుడి ఆశీస్సులు అందుకుంటున్నారని అన్నారు. రాముడు మహాపురుషుడు అని, మానవజాతికి ఆదర్శనీయుడు అన్నారు. శ్రీరాముడుపూ చాలా సినిమాలు వచ్చాయని, కానీ ఆ తరం దాటిందని, ఇప్పటి తరానికి మళ్లీ రాముడు కావాలి అన్నారు. ఈ తరానికి సంబంధించిన టెక్నాలజీతో రాముడు కావాలన్నారు. అందుకు అనుగుణంగా విజువల్ టెక్నాలజీతో శ్రీరాముడుని చూపిస్తున్నారని అన్నారు. కేవలం దేశానికి మాత్రమే కాదు ప్రపంచానికే చూపిస్తున్నారని అన్నారు. ఆదిపురుష్ టీంకు నా ఆశీస్సులు అందజేస్తున్నానని జీయర్ స్వామి పేర్కొన్నారు. శ్రీరాముడిపై సినిమా తీశారు కాబట్టి తాను ఇలాంటి సినిమా వేదికపైకి తొలిసారిగా వచ్చానని జీయర్ స్వామి తెలిపారు. హీరో ప్రభాస్ మాట్లాడుతూ, జైశ్రీరామ్ అంటూ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అభిమానులకు ధన్యవాదాలు అన్నారు. అభిమానుల ఇచ్చిన ఎంకరేజ్‌మెంట్‌తోటీం ఒక యుద్ధం చేసిందన్నారు.. ప్రతిఒక్కరూ 20 గంటలపాటు ఈసినిమా కోసం పనిచేశారన్నారు. చిరంజీవిగారు అన్నారు .రామాయణం చేస్తున్నావారు అని అన్నారని. అందరికీ ఈ అదృష్టం దొరకదని, నీకు దొరకటం అదృష్టం అన్నారు. టీం మొత్తానికి ధన్యవాదాలు అన్నారు. తిరుపతిలోనే పెళ్లిచేసుకుంటాను ఎపుడైనా అన్నారు. ట్రైలర్ అందరినీ నచ్చిందన్నారు. ఈసినిమా చేయటం మా అదృష్టం అన్నారు. చినజీయర్‌స్వామిగారు ఈఈవెంట్‌కు రావటం మా అదృష్టమన్నారు.ఈ సినిమా అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. ఈచిత్రంలో జానకిగా కృతి నటించిందన్నారు. సీతా క్యారెక్టర్‌కు చాలా ఇంపార్టెంట్ అన్నారు. అందుకే ఆమెను ఎంపిక చేశారన్నారు. ఏడాదికి రెండు, మూడు సినిమాలు చేస్తానని అన్నారు. ఈవెంట్ కండక్టర్ ప్రశాంత్‌వర్మకు అభినందలు అన్నారు.

కృతిసనోన్, భూషణ్‌కుమార్, రాజేష్ నాయుడు, దర్శకుడు ప్రవీణ్ సత్తారు, వివక్ కూచిభొట్ల, తలానీ, తిరుపతి ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, టిసిరీస్ తరపున శిరీష్, నీరజ్‌జీ, కల్యాణ్‌జీ, షివాంగ్, యూవీ క్రియేషన్స్ నుంచి ప్రమోద్, విక్రమ్, రాఘవ్‌దూపే, వంశీ, చౌదరి, ఆదాబ్, రాజున్, టీం సభ్యులతోపాటు మనోజ్, గుల్షన్‌కుమార్ సతీమణి,

**జోరున వర్షంలో అభిమానుల కేరింతలు**

మంగళవారం రాత్రి తిరుపతిలో జరిగిన ఈ కార్యక్రమానికి నటీనటులు, సాంకేతిక స్బింది ముంబై నుంచి విచ్చేవారు.. అయితే ఆ తర్వాత కుండపోతగా కురుస్తున్నభారీ వర్షం రాత్రి దాకా కొనసాగింది.. ప్రభాస్ అభిమానులు తన అభిమాన హీరోని తన పూర్తి వైభవంతో శ్రీరాముడిగా చూసి ముందు ఆయన్ని చూడాలని ఉత్సాహంగా విచ్చేశారు.



న్యూ ఈవెంట్ పిక్: భార్య నమ్రతా శిరోద్కర్, కూతురు సితారతో సూపర్‌స్టార్ మహేష్‌బాబు

# నితిన్, రష్మిక చిత్రం మ్యూజిక్ సిట్టింగ్స్

యంగ్ హీరో నితిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న, టాలెంటెడ్ మేకర్ వంశీ కుడుముల కాంబినేషన్‌లో ‘విఎన్ఆర్ ట్రిఓ’ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం లో అత్యతం భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.. ఈచిత్రానికి జాతీయ అవార్డుగ్రహీత జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. చిత్ర బృందం చెన్నైలో మ్యూజిక్ సిట్టింగ్స్‌ను ప్రారం భించింది. ప్రముఖ లిరిక్ రైటర్ శ్యామ్ కాసర్ల కూడ ఇందులో చేరారు.. పనులు శరవేగంగా



ప్రారంభ మయ్యాయి.. ఈ కాంబినేషన్ ప్రేక్షకులకు పండుగలా ఉండబో తోంది.. ఈచిత్రంలో నితిన్ స్టైలిష్ అవతార్‌లో కన్పిస్తున్నారు. రష్మిక మందన్న అల్ట్రా మోడ రన్ లుక్‌లో కన్పించ నుంది.. నితిన్, రష్మిక పుట్టినరోజుల సంద ర్భంగా మేకర్స్ విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.. నటకిరీటి రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ చిత్రంలో కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేయనున్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్స్: రైజ్ ఆఫ్‌ది బీస్ట్స్



పాత, కొత్త పాత్రల సమ్మేళనాన్ని చూడాలనేది ట్రాన్స్‌ఫార్మర్స్ అభిమానులందరికీ ఒక కల.. ది ఫ్రాంచైజీ ఏడవ చిత్రం ట్రాన్స్‌ఫార్మర్స్ రైజ్ ఆఫ్ ది బీస్ట్స్, ఆ కల నిజమైందా. దర్శకుడు స్టీవెన్ కాపుల జూనియర్ చలన చిత్రం అంతటా అనే ఆహ్లాదకరమైన ఈస్టర్ గుడ్లు, మరి స్లీ విజువల్ నోడ్స్‌తో సహా నిర్ధారిస్తుంది. ఆటోబోటోలు, మరియు డిసెప్టికాన్‌ల మధ్య శాశ్వతమైన యుద్ధానికి మించి ట్రాన్స్ ఫార్మర్స్ సాగాను తరలించటం అతని లక్ష్యం.. ఆన్ ట్రాన్స్‌ఫార్మర్స్ రైజ్ ఆఫ్ ది బీస్ట్స్ థియేటర్లలో ఈనెల 9న ఇంగ్లీషు, హిందీ, తమిళ, మరియు యాంప్ 2డి, 3డి, 4డి మరియు ఐమ్యాక్స్‌లో తెలుగులో రాబోతోంది. దర్శ కుడు స్టీవెన్ కాపుల్ జూనియర్ మాట్లాడుతూ, మేం ఆటోబోట్‌లతో తొలిసారిగా మృగాలు ఇంటరాక్ట్ అవుతున్నామనాృఉ. లైవ్ యాక్షన్, మరియు కథ 90ల మధ్య జరుగుతుంది.. ఈ ధారావాహిక నిజంగా ప్రసారం అవయినపుడు , ఇది చాలా బాగుందన్నారు.. భిన్నమైందన్నారు.. ఇందులో ది ట్రాన్స్‌ఫార్మర్స్ ది మూవీకి కచ్చితంగా కొన్ని గౌరవాలు ఉన్నాయన్నారు.. మాకు ఓజీ ఉందన్నారు, వాయిస్ యాక్టర్ పీటర్ కల్లెన్ ఆప్టిమస్ ప్రైమ్ వాయిన్‌ను చేస్తున్నారన్నారు.. అయితే మా వద్ధ ప్రైమ్ ఒరిజినల్ కూడ ఉందన్నారు. గతానికి నివాళులు అర్పిస్తూనే మేం ఈచిత్రంలో బ్రాంచ్ చేస్తున్నామన్నారు.. కాబట్టి అభిమానులు దీన్ని ఆదరిస్తారని భావిస్తున్నామన్నారు. ఈ చిత్రానికి స్టీవెన్ కాపుల్ జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఆంథోనీ రామోస్, డొమినిక్ పిష్ బ్యాక్ నటించారు. ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# రామ్ మూవీ మైసూర్ షెడ్యూల్

బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మూవీ బోయపాట ర్యాపో షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. చిత్రబృందం మంగళవారం మైసూరులో చివరి షెడ్యూల్‌ను ప్రారంభించింది.. ఈనెల 15వరకు జరగనున్న ఈషెడ్యూల్‌లో ఓ ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్, ఓపాటను చిత్రీకరించనున్నారు.. ఈ షెడ్యూల్‌తో ఒక్కపాట మినహా సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. మైసూరు విమానాశ్రయంలో దిగిన రామ్ పోతినేని, శ్రీలీల కాండీడ్ పిక్చర్స్ పోస్టర్స్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. రామ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన



ఫస్ట్ థండర్ రామ్‌ను రగ్డ్ లుక్‌తోమాస్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేసింది. ఫస్ట్ థండర్‌కు మంచి స్పందన వచ్చింది.. తమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలు నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తున్నారు.

# ‘భీమదేవరపల్లి బ్రాంచి’

డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపల్లి నిర్మించిన చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి.. ఈచిత్రంలో బలగం ఫేమ్ సుధాకర్‌రెడ్డి, అంజి వల్గమాన్, సాయిప్రసన్న అభిరూప ప్రధాన పాత్రల్లో నటించారు. రమేష్ చెప్పాల రచన, దర్శకత్వంలో గ్రామీణ నేపథ్యంలో అత్యంత సహజమైన పాత్రలతో, నవ్విస్తూనే భావోద్వేగానికి గురిచేసేలా ఈసినిమాను తీర్చిదిద్దారు.. ఈ సినిమాలో రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్, సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, సీనియర్ నేత అదంకి దయాకర్ నటించటం సినిమా పై ఆసకి రేకెతిసోంది.. ఈ మధ్య భీమ దేవ



రపల్లి బ్రాంచి ప్రివ్యూషో చూసిన సినీ ప్రముఖులు ఐదురుగు మం త్రులు, ముగ్గురు ఎంపిలు ఈసిని మా ఆద్యంతం ఆకట్టుకుందని, రచయిత, దర్శకుడు రమేష్ చెప్పాలపై ప్రశంసలు కురిపిం చారు. ఈచిత్రం ఒక ఆర్గానిక్ గ్రామీణ చిత్రం. రెండు గంటలపాటు ప్రేక్షకుడిని నవ్వించే చిత్రమని మేకర్స్ తెలిపారు. మార్మ్యాల గ్రామంలో జరిగిన సంఘటన దేశవ్యాప్తంగా సెన్సేషనల్ అయ్యింది. ఆ హాట్ టాపిక్ ఆధారంగా ఈసినిమాను నియో రియలిజం జానర్‌లో చిత్రీకరించారు.. ఈ జానర్‌లో వస్తున్న మొదటి తెలుగు చిత్రం కావ టం విశేషం.. ప్రతిఒక్కరినీ తమ గ్రామానికి తీసుకెళ్తుందని అన్నారు. విడుదలకు సిద్ధమైన ఈచిత్రం నుంచి వచ్చిన పాటలు, ప్రమోషనల్ స్టఫ్ సినిమాపై ఆసక్తి రేకెత్తించింది.. ఈసినిమా కంటెంట్ నచ్చిమైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చింది. జూన్ 23న ఈచిత్రం రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు.

# ఆంధ్ర వారికే చేపపిల్లల కాంట్రాక్టులు!

- మత్స్యకారులను నిండా ముంచిన బిఆర్ఎస్ పార్టీ
- టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎవరూ కాంట్రాక్టర్లు లేరని, ఆంధ్రకు చెందిన కాంట్రాక్టర్లకే చేప పిల్లల కాంట్రాక్టులు ఇస్తున్నారని టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో అధికార పార్టీ కొత్త డ్రామాకు తెరలేపిందన్నారు. అధికార పార్టీ మత్స్యకారులను నిండా ముంచిందన్నారు. చేప పిల్లల పంపిణీలో 30శాతం కమిషన్‌లు తీసుకున్నారన్నారు. కమీషన్ తీసుకోకుండా ఏ పనిచేయడం లేదన్నారు. జూన్ 8న ప్రభుత్వ నిర్వహించే చెరువుల పండగను బహిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 8న చెరువుల పండగ చేయాలని అని ప్రజలను మరో విధంగా మభ్యపెట్టాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా మత్స్యకారులను మోసం చేస్తూ ఇప్పుడు ఇప్పుడు చెరువుల పండగ అని ఎట్లా నిర్వహిస్తారన్నారు. నాసి రకమైన చేప పిల్లలను పంపిణీ చేయటంతోటి 60శాతం ఉత్పత్తి అవ్వకుండానే చనిపోతున్నాయన్నారు. నాసిరకమైన ఎదిగిన చేపలను తింటున్న ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందన్నారు. ఆంధ్రా కంపెనీ పేర్లు మారుతాయి, కానీ సేమ్ కాంట్రాక్టర్లకు కాంట్రాక్టులు ఇస్తున్నారన్నారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా బిఆర్ఎస్ నేతలు వారి లబ్ది కోసం దళారీ దారులను దోచి పెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలనుమోసం చేస్తున్నారన్నారు. మత్యకారులు అందరు చెరువుల పండా చేయాలి, లేకపోతే సభ్యత్వం కాదని ప్రభుత్వం అంటుని, నాసిరకం చేప పిల్లలను పంపిణీచేస్తూ ప్రజల జీవితాల ఆరోగ్యాలతో ఆటలాడుతున్న వీళ్లకు సభ్యత, సంస్కారం ఉందా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న మత్యకారులు తమ హక్కులను కాపాడుకోవాలి అంటేప్రభుత్వం చేపడుతున్న జూన్ 8న చేపడుతున్న చెరువుల పండగను బహిష్కరిద్దామని పిలుపునిద్దామన్నారు. మత్యకారులందరూ ఒక్క తాటిపై రావాల్సిన అవసరం ఉందన్నారు.



మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర జలశక్తి అభియాన్ అధికారి వేద్‌వీర్ ఆర్య

## సిద్దిపేట జిల్లాలో నీటి సంరక్షణ చర్యలు భేష్

### కేంద్ర జలశక్తి అభియాన్ అధికారి వేద్‌వీర్ ఆర్య

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో నీటి సంరక్షణ చర్యలు సమర్థవంతంగా ఉన్నాయని కేంద్ర జలశక్తి అభియాన్ అధికారి వేద్‌వీర్ ఆర్య అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో నీటి సంరక్షణపై కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ అండ్ అడిషనల్ ఫైనాన్స్ సలహాదారు వేద్‌వీర్ ఆర్య నేతృత్వంలోని కేంద్ర జలశక్తి అభియాన్ బృందం సభ్యులు సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో నీటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. కేంద్ర జలశక్తి అధికారి వేద్‌వీర్ ఆర్యా మాట్లాడుతూ జిల్లాలో వర్షం నీటిని ఒడిసి పట్టడం, నీటి సంరక్షణకు జిల్లాలో చేపట్టిన పనులు చాలా బాగా ఉన్నాయని అభినందించారు. భూగర్భ జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చేపట్టిన ఫలితాలు కనబడుతున్నాయన్నారు. నీరు అనేది మానవ జీవితంలో అతి ముఖ్యమైందన్నారు. మానవ శరీరంలో సైతం 75 శాతం నీరు ఉంటుందన్నారు. నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు నీటి సంరక్షణ కోసం నీటి సంరక్షణ, వర్షం నీరును ఒడిసి పట్టేందుకు చెక్ డ్యాములు, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్ల నిర్మాణం, అటవీ ప్రాంతాల్లో రాక్ ఫీల్ డ్యామ్స్, చెక్ డ్యాములు, వాటర్ సాసర్ల నిర్మాణం, స్టంచుల నిర్మాణం, వ్యవసాయ రంగంలో వరికి బదులు తక్కువ సాగునీటితో సాగయ్యే అయిల్‌ఫామ్ తదితర ప్రత్యామ్నాయ పంటల సాగు, బిందు సేద్యం, గ్రామలు, మున్సిపాలిటీలలోనీటి సంరక్షణ కార్యక్రమాలపై సంబంధితశాఖ అధికారులు ప్రాజెక్టర్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజా మిల్‌ఖాన్, అటవీశాఖ అధికారి శ్రీనివాస్, డిఆర్డీఓ చంద్రమోహన్‌రెడ్డి, ఎడిఓ శివ ప్రసాద్, జిల్లా హార్టికల్చర్ అధికారి కవిత, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ అధికారులు తదిరతులు పాల్గొన్నారు.

## హోంలో ఉంటున్న బాలికపై అత్యాచారం

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జూన్ 6, ప్రభాతవార్త:** సంరక్షకుడే రాక్షసుడయ్యాడు. హోంలో ఆశ్రయం పొందుతున్న బాలికపై అత్యాచారానికి పాల్పడిన చిన్నాన్న ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన ఇది. తల్లిదండ్రులు లేని బాలికను సంరక్షించాల్సిన వాడే రాక్షసుడిగా ప్రవర్తించాడు. హోంలో ఆశ్రయం పొందుతున్న బాలికను తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. తల్లిదండ్రులులేని 15 యేళ్ల బాలికను ఏప్రిల్‌లో అమ్మమ్మతోపాటు చిన్నాన్న(28) వరుసయ్యే ఓ వ్యక్తి హోంలో చేర్పించారు. ఇటీవల పరీక్షలు ఉండటంతో వాటికి హాజరయ్యేందుకు ఆ బాలికను నిందితుడు తీసుకువెళ్లాడు. ఉన్నత చదువులు చదివిస్తానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాధిత బాలికకు ఓ సెల్‌ఫోన్ ఇచ్చి తిరిగి హోంలో దించి వెళ్లాడు. ఆ తర్వాత బాలిక సెల్‌ఫోన్‌ను రహస్యంగా భద్రపరుచుకుని అప్పుడపుడు నిందితుడితో మాట్లాడింది. ఇది గమనించిన హోంలోని ఇతర బాలికలు విషయాన్ని నిర్వా హకులకు తెలిపారు. బాలిక వద్ద నుంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్న నిర్వా హకులు ఆమెను ప్రశ్నించారు. దీనితో బాధిత బాలిక అసలు విషయం చెప్పింది. నిర్వాహకులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం స్వాధీనం

### ఇద్దరు నిందితుల అరెస్టు



నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న బంగారం

**శంషాబాద్ జూన్ 6, ప్రభాతవార్త :** ఇద్దరు స్మగ్లర్లు శరీర అంతర్భాగంలో బంగారాన్ని దాచుకొని తీసుకువస్తుండగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు పసికట్టి పట్టుకున్నారు. ఈ సంఘటన మంగళవారం తెల్లవారుజామున రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకున్నది. దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన ఇద్దరు ప్రయాణికులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా కస్టమ్స్ అధికారులు వారిని అనుమానించి తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులు పేస్టు రూపంలో తయారు చేసిన బంగారాన్ని తమ శరీర అంతర్భాగంలో దాచుకొని తీసుకువస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుండి ఒక్క వెయ్యి 705 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ కోటి రూపాయలకు పైగా ఉంటుందని కస్టమ్స్ అధికారులు తెలియజేశారు. స్మగ్లర్లు అనేక పద్దతుల ద్వారా బంగారాన్ని స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నప్పటికి ఎప్పటికప్పుడు కస్టమ్స్ అధికారులు వారి ఆట కట్టిస్తున్నారు. అయినప్పటికి నిందితులు బంగారాన్ని అక్రమంగా తీసుకువచ్చి పోలీసులకు పట్టుబడుతున్నారు.

## హోమిబాబా ఒలింపియాడ్స్ క్యాంప్ సెలక్షన్స్‌లో నారాయణ విద్యాసంస్థల జైత్రయాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** హోమిబాబా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్ జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఒలింపియాడ్స్‌లో నారాయణ విద్యార్థులు అదరగొట్టారు. ఓరియంటేషన్ కమ్ సెలక్షన్ క్యాపర్‌లో కఠినమైన ఎంపిక ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత, 6 మంది సభ్యుల బృందంలో ఇద్దరు నారాయణ విద్యార్థులు సోహం పెడ్నేకర్, కనిష్క జైన్‌లు ఎంపికయ్యారు. ఫైనల్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు. 2023 డిసెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు థాయ్‌లాండ్‌లో జరగనున్న 20వ ఐజెఎస్‌ఓ ఫైనల్స్‌లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించే జట్టులో 6 స్థానాలకు 2 స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా నారాయణ స్కూల్స్‌కి చెందిన విద్యార్థులు అర్హత సాధించి తమదైన ముద్ర వేశారు. ఐజెఎస్‌ఓ అనేది సైన్స్ పట్ల మక్కువతో పాటు 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న విద్యార్థుల కోసం ఒక అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే పోటీ. ఐజెఎస్‌ఓ ప్రధాన లక్ష్యం యువ విద్యార్థులలో శాస్త్రీయ జ్ఞానం, అవగాహనను ప్రోత్సహించటం, సైన్స్ పట్ల వారి ఆసక్తిని పెంపొందించటం. ఈ ప్లాట్‌ఫారమ్ వివిధ దేశాల నుంచి ప్రతిభావంతులైన యువకులను సవాలు చేసే శాస్త్రీయ పరీక్షల్లో పోటీ పడేలా చేస్తుంది.

పోటీలో పాల్గొనేవారు వారి సైద్ధాంతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, శాస్త్రీయ భావనలపై ఆచరనాత్మక అవగాహనపై పరీక్షించబడతారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ, పి. శరణి నారాయణ మీడియాతో మాట్లాడుతూ నేటీ పోటీ ప్రపంచానికి ధీటుగా నారాయణ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. సబ్జెక్టు బేసిక్స్‌పై స్ట్రాంగ్ ఫౌండేషన్‌తో పాటు ఫండమెంటల్స్‌లో కూడా సమగ్ర అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్కూల్ విద్యకు ఆధునిక విద్యావిధానాలు జోడించి విద్యనందిస్తున్నామన్నారు. నేటి పోటీ ప్రపంచం విసిరే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ నిరంతరం విజేతగా నిలిచేలా ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థుల్లో నింపుతున్నామన్నారు. ఘన విజయం సాధించిన విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కె.పునీత్ ప్రత్యేకంగా అభినందించారు.

### ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో పిజిక్స్ ఒలింపియాడ్‌లో అపూర్వ ప్రతిభ చూపిన నారాయణ విద్యార్థులు

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్, భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ అస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ జూనియర్ విభాగంలో అద్భుత ప్రతిభతో నారాయణ విద్యార్థులు అకట్టుకున్నారు. 2023 సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు గ్రీస్‌లో జరగనున్న ఐఓఏఏ జూనియర్ విభాగంలో భారత దేశానికి ప్రాతనిధ్యం వహించే జట్టులో 3 స్థానాల్లో 2 స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన విజయాన్ని సాధించారు. ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో భారత దేశం తరఫున ప్రాతినిధ్యం వహించడానికి ముగ్గురు విద్యార్థుల్ని కౌన్సిల్ ఎంపిక చేసింది.

ఇది ఇండియన్ నేషనల్ ఆస్ట్రానమీ(జూనియర్) ఒలింపియాడ్(ఐఎన్ఏఓ జూనియర్) ఆధ్వర్యంలో కార్యక్రమం ద్వారా నిర్వహించబడినది. కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా పదో తరగతి విద్యార్థి నారాయణ సిద్దార్ద్ గోపాల్ ఓరియంటేషన్-కమ్-సెలక్షన్ క్యాంప్(ఓసిఎస్‌సి)లో థియరీ, ప్రాక్టికల్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న మరో నారాయణుడు సాత్విక్ పట్నాయక్, అతనితో ఎంపికైన జట్టులో సభ్యునిగా చేరాడు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు సింధూర, పి.శరాణిమ మాట్లాడుతూ ఈ గర్వించదగ్గ క్షణాన్ని పంచుకుంటూ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. అవిశ్రాంతగా మద్దతు ఇచ్చిన అధ్యాపకులు, మార్గదర్శలకు కృతజ్ఞతలు తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

### బాధిత కుటుంబాలకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పరామర్శ

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 6, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని రేగడిగడ్డ తండా శివారులో సోమవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. వివరాల్లోకి వెళ్తే.. అభంగపట్నం, మల్కాపూర్ గ్రామాలకు చెందిన వడ్డె పెద్దరాజు, కుమారస్వామిలు ఇద్దరు బైక్, టీవీఎస్ చాంప్‌పై బయలుదేరారు. రేగడిగడ్డ తండా వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. అభంగపట్నం గ్రామానికి చెందిన వ్యక్తి హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. మరోవ్యక్తి మల్కాపూర్‌కు చెందిన రోజూకూలీ. బైక్‌పై అతని భార్య కూడా ఉండడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండడంతో మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సోమవారం రాత్రి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని బాధితులకు భరోసానిచ్చారు.



మంత్రి గంగుల కమలాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## 130 బిసి కులాలకు రూ. లక్ష రుణానికి చర్యలు తీసుకోండి

### మంత్రి గంగుల కమలాకర్‌కు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** గతంలో సిఎం కెసిఆర్ ప్రకటించిన విధంగా బిసిబంధు పథకం ప్రవేశపెట్టి ఒక్కో కుటుంబానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని అలాగే ఇటీవల ప్రకటించిన లక్ష రూపాయల రుణం పథకాన్ని బిసి జాబితాలోని 130కులాలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఎంపి. ఆర్.కృష్ణయ్య బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను కోరారు. ఈమేరకు మంగళవారం సెక్రటేరియట్‌లోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రం వ్యాప్తంగా బిసిలలో ఉన్న 16 ప్రధాన డిమాండ్లపై చర్చించి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసిబంధు, లక్షరుణంతోపాటు పెండింగ్‌లో ఉన్న 5లక్షల 47వేల దరఖాస్తులకు రుణాలు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. అలాగే విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు పూర్తి ఫీజులు చెల్లించాలని కోరామన్నారు. మంత్రి స్పందిస్తూ తమ డిమాండ్లను ముఖ్యమంత్రితో చర్చించి బిసిలలోని అన్నికులాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, అల్లంపల్లి రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై సర్కారు కక్ష పూరితచర్యలు

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఒక వైపు దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని, మరోవైపు రైతుల పట్ల కక్ష పూరిత చర్యలకు పాల్పడుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టుసాయికుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రకు వెళ్లి కిసాన్ సర్కార్ అని ప్రగల్భాలు పలకడం కాదు, రాష్ట్రంలో బాధ పడుతున్న రైతుల కన్నీళ్లు తుడవాలి. రూ. 2లక్షల తీసుకున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదా? రూ. 3లక్షల కమిషన్ తీసుకుని దళిత బంధు ఇవ్వలేదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ నెంబర్ వన్ అంటున్నావు, నేను చేప్తున్న ఆరోపణలపై స్పెషల్ సిట్ వేయాలని డిమాండ్ చేయాలన్నారు. దళిత బంధులో కమిషన్ తీసుకోవటం లేదని నిరూపిస్తే, నేను రాజకీయ సన్యాసం తీసుకోవటానికి కూడా రెడీ అన్నారు. నూతన సచివాలయం వద్దకు సాధారణ ప్రజలకు కాదు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా ఆంక్షలు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలకు అడుగడుగునా అన్యాయం జరుగుతుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణలో అధికారంలోకి వస్తాయని అనుకుంటున్నాయి, అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ కాదు అన్నారు. సూర్యాపేటలో పెద్ద ఎత్తున బిసి గర్జన సభ పెట్టాలని అని యోచిస్తున్నామన్నారు.



మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు

## గ్రూప్-1పేపర్ లీకేజీపై రాష్ట్రపతి, ప్రధానికి లేఖ రాశాం

### ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** గ్రూప్-1 పేపర్ లీకేజీపై రాష్ట్రపతి, ప్రధానికి లేఖ రాసినట్లు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ తెలిపారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నేరస్థులతో మళ్లీ పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. గ్రూప్ 1 పేపర్ లీకేజీలో ఎ1లో ఉన్న ప్రవీణ్‌కి గ్రూప్ 1 పరీక్ష రాయడానికి బోర్డు సెక్రటరీ అనితా రామచంద్రరణన అనుమతి ఎలా ఇస్తారనిప్రశ్నించారు. గత సంవత్సరం ఆగస్టు 26న జూనియర్ లైన్‌మెన్ పరీక్షల్లో మాస్ కాపియింగ్ జరిగిందని పోరాటం చేస్తే దాని రద్దు చేస్తామన్నారు. మళ్లీ ఫిబ్రవరి 2న జూనియర్ లైన్‌మెన్ పరీక్ష నిర్వహించారన్నారు. అసిస్టెంట్ ఇంజనీరింగ్ పరీక్ష రెండు బోర్డులు నిర్వహించాయి.

అందులో రమేష్ లీక్ చేసిన పేపర్ ఏంటో బయటపెట్టాలి. రమేష్‌పేరు బయటకు రాగానే రిజల్ట్ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కీసరలో గీతాంజలి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మాస్ కాపియింగ్ జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని బోర్డుల పేపర్లు లీక్ చేసిందన్నారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు కూడా ప్రభుత్వ తప్పుని కప్పి పుచ్చుతున్నారన్నారు.

## సామ్రాజ్యవాదులకు తలొగ్గుతున్న నయా ఫాసిస్టు ప్రధాని మోడీ

- ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకుడు ప్రొ. ప్రభాత్‌పట్నాయక్





ప్రసంగిస్తున్న ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకుడు ప్రొ. ప్రభాత్ పట్నాయక్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 6, ప్రభాతవార్త:** అంతర్జాతీయ సామ్రాజ్యవాదులకు తలొగ్గుతున్న నయా ఫాసిస్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ అన్నారు. వ్యవసాయాన్ని సరుకుగా మార్చడమే లక్ష్యంగా సామ్రాజ్యవాదులు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అందుకు అనుగుణంగా మూడు వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అరిబండి ఫౌండేషన్, తెలంగాణ రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మారుతున్న సంబంధాలు, వాతావరణం, వ్యవసాయ జాతీయ విధానం-వానాకాలం పంటల సాగుపై రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అరిబండి లక్ష్మీనారాయణ స్మారకోపన్యాసంలో ప్రభాత్ పట్నాయక్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదులు వ్యవసాయ రంగంలోకి చొచ్చుకొస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుపండిస్తున్న పంటల్లో వాణిజ్యం లేదని, మొఘల్ సామ్రాజ్యంలోనూ ఆ పరిస్థితులు లేవని అన్నారు. పెట్టుబడిదారల మార్కెట్‌కు వ్యవసాయ ఉత్పత్తులను సరుకుగా మార్చేందుకు పెట్టుబడిదారులు అన్నిరకాలుగా ప్రయత్నాలు చేసిందని, అందుకు రైతుల భూములను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలనేది వారి కుట్రగా ఉందన్నారు.

సాగు విస్తీర్ణంతో పాటు ఉత్పాదకత పెరిగింది కానీ, పెట్టుబడిదారి విధానానికి అనుకూలంగా మారలేదని, అందుకనే వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యారని అన్నారు. దేశ ప్రజల అవసరాలు తీర్చుకుంటూనే విదేశాలకు వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేసేస్థాయికి చేరుకున్నాయని అన్నారు. ఈ క్రమంలో నయా ఉదారవాద విధానాలు అమల్లోకి వచ్చాయని అన్నారు. భిన్నమైన పద్ధతులతో పేద దేశాలను దోచుకునేందుకు సామ్రాజ్యవాదులు ఉదారవదా విధానాలను ప్రారంభించారని విమర్శించారు. వేతనాలు కత్తిరించడం, వడ్డీరేట్లు పెంచడం, సబ్సిడీలు తగ్గించడం, అంతర్జాతీయ మారకం రేటులో మార్పులు చేయడం వంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. అఃలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణణ్ మాట్లాడుతూ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తాయని, వ్యవసాయ ఉత్పత్తులకు 50శాతం కలిపి మద్దతు ధర నిర్ణయిస్తామంటూ మోడీ హామీ ఇచ్చారని అన్నారు. వ్యవసాయరంగం సంక్షోభ ఫలితంగా దేశంలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్తే వారిచే పెత్తనం అవుతుందన్నారు. వ్యవసాయ రంగ నిపుణులు డాక్టర్ అల్దఫ్ జానయ్య మాట్లాడుతూ ఆహారభద్రత కల్పించడానికి గత ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి, రైతు సంఘం నేతలు బొంతల చంద్రారెడ్డి, పి.జంగారెడ్డి, అరబండి ఫౌండేషన్ డాక్టర్ అరిబండి మనోహర్, డాక్టర్ అరిబండి అనీల్‌కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ రాజిరెడ్డి, ఎఐకెఎస్ జాతతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి.సాగర్, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, ప్రొఫెసర్ జలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించండి

### తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొ.కోదండరాం అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 17,282 మంది రేషన్ డీలర్లు చేస్తున్న సమ్మెకు టిజెఎస్ పార్టీ తరుపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్లు తమ న్యాయమైన 22 డిమాండ్ల సాధన కోసం సమ్మెకు దిగారన్నారు. గత కొన్ని నెలలుగా డీలర్లు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకునిపోయినా పట్టించుకోలేదన్నారు. గత మూడు నెలల నుంచి రేషన్ డీలర్లకు రావాల్సిన కమిన్‌ను ప్రభుత్వం ఇంత వరకు చెల్లించలేదన్నారు.


వీటిని వెంటనే చెల్లించాలన్నారు. గతంలో రేషన్ షాపుల ద్వారా తొమ్మిది రకాల వస్తువులను పంపిణీ చేసేవారని, దీంతో కొంత ఎక్కువగా కమిషన్ వచ్చేదని తెలిపారు. నేడు ఒక బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారని, దీంతో రూ.8000కు మించి కమిషన్ రావడం లేదన్నారు. ఈ వచ్చే అరకొర కమిషన్‌లోనే డీలర్లు హమాలీల ఖర్చు, గోనె సంచుల ఖర్చులు భరించాల్సి వస్తుందన్నారు. ఇకనైనా డీలర్ల న్యాయపరమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# ఫైనల్‌కోసం కెప్టెన్ల ఫొటోషూట్

**లండన్:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిఫ్ ఫైనల్‌కు అంతా సిద్ధం అయింది. బుధవారం ఓవల్ వేదికగా టీమిండియా ఆస్ట్రేలియాలు ఫైనల్ ఆడుతున్నాయి. ఇరుజట్లకు చెందిన కెప్టెన్లు ఫొటో సెషన్‌లో పాల్గొన్న ఫొటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. కెప్టెన్స్ ఫొటో ఈవెంట్‌లో పాల్గొన్న టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ప్యాట్‌కమిన్స్‌లు తమతమ అభిప్రాయాలు వెల్లడించారు. ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ సూచించే గద (మేస్)తో ఆ ఇద్దరూ ఫొటోలు దిగారు. ఫైనల్ వరకూ చేరేందుకు ఎంతోశ్రమించామని ఇక మేస్‌ను అందుకోవడమే తమ లక్ష్యమని ఆసీస్‌కెప్టెన్ కమిన్స్ అన్నాడు. ఇక్కడకు రావడం సంతోషంగా ఉందని ఎన్నో విజయాలను దక్కించుకోవాల్సి వచ్చిందని, దేశీయంగానే కాకుండా విదేశీ టూర్లలోను సక్సెస్‌సాధించామని కమ్మిన్స్ అన్నాడు. గత కొన్నాళ్లనుంచి తమ బృందం అద్భుతప్రదర్శనతో ఉందని అన్నారు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ఫైనల్‌పై మాట్లాడుతూ గడచిన కొన్నేళ్లనుంచి తమజట్టు నిలకడగా క్రికెట్ ఆడుతున్నట్లు చెప్పాడు. టోర్నమెంట్ చాలా టఫ్‌గా సాగిందని, రెండేళ్లనుంచి నిలకడగా ఆడటంవల్లనే ఈదశకు చేరుకున్నట్లు రోహిత్ అన్నాడు. అన్నిరంగాల్లో రాణించాలన్నారు. మూడుశాఖల్లోను బలంగా ఉన్నట్లు రోహిత్‌చెప్పాడు. ఫైనల్‌కోసం రోహిత్‌సేన కఠోరంగా శ్రమిస్తోంది. ఇరుజట్లకు ఓవల్ తటస్థ వేదిక అవుతోంది. రెండు జట్లకు సొంత అభిమానులు మద్దతులేదు. అయినా ఎక్కడ ఆడినా తమకు కొంత మద్దతుంటుందని రోమిత్ అన్నాడు. న్యూట్రల్ వేదికలపై ఆడటం తమకు అలవాటే అని అన్నాడు. ఆస్ట్రేలియా ఇప్పటివరకూ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలవలేదని ట్రోఫీ సొంతంచేసుకుంటామన్న నమ్మకం ఉందని కెప్టెన్ కమిన్స్ తెలిపాడు.

# ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌కు ఐసిసి నామినీలు




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్ మండలి మేనెలకు గాను ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు నామినీల వివరాలను ప్రకటించింది. గడచిన నెలలో వన్డేల్లోప్రదర్శన ఆధారంగానామినీస్ ఎంపిక జరిగి నట్లు ఐసిసి వెల్లడించింది. పురుషులతోపాటు మహిళల క్రికెట్‌నుంచి చెరోముగ్గురిపేర్లను ఐసిసి ప్రకటించింది. పురుషుల విభాగంలో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్, బంగ్లాదేశ్ క్రికెటర్ నజ్ముల్ హోస్సేన్‌షాంటో, ఐర్లాండ్ ప్లేయర్ హ్యారీ టెక్టార్ రేసులో ఉన్నారు. మహిలల కేటగిరీనుంచి శ్రీలంక ప్లేయర్స్ చమారి ఆటపట్టు, హర్షిత మాధవి, థాయిలాండ్‌క్రికెటర్ థిపోట్చా పుత్తవాంగ్‌నామినీస్‌గా ఉన్నారు. స్వతంత్ర ఐసిసి అకాడమీతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఓట్లువేసి విజేతలనునిర్ణయిస్తారు. వచ్చేవారం విజేతలను ఐసిసి ప్రకటిస్తుంది. బాబర్ ఆజమ్ న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 3,4,5,వన్డేల్లో వరుసగా 54,107, 117 పరుగులుచేసాడు. నజ్ముల్ షాంటో ఐర్లాండక్షతో మూడు మ్యాచ్‌ల వన్డేల సిరీస్‌లో 44,117, 35 పరుగులుచొప్పున చేసాడు. హ్యారీ టెక్టార్ బంగ్లాదేశ్‌లోమూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 21,140, 45పరుగుల రికార్డుసాధించాడు.

# డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఆ నలుగురే కీలకం!

**లండన్:** ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ మరో 24 గంటల్లో ప్రారంభం కానుంది. ఓవల్‌మైదానంలో ఈబ్లాక్‌బస్టర్‌మ్యాచ్‌కు తెరలేస్తోంది. మేటిజట్లు అయిన ఆస్ట్రేలియా, భారత్ అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధం అవుతున్నాయి. పదేళ్లుగా ఐసిసి టైటిల్‌కోఒసం నిరీక్షిస్తున్న టీమిండియాకు ఇదొక మంచి ఛాన్స్. ఈమెగా ఫైనల్‌లో ఆసీస్‌ను ఓడించడం భారత్‌కు అంత సులువేమీ కాదని క్రికెట్ పండితుల అంచనా. భీకరమైన పేస్‌దళం, అనుకూలించే స్థితులు, ఇవే ఆసీస్‌ను ఫేవరేట్‌గా నిలబెడుతున్నాయి. అందువ్లనే రోహిత్‌కు ఈమ్యాచ్ కఠిన పరీక్షే. ఈమ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించాలంటే నలుగురు ఆటగాళ్ల సత్తాచాటాలి. ఈ నలుగురు చెలరేగితే టీమిండియా విజయం సులువే అవుతుంది. వారిలో మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ చెలరేగితే ఆసీస్‌కు కష్టాలే. భారత్‌జట్టు బ్యాటింగ్‌కు కోహ్లీ బ్యాక్‌బోన్. ఆతడు సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. ఐపిఎల్‌లో రెండుసెంచరీలుచేసాడు. ఆస్ట్రేలియాతోజరిగిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలోను విరాట్‌ప్రదర్శన మెరుగుపడింది. నాలుగు మ్యాచ్‌ల్లో 297 పరుగులుచేసాడు. ఆసీస్‌పై కోహ్లీకి మంచి రికార్డు ఉంది. ఇంగ్లండ్ గడ్డపై ఆడిన అనుభవం కూడా ఉంది. ఈ మ్యాచ్‌లోకోహ్లీ మూడంకెల స్కోరు అందుకుంటే టీమిండియా విజేత అవుతుంది. ఇక కెప్టెన్ రోహిత్‌శర్మ మరింతగా రాణించాలి. కొత్తబంతిని ఎదుర్కొనకే రోహిత్‌క్రీజులో నిలిచి శుభారంభం ఇస్తే ఇతర బ్యాటర్లకు సులువవుతుంది. ఐపిఎల్‌లో రాణింపులేని రోహిత్ గవాస్కర్‌ట్రోఫీలో 242 వరుగులుచేసాడు. ఓవల్‌మైదానంలో ఆతడికి ఒక సెంచరీకూడా ఉంది. అదేజోరు కొనసాగించాలి. ఇక టీమిండియా ప్రధానపేసర్ మహ్మద్‌షమీ సత్తా చూపించాలి. ఓవల్‌పిచ్ పేస్‌కు అనుకూలంగా ఉంటుంది. షమీ చెలరేగితే ఆసీస్‌కు కష్టాలు తప్పవు. ఇంగ్లండ్‌లో షమీకి మంచి రికార్డు ఉంది. 13 మ్యాచ్లల్లో ఆతడు 38 వికెట్లుతీసాడు. ఇక రవీంద్రజడేజా రాణించడంపై టీమిండియా ఛాన్స్‌లు ఆధారపడి ఉన్నాయి. ఐపిఎల్‌లో సంచలనప్రదర్శనతో చెన్నై ఛాంపియన్‌గా నిలవడంలో కీలకపాత్రపోషించిన జడేజా అదేజోరు డబ్ల్యుటిసి ఫైనల్‌లో కొనసాగించాలి. లోయరార్డర్ బ్యాట్‌తో, ఇటు బౌలింగ్‌లోనూ సత్తాచాటాలి. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో జడేజా 22 వికెట్లతో సత్తాచూపించాడు.



# ఫ్రెంచ్‌ఓపెన్‌లో సెమీస్‌కు సబలెంక



**ప్యారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ 2023 టోర్నీలో బెలారస్ టెన్నిస్ స్టార్‌ప్రపంచ రెండో ర్యాంకర్ ఎరీనా సబలెంక జోరుతో ఉంది. అద్భుత ప్రదర్శనతో సబలెంక సెమీఫైనల్‌కు వెళ్లింది. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో రెండోసీడ్ సబలెంక 6:4, 6:4 తేడాతో ఉక్రెయిన్‌స్టార్ స్విటోలినాను ఓడించింది. మెరుగైన ఆటతీరుతో చెలరేగిన సబలెంక వరుస సెట్లలో విజయం సాధించి స్విటోలినాను మట్టికరిపించింది. సబలెంక పూర్తి ఆధిపత్యం చెలాయించడంతో స్విటోలినా కనీస పోటీ ఇవ్వలేకపోయింది. ముందురోజు అర్థరాత్రి జరిగిన ప్రీక్వార్టర్స్‌లో రెండోసీడ్ ఎరీనా సబలెంక 7:6, 7:5, 6:4తో అమెరికా సీడెడ్‌క్రీడాకారిణిస్లోణ్ స్టీఫెన్స్‌ను ఓడించింది. అలాగే మహిళల సింగిల్స్ నాలుగో రౌండ్‌లో ఆమె 6:3, 6:1తో అమెరికాకు చెందిన పెరాను చిత్తుచేసింది. ఆరోసీడ్ కోకోగాఫ్ అమెరికా క్రీడాకారిణి కూడా క్వార్టర్స్‌లో చోటుసాధించింది. నాలుగో రౌండ్‌లో ఆమె 7:5, 6:2తో ష్మిడ్లోవా(స్లోవేకియా)పై విజయంసాధించింది. పురుషుల సింగిల్స్‌లో నాలుగోసీడ్ నార్వేకు చెందిన రూడ్ క్వార్టర్స్‌లోకి వచ్చాడు. నాలుగో రౌండ్‌లో ఆతడు 7:6,7:3, 7:5, 7:5తో చిలీకి చెందిన జారీని ఓడించాడు. మ్యాచ్‌లో పది ఏస్‌లు సంధించిన రూడ్ 30 విన్నర్లుకొట్టాడు. జారీ గట్టిపోటీ ఇచ్చినా 678 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. ఆరోసీడ్ డెన్మార్క్ ఆటగాడు సీడ్‌రూన్‌కూడా తది ఎనిమిదిలో చోటు దక్కించుకున్నాడు. హోరాహోరీ మ్యాచ్‌లో ఆతడు 7:6, 7:3, 3:6, 6:4, 7:6, 10:6తో అర్జెంటీనాకు చెందిన సెరుండోలో ను ఓడించాడు. మరోప్రీక్వార్టర్స్‌లో ఐదో సీడ్ గ్రీస్ కు చెందిన సీడ్ సిట్సిపాస్ 7:5, 6:3, 6:0తో ఆస్ట్రియాకు చెందిన ఆఫ్నర్‌ను మట్టికరిపించాడు.

# రోహిత్‌శర్మ కుడివేలికి గాయం

## అయినా మ్యాచ్‌కు వస్తాడని అంచనా

**లండన్:** డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్‌కు ముందే టీమిండియాకు షాక్ తగిలింది. టీమ్‌కెప్టెన్ రోహిత్‌శర్మ వేలికి గాయం అయింది. నెట్స్‌లో రోహిత్ బ్యాటింగ్‌ప్రాక్టీస్‌చేస్తుండగా ఆతని ఎడమచేతి బొటనవేలికి గాయమైనట్లు సమాచారం. బౌలర్‌వేసిన బంతి బలంగా తాకడంతో రోహిత్ నొప్పితో విలవిల్లాడినట్లు తెలుస్తోంది. రోహిత్ తన బొటనవేలికి టేపు చుట్టుకుంటున్న ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. గాయం వార్తలకు ఇవి బలంచేకూరుస్తున్నాయి. ఈ గాయంతో హిట్‌మ్యాన్ ప్రాక్టీస్‌నుంచి తప్పుకుని విశ్రాంతి తీసకున్నట్లు తెలుస్తోంది. చకీలకఫైనల్‌మ్యాచ్‌కు ముందు రోహిత్‌శర్మ గాయపడినట్లు వస్తున్న వార్తలపై అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే రోహిత్ గాయం అంత పెద్దదేమీ కాదని మ్యాచ్‌లో పాల్గొంటాడని సిబ్బంది చెప్పారు. బ్యాటర్‌గానే కాకుండా కెప్టెన్‌గా రోహిత్ అవసరం జట్టుకు ఎంతో ఉంది. ఈ ఫైనల్‌కు ఆతడుదూరం అయితే టీమ్ మొత్తం బలహీనంగా మారుతుందని అంచనా. అయితే తుది జట్టు ఎంపికపై బుధవారమే నిర్ణయం తీసుకుంటామని, ఆటగాళ్లందరినీ సిద్ధంగా ఉండాలని చెప్పామని కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. తన సారథ్యంలో టీమిండియాకు రెండుమూడు ఐసిసి ట్రోఫీలు అందించాలని ఉందని రోహిత్‌శర్మ తెలిపాడు. ఆదిశగానే తాను జట్టును నడిపించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పాడు.

# ఫుట్‌బాలర్ వినియస్‌పై జాతివివక్ష ప్రదర్శనలు

## ఏడుగురు నిరసనకారులకు భారీ జరిమానా



**రియోడిజెనీరో:** బ్రెజిల్‌స్టార్ రియల్‌మాడ్రిడ్ ఫుట్‌బాలర్ వినియస్ జూనియర్‌కు ఫ్యాన్స్‌నుంచి చేదు అనుభవం ఎదురైంది. స్పానిష్ లీగ్‌లోభాగంగా గతనెల 21న జరిగిన మ్యాచ్‌లో వినిషియస్‌కు వ్యతిరేకంగా కొందరు దిష్టిబొమ్మను దగ్ధంచేయడంతోపాటు గోబాక్‌టు యువర్ కంట్రీ అంటూ నినాదాలుచేసారు. ఈసంఘటనపై స్పెయిన్ యాంటి వయలెన్స్ కమిషన్ సీరియస్ అయింది. లైవ్‌మ్యాచ్‌సమయంలో ఒక సాకర్‌ప్లేయర్‌పై జాతివిక్ష వ్యాఖ్యలుచేయడంతోపాటు దిష్టిబొమ్మ దహనంచేసినందుకు 60,001 యూరోలు అంటే భారత కరెన్సీలో సుమారు ఐదు లక్షలజరిమానా, రెండేళ్ల నిషేధం విధించింది. నల్లజాతీయుడైన జూనియర్‌కు ఈ వివక్ష కొత్తేమీకాదు. ఐదేళ్లక్రితం బ్రెజిల్‌నుంచి స్పెయిన్‌కు వచ్చినప్పటినుంచి జాతివిక్షను ఎదుర్కొంటున్నాడు. జనవరిలో రియల్‌మాడ్రిడ్, అట్లెటికో మాడ్రిడ్‌మధ్య మ్యాచ్లఓనూ జూనియర్ వివక్షకు గురయ్యాడు. స్పానిష్ క్లబ్ వెలెన్సియా నినాదాలుచేసిన ముగ్గురు అభిమానులకు జరిమానా విధించారు. ఒకేడాదిస్టేడియంలోకి అడుగుపెట్టకుండా నిషేధించింది.


# లక్ష కోట్ల డాలర్లకు ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ

**న్యూఢిల్లీ, జూన్ 6:** భారత ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ ఆరు రెట్ల వృద్ధితో 2023 నాటికి ఒక లక్ష కోట్ల డాలర్లకు చేరుకుంటుందని గూగుల్, టెమాసెక్, బైన్ అండ్ కంపెనీ సంయుక్త నివేదిక మంగళవారం ప్రకటనలో తెలిపింది. ప్రధానంగా ఇ-కామర్స్ రంగం మద్దతుతో ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని సాధిస్తుందని నివేదిక అభిప్రాయపడింది. 2022 నాటికి దేశ ఇంటర్నెట్ ఆర్థిక వ్యవస్థ 155-175 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇంటర్నెట్ వృద్ధి హై-స్పీడ్ ఇంటర్నెట్ యాక్సెస్, పెరిగిన ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ కంటెంట్ వినియోగం ద్వారా వేగవంతం అయ్యేందుకు అవకాశం ఉందని నివేదిక అంచనా వేస్తున్నట్లు గూగుల్ ఇండియా కంట్రీ మేనేజర్, వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా అన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా చాలా వరకు కొనుగోళ్లు డిజిటల్‌గానే జరుగుతాయి. స్టార్టప్‌లు డిజిటల్ వినియోగాన్ని మరింత పెంచనున్నాయి. కరోనా మహమ్మారి తర్వాత చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, పెద్ద సంస్థలు పోటీ పడి మరీ డిజిటల్ టెక్నాలజీని వినియోగించడం ప్రారంభించాయని సంజయ్ గుప్తా తెలిపారు. నివేదిక ప్రకారం 2022 నాటికి రిటైల్ ఇ-కామర్స్ వ్యాపారం రూ.5.37 లక్షల కోట్ల నుంచి 2030 నాటికి రూ.31.4 లక్షల కోట్లతో 5-6 రెట్లు పెరగనుంది. బి2బి ఇ-కామర్స్ 14 రెట్ల వృద్ధితో రూ.8.8 లక్షల కోట్లకు, సాఫ్ట్‌వేర్ సేవల విభాగం 5-6 రెట్లు పెరిగి రూ.5.37 లక్షల కోట్లకు చేరుకుంటాయని పేర్కొంది.



# న్యూయార్క్ కోర్టుకు స్టార్టప్ బైజూస్

**వాషింగ్టన్, జూన్ 6:** దేశంలోనే అతిపెద్ద ఎడ్‌టెక్ స్టార్టప్ బైజూస్ చట్టపరమైన చిక్కుల్లో చిక్కుకుంది. 1.2 బిలియన్ డాలర్ల టర్మ్ లోన్ బి విషయంలో అమెరికాలోని న్యూయార్క్ కోర్టును ఆశ్రయించింది. రెడ్‌వుడ్ నేతృత్వంలోని రుణదాతలు ఉపయోగించిన దోపిడీ వ్యూహాలను వ్యతిరేకిస్తూ బైజూస్ తాజా చర్యలకు ఉపక్రమించినట్లు బైజూస్ వెల్లడించింది. రుణదాతలు చట్ట విరుద్ధంగా తమ ఖాతాను వేగవంతం చేసినట్లు స్టార్టప్ ఆరోపిస్తోంది. ఈ చర్యల ద్వారా బైజూస్ యాజమాన్యంలోని బైజూస్ ఆల్ఫాను స్వాధీనపరచుకుని తమ సొంత వ్యక్తులను నియమించుకోవాలని కుట్ర చేసినట్లు బైజూస్ పేర్కొంది. ఈ క్రమంలో డెలావేర్‌లో బైజూస్‌కి వ్యతిరేకంగా టిఎల్‌బి రుణదాతలు వ్యాజ్యాన్ని ప్రారంభించారు. అయితే డెలావేర్ ప్రొసీడింగ్స్‌లో రుణదాతలు విజయవంతం కాలేకపోయారు. బైజూస్ ఒప్పంద హక్కులను హరించడానికి ప్రయత్నించారు. టిఎల్‌బి రుణదాతలతో పాటు రెడ్‌వుడ్‌పై బైజూస్ తన మనోవేదనలను కలిగి ఉంది. టిఎల్‌బి లో తన వాటాను స్థిరంగా పెంచుకుంటూ వచ్చిన రెడ్‌వుడ్ పరిస్థితి నుంచి లాభం పొందాలనే లక్ష్యంతో ఉందని స్టార్టప్ చెబుతోంది. రెడ్‌వుడ్ ఎంటిటిలను అనర్హులుగా ప్రకటిస్తూ నోటీసు జారీ చేసినట్లు బైజూస్ పేర్కొంది. ఇది టిఎల్‌బి కింద వారికి ఇష్టమైన హక్కులను వినియోగించడాన్ని పరిమితం చేస్తుంది. ఇదే క్రమంలో బైజూస్ తన టర్మ్ లోన్ బికి వడ్డీ మొత్తంతో సహా తదుపరి చెల్లింపులను నిలిపివేసింది. కొనసాగుతున్న చట్టపరమైన చర్యలు రుణం వివాదాస్పదంగా మారిందని పేర్కొంది.



# డిజిసిఎ అనుమతి కోరిన గోఫస్ట్ ఎయిర్‌వేస్

**న్యూఢిల్లీ, జూన్ 6:** ఆర్థిక ఇబ్బందులతో సేవలను అకస్మాత్తుగా నిలిపివేసిన గోఫస్ట్ తన కార్యకలాపాలను తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఇప్పటికే కంపెనీకి ఎన్‌సిఎల్‌టిలో సానుకూలంగా తీర్పు వచ్చింది. రానున్న ఐదు నెలల పాటు అంటే నవంబరు వరకు కార్యకలాపాలను పునరుద్ధరించడానికి వాడియా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్‌లైన్ గో ఫస్ట్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కు వెల్లడించింది. 22 విమానాలతో సేవలను పునఃప్రారంభించేందుకు తమను అనుమతించాలని కోరింది. మిలిటరీ చార్టర్ విమానాలు, వాణిజ్య విమానాలతో కార్యకలాపాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం కంపెనీ వద్ద 340 మంది పైలట్లు, 680 మంది క్యాబిన్ సిబ్బంది, 530 మంది ఇంజినీర్లు ఉన్నట్లు డిజిసిఎకి తెలిపింది. కంపెనీ రోజువారీ కార్యకలాపాలను నిర్వహించడానికి రూ.12 కోట్లు అవసరమని, ఏప్రిల్ చివరి వారంలో ఎయిర్‌లైన్‌లో రూ.250 కోట్లు పెట్టుబడి పెట్టామని ఎయిర్‌లైన్ తన వ్యాపార ప్రణాళికలో పేర్కొంది. గత నెలలో దివాలా కోసం దాఖలు చేసిన సంస్థ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించేందుకు రూ.200 కోట్లు అవసరమని పేర్కొంది. కేంద్రం అందించే ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ కింద రూ.400 కోట్ల నిధులు, అన్‌డ్రాడ్ క్రెడిట్‌కు యాక్సెస్ ఉందని గో ఫస్ట్ తెలిపింది. గోఫస్ట్ కూడా 200 కోట్ల రూపాయలు మధ్యంతర నిధులను ఏర్పాటు చేసేందుకు రుణదాతలతో చర్చలు జరుపుతోంది. తాజాగా సమీకరిస్తున్న నిధులను కంపెనీ ఏప్రిల్, మే నెల జీతాల చెల్లింపులకు, వెండార్ పేమెంట్స్ చేసేందుకు ఉపయోగించాలని చూస్తోంది. ఫ్లయింగ్ కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత స్థిరమైన నగదు ప్రవాహం ఉంటుందని సీనియర్ గోఫస్ట్ ఎగ్జిక్యూటివ్ వెల్లడించింది.



# ఆర్‌బిఐ ద్రవ్యపరపతి సమీక్ష షురూ

**న్యూఢిల్లీ, జూన్ 6:** రిజర్వ్ బ్యాంకు ప్రతి రెండు నెలలకు ఒకసారి ద్రవ్యపరపతి సమావేశాన్ని నిర్వహిస్తుంది. ఈ క్రమంలో జూన్ 6 నుంచి మూడు రోజుల పాటు సమావేశం జరుగుతోంది. అయితే రేట్లపై కీలక ప్రకటన మాత్రం చివరి రోజున ఉంటుంది. నిపుణుల అంచనా ప్రకారం రేట్లపై రిజర్వ్ బ్యాంకు ఈ సారి యథాతథ స్థితిని కొనసాగించవచ్చని తెలుస్తోంది. ఇలాంటి నిర్ణయం ద్వారా ఆర్‌బిఐ ద్రవ్యోల్బణంపై ప్రధానంగా దృష్టి కొనసాగుతున్నట్లు చెప్పుకోవచ్చు. రేట్ల తగ్గింపుకు మరింత కాలం ప్రజలు వేచి ఉండాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఒకవేళ రిజర్వ్ బ్యాంకు తన ఎంపిసి సమావేశంలో వడ్డీరేట్లను పెంచకుండా ఇప్పుడు ఉన్న స్థితిని కొనసాగిస్తే హోమ్ లోన్స్, కార్ లోన్స్, పర్సనల్ లోన్స్ వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చని తెలుస్తోంది. ఇప్పటికే పెరిగిన ఇఎంఐల భారంతో సతమతమవుతున్న అనేక మంది రుణగ్రహీతలకు ఇది కచ్చితంగా పెద్ద ఉపశమనాన్ని అందించే అంశంగా చెప్పుకోవచ్చు. దేశ జిడిపి గణాంకాలు, జిఎస్‌టి వసూళ్లు, తయారీ రంగం పుంజుకోవడం, ద్రవ్యోల్బణం తరుగుదల వంటి కీలక అంశాలను రిజర్వ్‌బ్యాంకు సభ్యులు మంగళవారం నుంచి ప్రారంభయ్యే సమావేశాల్లో ఎంత మేరకు పరిగణనలోకి తీసుకుంటారనే దానిపై మార్కెట్లుఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.



# వాణిజ్యం

# ఆదిత్య బిర్లా నుంచి 'నవల జ్యూయెల్స్'!


**న్యూఢిల్లీ, జూన్ 6:** ఇండియాలో బంగారం అంటే ఇష్టం లేనివారు ఉండరు. అందుకే గోల్డ్ వ్యాపారంలోకి చిన్న వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపార దిగ్గజాల వరకు అనేక సంస్థలు అడుగు పెట్టాయి. ఈ క్రమంలో తాజాగా ఆదిత్య బిర్లా గ్రూప్ కూడా బ్రాండెడ్ జ్యూయెల్లరీ రిటైల్ వ్యాపారంలోకి ప్రవేశిస్తోంది. ఇందుకోసం బిర్లాలు దాదాపు రూ.5వేల కోట్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ఇందుకోసం ప్రత్యేక రిటైల్ స్టోర్లను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఇప్పటికే టాటాలు,

అంబానీలు పసిడి వ్యాపారంలోకి ప్రవేశించిన సంగతి విదితమే. ఇందుకోసం కంపెనీ 'నవల జ్యూయెల్స్' పేరుతో కొత్త వ్యాపారాన్ని ప్రారంభిస్తోంది. ప్రత్యేకమైన డిజైన్-లీడ్, బెస్పోక్, అధిక-నాణ్యత ఆభరణాలు, బలమైన ప్రాంతీయ టచ్ ద్వారా కస్టమర్ అనుభవాన్ని మార్చడమే ఈ వెంచర్ లక్ష్యమని కంపెనీ స్పష్టం చేసింది. తాము చేస్తున్న ఈ ప్రయత్నం వ్యూహాత్మక పోర్ట్‌ఫోలియో ఎంపికలో భాగమని ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా వెల్లడించారు. ఇది కొత్త గ్రోత్ ఇంజిన్‌లలోకి ప్రవేశించడానికి, తమ ఉనికిని విస్తరించడానికి దోహద పడుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ వ్యాపార విభాగంలో టాటా గ్రూప్ తనిష్క్, అంబానీలు రిలయన్స్ జ్యూయెల్లర్స్ పేరుతో తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. భారతదేశంలో ఆభరణాల మార్కెట్ 2025నాటికి సుమారు 90 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. అలాగే రత్నాలు, ఆభరణాల మార్కెట్‌దేశ జిడిపికి దాదాపు 7శాతం కాంట్రిబ్యూట్‌చేస్తోంది. ప్రస్తుతం బిర్లా గ్రూప్ లోహాల నుంచి ఫ్యాషన్ రిటైల్ వరకు అనేక రంగాల్లో వ్యాపారాలను నిర్వహిస్తోంది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం స్తబ్దుగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు ఇంట్రాడేలో భారీనష్టాలతో కనిష్టాలను నమోదు చేశాయి. చివరి అరగంటలో కొనుగోళ్ల అండ లభించినప్పటికీ, బలమైన లాభాలను మాత్రం నమోదుచేయలేకపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 5.41 పాయింట్ల పెరిగి 62,792.88 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 5.15 పాయింట్ల లాభపడి 18,599.00పాయింట్ల వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రాఅండ్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టిసిఎస్, భారతీఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇకియో లైటింగ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. ఇష్యూలో ఉన్న షేర్లన్నీ తొలిరోజే పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యాయి. మధ్యాహ్నం 3గంటల సమయానికి రిటైల్ పోర్షన్‌లో 1.2రెట్లస్పందన లభించింది. శ్యామ్ మెటాలిక్స్ మేనెల విక్రయాలు 45 శాతం పుంజుకున్నాయి. దీంతో కంపెనీ షేరు ధర 5.89 శాతం పెరిగింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.